PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 42 సంచిక : 283 | విజయవాడ, మంగళవారం 16 మే 2023 | 8 + 8 పేజీలు వెల : 5. 50

Vol No | Vijayawada, Tuesday 16 May 2023 | Rs

వేలాది మందితో కిసాన్ మహా పంచాయత్

- గ్రేటర్ నోయిడా రైతులకు న్యాయం చేయాలి
- ప్రభుత్వం మోసం చేసింది : బృందాకరత్
- పరిష్కారం లభించే వరకు ఉద్యమం : హన్నన్ మొల్లా

• లోపలి పేజీలో..•

శుభ్‌మన్ తొలి సెంచరీ

- భువనేశ్వర్‌కు ఐదు వికెట్లు
- సన్‌రైజర్స్‌పై గుజరాత్ ఘన విజయం

• లోపలి పేజీలో..•

ప్రమాదంలో నుజ్జయిన తూఫాన్ వాహనం

ప్రమాదానికి కారణమైన లారీ

వైఎస్ఆర్ జిల్లాలో ఘోర ప్రమాదం

- తూఫాన్ వాహనాన్ని ఢీకొన్న లారీ
- ఏడుగురు దుర్మరణం, మరో ఏడుగురికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-కొండాపురం (వైఎస్ఆర్ జిల్లా)

వైఎస్ఆర్ జిల్లా కొండాపురం మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై ఏటూరు గ్రామం వద్ద చిత్రావతి నది సమీపంలో సోమవారం ఉదయం ఘోరరోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. తూఫాన్ వాహనాన్ని ఎదురుగా వస్తున్న లారీ ఢీకొనడంతో ఏడుగురు దుర్మరణం చెందగా మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని నిదరపేట గ్రామానికి చెందిన సుబ్బిరెడ్డి కుటుంబం తాడిపత్రిలో నివాసం ఉంటున్నారు. వీరి కుటుంబ సభ్యులు మరికొంత మంది కర్ణాటక రాష్ట్రం బళ్లారి సమీపంలోని కంప్లీకొట్టాల ప్రాంతంలో ఉంటున్నారు. వీరందరూ శనివారం ఉదయం తాడిపత్రిలో తుఫాన్ వాహనాన్ని బాడుగకు తీసుకుని తిరుమల వెంకటేశ్వర స్వామి దర్శనానికి వెళ్లి తిరిగి ఇంటికి బయలుదేరారు. ఈ ప్రయాణంలో సోమవారం ఉదయం మరో 20 నిమిషాల్లో తమ ఇళ్లకు చేరుతామనుకునేలోపే వీరిని మృత్యువు కబళించింది. తాడిపత్రి వైపు నుంచి కడపకు వస్తున్న పది టైర్ల భారీ వాహనం ఢీకొనడంతో తుఫాన్ వాహనంలో ప్రయాణం చేస్తున్న 14 మందిలో ఏడుగురు అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. దుర్మరణం పాలైన వారిలో నలుగురు మహిళలు, ఓ బాలుడు ఓ అవివాహితుడు, డ్రైవరు ఉన్నారు. గాయపడిన ఏడుగురిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. క్షతగాత్రులను అనంతపురం జిల్లా ఆస్పత్రికి తరలించారు. లారీ డ్రైవర్ పరారవ్వగా.. క్లీనర్ పోలీస్‌స్టేషన్‌లో లొంగిపోయాడు. ఒకే కుటుంబానికి చెందిన వారంతా మృతి చెందడంతో వారి బంధువుల ఆర్తనాదాలతో ఆ ప్రాంతం మారుమోగింది.

ప్రమాదానికి గుంతలే కారణం

ఈ ప్రమాదానికి ప్రధాన కారణం జాతీయ రహదారిపై అధికంగా గుంతలు ఏర్పడడమే కారణంగా తెలుస్తోంది. ప్రమాదం జరిగిన ప్రాంతంలో రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఉండటంతో వాటిని తప్పించబోయి ఎదురుగా వస్తున్న తూఫాన్ వాహనాన్ని లారీ డ్రైవర్ ఢీకొట్టాడు.

ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్‌పి, ఆర్‌డిఒ

సంఘటన జరిగిన ప్రాంతం హైవే కావడంతో ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలుగకుండా కొండాపురం సిఐ సుదర్శన్ ప్రసాద్, ఎస్ఐ సత్యనారాయణలు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఘటనా స్థలానికి ఎస్‌పి అన్బురాజన్, జమ్మలమడుగు ఆర్‌డిఒ శ్రీనివాసులు, డిఎస్‌పి నాగరాజు, కొండాపురం తహశీల్దార్ శోభన్‌బాబు తమ సిబ్బందితో చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారికి ఒక్కో కుటుంబానికి రూ.ఐదు లక్షలు, తీవ్రంగా గాయపడిన వారికి రూ.రెండు లక్షలు చొప్పున ప్రభుత్వం పరిహారం ప్రకటించిందని అనంతపురం కలెక్టర్ గౌతమి తెలిపారు.

మృతులు :

1. కాటసాని సుభద్ర (38) (కంప్లీకొట్టాలు, బళ్లారి),2. కాటసాని లిఖిత్ కుమార్‌రెడ్డి(11) (కంప్లీకొట్టాలు, బళ్లారి), 3. కంచెరెడ్డి సునీల్ కుమార్‌రెడ్డి (27) (నేదరపేట, కొండాపురం), 4. ఎస్.లక్ష్మీదేవి(38) (కంప్లీకొట్టాలు, బళ్లారి),5. ఎం.సుమలత (38) (మైలవరం),6.కొంచెరెడ్డి వెంకటలక్ష్మి(55) (కృష్ణాపురం, తాడిపత్రి) 7.బూమిరెడ్డి సుధాకర్‌రెడ్డి (38) (డ్రైవర్, అబకంపల్లె, లింగాల)

సిఎం కుర్చీ కోసం కుస్తీ

సిద్ధరామయ్య, శివ కుమార్ మధ్య ముదురుతున్న ఆధిపత్య పోరు • ఢిల్లీ పర్యటన చివరి నిమిషంలో రద్దు చేసుకున్న శివకుమార్



న్యూఢిల్లీ: కర్ణాటక ముఖ్యమంత్రి కుర్చీ కోసం కాంగ్రెస్‌లో కుస్తీ మొదలైంది. ఇది చినికి చినికి గాలివానగా మారే సూచనలు కనిపిస్తున్నాయి. తదుపరి ముఖ్యమంత్రిని ఖరారు చేసేందుకు ఢిల్లీలో కీలక చర్చలకు రావాల్సిందిగా సిఎం రేసులో వున్న మాజీ ముఖ్యమంత్రి సిద్ధ రామయ్య, కర్ణాటక పిసిసి అధ్యక్షుడు, మాజీ మంత్రి డికె శివకుమార్‌లను అధిష్టానం కోరింది. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో జరిగే చర్చలకు సిద్ధరామయ్య హాజరయ్యారు. చర్చలకు వెళ్తానని మొదట చెప్పిన శివకుమార్ చివరి నిమిషంలో తన ఢిల్లీ పర్యటనను రద్దు చేసుకోవడం చర్చనీయాంశమైంది. శివకుమార్ తన అసంతృప్తిని ఏమాత్రం దాచుకోలేదు. ఢిల్లీ పెద్దల వద్ద తన రిపోర్టు కార్డు చూపి ముఖ్యమంత్రిగా తననే నియమించాలని అభ్యర్థించేందుకు ఆయన విముఖత చూపారు. 'నా బలం 135. ఎన్నికల్లో పార్టీని సమర్థవంతంగా గెలిపించాను. ఇతరుల సంఖ్యా బలం గురించి నేను మాట్లాడను, నాకు వ్యక్తి పూజపై నమ్మకం లేదు. నేను పార్టీని ఆరాధిస్తాను." అని శివకుమార్ మీడియాతో అన్నారు. ఢిల్లీ పర్యటన రద్దుకు కడుపు నొప్పే కారణమని అన్నారు. సోమవారం ఆయన 61వ పుట్టిన రోజు వేడుకలను తన అనుచరుల సమక్షంలో జరుపుకున్నారు. సోనియా, రాహుల్, మల్లికార్జున ఖర్గేలకు తాను ఇచ్చిన హామీ మేరకు పార్టీని గెలిపించానని ఈ కర్ణాటక పిసిసి నేత చెప్పారు. మరో వైపు సిద్ధరామయ్య ఢిల్లీలో పార్టీ అధిష్టానాన్ని కలుసుకుని ముఖ్యమంత్రి పదవి మొదట తనకే ఇవ్వాలని కోరినట్లు వార్తలొచ్చాయి. ఆదివారం బెంగళూరులో జరిగిన సిఎల్‌పి సమావేశం ముఖ్యమంత్రి పదవిపై ఎటూ తేల్చలేకపోయింది. ముఖ్యమంత్రి ఎంపిక బాధ్యత పార్టీ అధిష్టానానికే అప్పగిస్తూ ఏకగ్రీవంగా తీర్మానించింది. దీంతో కర్ణాటక రాజకీయం ఢిల్లీకి చేరింది. ఎఐసిసి ప్రధాన కార్యదర్శి రణదీప్ సూర్జెవాలా మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఎంపికపై పార్టీ అధిష్టానం దృష్టి పెట్టిందని, త్వరలోనే నిర్ణయం వెల్లడిస్తామని చెప్పారు. సిద్ధరామయ్యను ముఖ్యమంత్రి చేయాలని యలబుర్గి ఎమ్మెల్యే బసవరాజ్, మధుగిరి ఎమ్మెల్యే రాజన్న పార్టీ అధినాయకత్వానికి బహిరంగంగా విజ్ఞప్తి చేశారు.

కలవరపెడుతున్న కుమ్ములాటలు

కర్ణాటక ఎన్నికల్లో సాధించిన విజయం కాంగ్రెస్‌లో విశ్వాసాన్ని నింపింది. ఇదే జోష్‌తో రానున్న అయిదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లోనూ తన సత్తా చాటుకోవాలన్న ఆ పార్టీకి అంతర్గత కుమ్ములాటలు పెద్ద తలనెప్పిగా తయారయ్యాయి. లోక్‌సభ ఎన్నికలకు ముందు ఐదు రాష్ట్రాల్లో.. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్, తెలంగాణ, మిజోరంలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలు అటు బిజెపికి, ఇటు కాంగ్రెస్‌కు అగ్నిపరీక్షగా నిలిచాయి. త్రిపుర, మేఘాలయ, నాగాలాండ్, కర్నాటక రాష్ట్రాల్లో ఇప్పటికే ఎన్నికలు ముగిశాయి. మిజోరంలో మిగతా 7లో

8 మంది ఎమ్మెల్సీల ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని వివిధ స్థానిక సంస్థల నుంచి శాసనమండలికి ఎన్నికైన 8 మంది సభ్యులు సోమవారం అసెంబ్లీ ప్రాంగణంలో ప్రమాణ స్వీకారం చేశారు. వీరితో శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషన్‌రాజు ప్రమాణస్వీకారం చేయించగా, శాసనసభ సెక్రటరీ జనరల్ పిపికె రామాచార్యులు ఎమ్మెల్సీలను వరుస క్రమంలో పిలిచారు. కడప స్థానిక సంస్థల నుంచి ఎన్నికైన పి రామసుబ్బారెడ్డి, నెల్లూరు నుంచి మేరిగ మురళీధర్, పశ్చిమ గోదావరి నుంచి కవురు శ్రీనివాస్, వంకా రవీంద్రనాథ్, తూర్పుగోదావరి నుంచి కుడిపూడి సూర్యనారాయణ రావు, శ్రీకాకుళం నుంచి నర్తు రామారావు, చిత్తూరు నుంచి సుబ్రమణ్యం సిపాయి, కర్నూలు నుంచి ఎన్నికైన ఎ మధుసూదన్ ప్రమాణం చేసిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు బూడి ముత్యాలనాయుడు, ధర్మాన ప్రసాదరావు, సిహెచ్ వేణుగోపాలకృష్ణ, కారుమూరి వెంకట నాగేశ్వరరావు, మేరుగ నాగార్జున, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రజా వ్యవహారాలు) సజ్జల రామకృష్ణారెడ్డి, శాసనసభ చీఫ్ విప్ ముదనూరి ప్రసాదరాజు, శాసనమండలి చీఫ్ విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, ప్రభుత్వ విప్ జంగా కృష్ణమూర్తి, ఎమ్మెల్యేలు ధర్మాన కృష్ణదాస్, వరప్రసాద్, శాసనమండలి ఒఎస్‌డి సత్యనారాయణరావు, శాసనమండలి ఉప కార్యదర్శి విజయరాజు పాల్గొన్నారు.

మొదటి రోజు ఇఎపిసెట్ పరీక్షలు ప్రశాంతం

ప్రజాశక్తి-అనంతపురం, అమరావతి బ్యూరో

అనంతపురం జెఎన్‌టియు, ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇఎపిసెట్-23 సోమవారం ప్రారంభమయ్యాయి. ఉదయం,సాయంత్రం రెండు పూటలు జరిగిన ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్షలకు ఆంధ్ర, తెలంగాణ నుంచి 50, 235 మంది హాజరు కావల్సి ఉండగా 3231 మంది గైర్హాజరైనట్లు ఇఎపిసెట్-23 ఛైర్మెన్ ఆచార్య జి రంగ జనార్ధన, కన్వీనర్ ఆచార్య సి శోభాబిందు తెలిపారు. ఈ పరీక్షలలో రాష్ట్రంలో మొత్తం 48,913 మంది విద్యార్థులు రిజిస్టర్ చేసుకోగా 46,380 మంది హాజరయ్యారని, తెలంగాణలో 4,322 మంది విద్యార్థులు రిజిస్టర్ చేసుకోగా 3,624 మంది హాజరయ్యారని చెప్పారు. ఈ పరీక్షలకు 93.93 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు.

చందాదారుల భద్రతే లక్ష్యం

- ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేసుకునే అవకాశం
- ఇ- చిట్స్ అప్లికేషన్‌ను ప్రారంభించిన మంత్రి ధర్మాన

• లోపలి పేజీలో..•

అంతర్జాతీయ స్థాయికి ఆందోళన

- ఇతర దేశాల క్రీడాకారులతో చర్చలు
- సత్యపాల్ మాలిక్, బిజెపి నేత చౌదరి బీరేంద్ర సింగ్ మద్దతు
- '9053903100'కు మిస్డ్ కాల్ ఇచ్చి మద్దతు తెలపండి
- నిరసన ప్రాంగణంలోనూ వేధిస్తున్నారు : వినేష్ ఫోగాట్

భారీ ర్యాలీ నిర్వహిస్తున్న రెజ్లర్లు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

రెజ్లర్లు తమ నిరసనను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు సిద్ధమయ్యారు. మద్దతు కోసం ఇతర దేశాలలోని ఒలింపియన్, రెజ్లర్లను సంప్రదించనున్నట్లు తెలిపారు. జాతీయ రెజ్లర్ల సమాఖ్య (డబ్ల్యుఎఫ్ఐ) చీఫ్, బిజెపి ఎంపి బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను అరెస్టు చేయాలన్న తమ డిమాండ్‌ను పట్టించుకోకపోతే ఈ నెల 21 తరువాత భారీ స్థాయిలో పిలుపు ఉంటుందని ఒలింపిక్ విజేత సాక్షి మాలిక్ పేర్కొన్నారు. "మేము ఈ నిరసనను ప్రపంచవ్యాప్తం చేస్తాం. ఇతర దేశాలలో ఒలింపియన్లు, ఒలింపిక్ పతక విజేతలను, అథ్లెట్లను సంప్రదిస్తాం. వారి మద్దతు కోరుతూ లేఖ రాస్తాం. మద్దతు ఇస్తారని ఆశిస్తున్నాం" అని అన్నారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద అగ్రశ్రేణి రెజ్లర్లు చేస్తున్న ఆందోళన 23 రోజులు పూర్తి చేసుకుంది. జంతర్ మంతర్ వద్ద ధర్నా శిబిరాన్ని సోమవారం మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్, బిజెపి నేత చౌదరి బీరేంద్ర సింగ్, భీమ్ ఆర్మీ నేత చంద్రశేఖర్ ఆజాద్ సందర్శించి సంఘీభావం తెలిపారు.

మిస్డ్ కాల్ ఇచ్చి.. మద్దతు తెలపండి

9053903100 నెంబర్‌కు మిస్డ్ కాల్ ఇచ్చి దేశంలో కుమార్తెల ఉద్యమానికి మద్దతు తెలపాలని రెజ్లర్ల సాక్షి మాలిక్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం జంతర్ మంతర్ నుంచి కన్నాట్ ప్లేస్ వరకు భారీ మార్చ్ నిర్వహించారు. రెజ్లర్లతోపాటు వేలాది మంది ప్రజలు కదం తొక్కారు. ప్లకార్డులు చేబూని ప్రదర్శన చేపట్టారు. రెజ్లర్లు తొలిసారిగా జంతర్ మంతర్ దాటి కన్నాట్ ప్లేస్‌ను సందర్శించారు. అక్కడ ప్రజలతో రెజ్లర్ వినేష్, బజరంగ్ పునియా, సాక్షి మాలిక్‌తో సహా రెజ్లర్లు మాట్లాడారు.

ఇతర ప్రాంతాలకు ఉద్యమం : వినేష్ ఫోగాట్

"జంతర్ మంతర్ నిరసన ప్రదేశం వద్ద మాత్రమే నిరసన చేస్తాం. మేము ఇతర ప్రదేశాలకు నిరసనను తీసుకెళ్తాం. ఎందుకంటే మిగతా 7లో

రూ.25 కోట్లు ఇస్తే ఆర్యన్‌ను వదిలేస్తాం

- షారూఖ్‌ను బ్లాక్‌మెయిల్ చేసిన వాంఖడే
- సిబిఐ కేసు నమోదు
- విదేశీ పర్యటనలపై ఆరా

న్యూఢిల్లీ : ప్రముఖ బాలీవుడ్ నటుడు షారూఖ్ ఖాన్ నుంచి రూ. 25 కోట్లు లంచం అడిగారంటూ నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్‌సిబి) ముంబయి జోనల్ మాజీ డైరక్టర్ సమీర్ వాంఖడేపై సిబిఐ కేసు నమోదు చేసింది. షారుఖ్ కుమారుడు ఆర్యన్ ఖాన్‌ను డ్రగ్స్ కేసు నుంచి తప్పించేందుకు వాంఖడే, మరో ఇద్దరు అధికారులు లంచం అడిగారని సిబిఐ తన ఎఫ్ఐఆర్‌లో పేర్కొంది. ఈ కేసులో స్వతంత్ర సాక్షిగా వున్న కిరణ్ గోసావి షారూఖ్ ఖాన్ కుటుంబం నుంచి రూ.25 కోట్లను బలవంతంగా వసూలు చేసేందుకు ఇతరులతో కలిసి కుట్ర పన్నారని ఆ ఎఫ్ఐఆర్ పేర్కొంది. డ్రగ్స్ కేసులో ఆర్యన్ ఖాన్‌ను కాపాడాలంటే ఈ మొత్తం ఇవ్వాల్సిందేనని వారు షారూఖ్ ఖాన్‌ను బెదిరించారని సిబిఐ ఎఫ్ఐఆర్ పేర్కొంది. సమీర్ వాంఖడే తరపున గోసావి ఇదంతా చేశారని ఎఫ్ఐఆర్ తెలిపింది. ఈ ఎఫ్ఐఆర్‌లో వాంఖడేను నెంబర్‌వన్ నిందితుడిగా పేర్కొంది. 2008 బ్యాచ్ ఐఆర్ఎస్ అధికారి అయిన వాంఖడే, సూపరింటెండెంట్ విజయ్ విశ్వ సింగ్, ఈ కేసులో అప్పటి దర్యాప్తు అధికారి అశీష్ రంజన్, అలాగే కిరణ్ గోసావి, డిసౌజాలను నిందితులుగా సిబిఐ తన ఎఫ్ఐఆర్‌లో పేర్కొంది. ఎన్‌సిబికి అప్పుడు జోనల్ డైరెక్టర్‌గా, పర్యవేక్షణాధికారిగా వున్న వాంఖడే కెపి గోసావి, ప్రభాకర్ సెయిల్‌లను ఈ కేసులో ప్రత్యక్ష సాక్షులుగా తీసుకోవాలని ఆదేశించారు. ఎన్‌సిబి కార్యాలయానికి తీసుకెళ్లే సమయంలో నిందితుడిని హేండిల్ చేయడానికి కెపి.గోసావిని అనుమతించాలని విజయ్ విశ్వ సింగ్‌ను ఆదేశించారు. ఆర్యన్‌తో గోసావి మాట్లాడడం, అతనిని ఎన్‌సిబి ముంబయి కార్యాలయానికి తీసుకెళ్లేలా, అతని పక్కనే వుండేలా చూస్తూ గోసావి కూడా ఎన్‌సిబి అధికారే అనే ఒక అభిప్రాయాన్ని కల్పించినట్లు కనిపిస్తోందని ఎఫ్ఐఆర్ పేర్కొంది. పైగా ఆర్యన్‌ఖాన్‌తో సహా నిందితులందరినీ గోసావికి చెందిన ప్రైవేటు వాహనంలో ఎన్‌సిబి కార్యాలయానికి తీసుకెళ్లినట్లు ప్రత్యేక విచారణా బృందం (ఎస్ఇటి), ఎన్‌సిబిలు మిగతా 2లో

ఆర్-5 జోన్‌పై స్టేకు నిరాకరణ

- అమరావతి కేసుతో కలిపి విచారిస్తామన్న సుప్రీం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

రాజధాని అమరావతి పరిధిలోని ఆర్-5 జోన్ వ్యవహారంపై రైతులు వేసిన పిటిషన్లను సుప్రీంకోర్టు ధర్మాసనం ప్రధాన న్యాయమూర్తికి రిఫర్ చేసింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ ఊట్ల శివయ్య తదితర అమరావతి రైతులు దాఖలు చేసిన పిటిషన్‌ను సోమవారం జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ రాజేశ్ బిందాల్‌తో కూడిన ధర్మాసనం విచారించింది. పిటిషనర్ల తరపున సీనియర్ న్యాయవాదులు హరీష్ సాల్వే, ముకుల్ రోహత్గి వాదనలు వినిపిస్తూ.. ఎపి ప్రభుత్వ నిర్ణయం సరికాదని, హైకోర్టు ఉత్తర్వులపై స్టే ఇవ్వాలని కోరారు. దీన్ని ఎపి ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది నిరంజన్‌రెడ్డి వ్యతిరేకించారు. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చిన విషయాన్ని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. అమరావతి భూములకు ఇడబ్ల్యుఎస్ స్కీం వర్తింపజేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం రైతులకు కోలుకోలేని నష్టాన్ని మిగులుస్తుందని హరీష్ సాల్వే పేర్కొన్నారు. హరీష్ సాల్వే, ముకుల్ రోహత్గి వాదనలతో ఏకీభవించని ధర్మాసనం స్టేకు నిరాకరించింది. రాజధానికి సంబంధించి మరో ధర్మాసనం వద్ద ఇతర కేసులు పెండింగ్‌లో ఉన్న విషయాన్ని ధర్మాసనం గుర్తు చేసింది. ఆయా పిటిషన్లతో ఈ పిటిషన్లు జత చేస్తామని స్పష్టం చేసింది. అమరావతిపై పిటిషన్ల విచారణను మరో ధర్మాసనం చూస్తోందని, అలాంటప్పుడు తాము విచారించడం సరికాదని అభిప్రాయపడింది. అమరావతి ప్రధాన కేసుతోపాటు ఆర్-5 జోన్ కేసునూ కలిపి విచారించడమే సబబని ధర్మాసనం అభిప్రాయపడింది. అమరావతి కేసును విచారిస్తున్న జస్టిస్ జోసెఫ్ ధర్మాసనం ముందు ఆర్-5 జోన్ పిటిషన్‌ను బదిలీ చేయాలని సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. శుక్రవారంలోగానే రెండు పిటిషన్లపై విచారణకు జస్టిస్ జోసెఫ్ ధర్మాసనం ముందు జాబితా చేయాలని రిజిస్ట్రీకి ఆదేశాలు జారీ చేసింది. రెండు పిటిషన్లనూ ఒకే ధర్మాసనం విచారించాల్సి ఉన్నందున, ఆ మేరకు వ్యవహరించాలని జస్టిస్ అభయ్ ఎస్ ఓకా సూచించారు.

ఎంపి అవినాష్‌రెడ్డికి సిబిఐ నోటీసులు

ప్రజాశక్తి-పులివెందుల టౌన్

మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో కడప ఎంపి వైఎస్ అవినాష్‌రెడ్డికి వాట్సాప్ ద్వారా సిబిఐ మరోసారి నోటీసులు జారీ చేసింది. మంగళవారం మధ్యాహ్నం మూడు గంటలకు హైదరాబాద్‌లోని సిబిఐ కార్యాలయానికి విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొంది. ఇప్పటికే పలు దపాలుగా ఎంపిని సిబిఐ విచారించిన విషయం తెలిసిందే. 15 రోజుల తర్వాత మళ్లీ నోటీసులు జారీ చేయడం ఉత్కంఠ రేపుతోంది. మరోవైపు ఇదే కేసులో నిందితుడిగా ఉన్న ఉదయ్‌కుమార్‌రెడ్డి బెయిల్ పిటిషన్‌ను సిబిఐ కోర్టు తిరస్కరించింది. తనకు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ ఉదయ్‌కుమార్ దాఖలు చేసిన పిటిషన్‌పై సిబిఐ కోర్టు సోమవారం విచారణ చేపట్టింది.

యువగళం @ 100 రోజులు

లోకేష్‌కు మద్దతుగా యాత్రలో పాల్గొన్న భువనేశ్వరి

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

యువగళం పేరుతో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ చేపట్టిన పాదయాత్ర సోమవారంతో వంద రోజులు పూర్తి చేసుకుంది. ఈ కాలంలో సామాన్య ప్రజానీకం సమస్యలను వింటూ.. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మీ సమస్యలన్నింటిని పరిష్కరిస్తామని భరోసానిస్తూ లోకేష్ ముందుకు సాగారు. ప్రభుత్వం నిలిపివేసిన పనుల వద్ద సెల్ఫీలు తీసుకుంటూ రాష్ట్ర మంత్రులకు, వైసిపి ఎమ్మెల్యేలకు సవాలు విసిరారు. జనవరి 27 చిత్తూరు జిల్లా కుప్పం నుంచి ప్రారంభమైన యాత్ర కర్నూలు జిల్లా శ్రీశైలం నియోజకర్గంలో వంద రోజులకు చేరుకుంది. లోకేష్ పాదయాత్రకు మద్దతుకు ఆయన తల్లి భువనేశ్వరి, ఇతర కుటుంబసభ్యులు యాత్రలో పాల్గొన్నారు. దారి మధ్యలో భువనేశ్వరి షూలేస్ ఊడిపోవడంతో తన తల్లి పాదాలను నమస్కరించి లేస్ కట్టారు. యాత్ర వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా మోతకూరు వద్ద పైలాన్‌ను ఆవిష్కరించారు. లోకేష్ పాదయాత్రకు సంఘీభావంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో పార్టీ కార్యకర్తలు, నాయకులు పాదయాత్ర చేపట్టారు.

ఏడాదిలో చెంచులకు పక్కా ఇళ్లు

శ్రీశైలం నియోజకవర్గం మోతుకూరు వద్ద పైలాన్‌ను ఆవిష్కరిస్తున్న లోకేష్, కుటుంబ సభ్యులు తదితరులు

తాము అధికారంలోకి వచ్చిన ఏడాదిలో చెంచులకు పక్కా ఇళ్లు నిర్మించి ఇస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. ఆయన చేపట్టిన పాదయాత్ర శ్రీశైలం నియోజకవర్గంలో సాగింది. వెలుగోడు మండలం బోయరేవుల నుండి ప్రారంభమైన పాదయాత్ర బండిఆత్మకూరు శివారు విడిది కేంద్రం వరకు సాగింది. సంత జూటూరు వద్ద చెంచులతో ముఖాముఖి నిర్వహించారు. జనరల్ ఉపాధి కింద కలపడం వల్ల తమకు ఉపాధి హామీలో అన్యాయం జరుగుతోందని చెంచులు లోకేష్ దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాత ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేస్తామని, ఆర్‌డిటి లాంటి సంస్థలతో ఒప్పందం చేసుకుని చెంచులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని, ఐటిడిఎలను ప్రక్షాళన చేసి దామాషా ప్రకారం నిధులు కేటాయిస్తామని హామీఇచ్చారు. చెంచులకు విద్యను చేరువ చేసేందుకు వారినే ఉపాధ్యాయులుగా నియమిస్తామన్నారు. బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. పాదయాత్రలో మాజీ మంత్రులు అమర్నాథ్‌రెడ్డి భూమా అఖిలప్రియ, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బుడ్డా రాజశేఖర్ రెడ్డి, ఎమ్మెస్‌రాజు, పార్వతమ్మ పాల్గొన్నారు.

భానుడి ప్రతాపానికి తాళలేక..మంచినీటితో వేడి సేగల నుంచి ఉపశమనం పొందుతున్న దృశ్యం
- ఫోటో టివి రమణ

కడప రోడ్డు ప్రమాదంపై చంద్రబాబు దిగ్ర్భాంతి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కడప జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంపై టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు దిగ్ర్భాంతి వ్యక్తం చేశారు. కడప-తాడిపత్రి ప్రధాన రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏడుగురు మరణించడం, మరికొంతమంది తీవ్రంగా గాయాలపాలవడం దిగ్ర్భాంతికి గురిచేసిందని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించి, వారి కుటుం బాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు చంద్రబాబు శు భాకాంక్షలు తెలిపారు. లోకేష్ చేస్తున్న పాదయాత్ర 100 రోజులు పూర్తిచేసు కున్న సందర్భంగా అభినందించారు. లోకేష్ రోడ్డుపై నడుస్తున్న సమయంలో ప్రజల నుంచి నిజమైన సమస్యలు తెలుసుకున్నారని తెలిపారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడు తున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.
అభిప్రాయాలు పంపదలిస్తే..

**స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501**కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

వివరాలు వెల్లడిస్తున్న డిఎస్పీ, వెనుక వరుసలో ముసుగులో నిందితులు

నలుగురు గంజాయి విక్రేతలు అరెస్ట్

- ఒకరు పరారీ

ప్రజాశక్తి-తెనాలి (గుంటూరు)

విద్యార్థులే లక్ష్యంగా గంజాయి విక్రయిస్తున్న ముఠాను గుంటూరు పోలీసులు పట్టుకున్నారు. నలుగురు నిందితులను అదుపులోకి తీసుకోగా, మరొకరు పరారయ్యారు. తెనాలి రూరల్ పోలీస్ స్టేషన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో డిఎస్‌పి బి.జనార్ధనరావు ఈ వివరాలను వెల్లడించారు. వ్యసనాలకు బానిసలైన యువకులు ముఠాగా ఏర్పడి అటవీ ప్రాంతంలో చౌకగా గంజాయి కొనుగోలు చేసి తెనాలి పరిసర ప్రాంతాల విద్యార్థులకు విక్రయిస్తున్నారు. ఆదివారం రాత్రి తెనాలి రూరల్ మండలం కొలకలూరు శివారు షాన్వీదాబా వద్ద గంజాయి విక్రయించే ముఠా సభ్యులు గుంటూరు అంకిరెడ్డి పాలెంకు చెందిన అందవరపు ప్రసాద్ అలియాస్ అభి అలియాస్ అభిరామ్, శ్రీనివాసరావుతోటకు చెందిన బెల్లంకొండ గిరీష్ ప్రభు కుమార్, లాలాపేటకు చెందిన సీమల చంద్రశేఖర్, కొలకలూరుకు చెందిన పసుపులేటి శివమణిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 2.1కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. మరో నిందితుడు గుంటూరు లాలాపేటకు చెందిన సిద్దాబత్తుల విజయకుమార్ పరారీలో ఉన్నాడని ఎస్‌పి తెలిపారు. సిద్దాబత్తుల విజయకుమార్ విశాఖపట్టణం కొండ ప్రాంతంలో గంజాయిని చౌకగా కొనుగోలు చేసి విక్రయిస్తుంటాడని తెలిపారు.

పారదర్శకంగా ఆవు నెయ్యి కొనుగోలు

- డిప్యూటీ సిఎం కె సత్యనారాయణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాజశ్యామల శ్రీమహాలక్ష్మి యజ్ఞం కార్యక్రమంలో వినియోగిస్తున్న దేశవాళీ ఆవు నెయ్యి కొనుగోలు అంతా పారదర్శకమేనని, కొందరు పనిగట్టుకుని అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారని డిప్యూటీ సిఎం కొట్టు సత్యనారాయణ తెలిపారు. విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో సోమవారం సాయంత్రం ఆయన మీడియాతో మాట్లాడారు. లోకమంతా సుభిక్షంగా ఉండాలని, రాష్ట్ర సంక్షేమం కోసం రుత్వికులు అత్యంతం ఉత్సాహంతో ఈ క్రతువును చేస్తున్నారన్నారు. యజ్ఞంలో ధార్మిక పరిషత్తు, ఆగమ, అర్చక, వైదిక పండితుల సలహామండలి సూచనలతో పారదర్శకంగా టెండర్లు రాజస్థాన్ నుంచి తెప్పించిన స్వచ్ఛమైన నెయ్యిని యజ్ఞంలో వినియోగిస్తున్నామని తెలిపారు. ఈ నెల 17న సిఎం జగన్ స్వహస్తాలతో మహా పూర్ణాహుతి కార్యక్రమం ఉంటుందన్నారు. మీడియా సమావేశంలో ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను, దేవాదాయశాఖ కమిషనరు ఎస్ సత్యనారాయణ, అదనపు కమిషనరు రామచంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

చందాదారుల భద్రతే లక్ష్యం

- ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేసుకునే అవకాశం
- ఇ- చిట్స్ అప్లికేషన్‌ను ప్రారంభించిన మంత్రి ధర్మాన ప్రసాదరావు

ఇ- చిట్స్ అప్లికేషన్‌ను ప్రారంభిస్తున్న మంత్రి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

చందాదారుల భద్రతే ప్రధాన లక్ష్యంగా రాష్ట్రంలో ఇ-చిట్స్ సేవలను అమల్లోకి తెస్తున్నట్లు రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన అప్లికేషన్‌ను సచివాలయంలో సోమవారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ధర్మాన మాట్లాడుతూ.. చిట్ ఫండ్ కంపెనీల మోసాలకు సంబంధించి ఈ మధ్య కాలంలో దేశ వ్యాప్తంగా పలు కేసులు నమోదవుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రజలు ఇటువంటి మోసాలకు గురికాకుండా చూసేందుకు ప్రభుత్వం చిత్త శుద్ధితో రాష్ట్రంలో ఇ-చిట్స్ సేవలను అమల్లోకి తెచ్చిందన్నారు. రాష్ట్ర రిజిస్ట్రేషన్లు, స్టాంప్స్‌శాఖ రూపొందించిన నూతన ఎలక్ట్రానిక్స్ విధానాన్ని రాష్ట్రంలోని చిట్ ఫండ్ కంపెనీలు అన్నీ ఇకపై తప్పనిసరిగా అనుసరించాల్సి ఉందన్నారు. చిట్ ఫండ్ లావాదేవీలను ఆన్‌లైన్ ద్వారానే నిర్వహించాల్సి ఉందని, రిజిస్ట్రేషన్‌శాఖ అధికారులు కూడా ఆన్‌లైన్ విధానంలోనే సంబంధిత లావాదేవీలను పరిశీలించి ఆమోదించనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఇ-చిట్స్ విధానం వల్ల చిట్ ఫండ్ కంపెనీలను సమర్ధవంతంగా నియంత్రించడంలోనూ, వ్యాపారంలో పారదర్శకత తీసుకురావడంలోనూ ఈ నూతన విధానం దోహదపడుతుందని ధర్మాన ప్రసాదరావు వెల్లడించారు. చిట్ ఫండ్ కంపెనీల విషయంలో చందాదారులు అప్రమత్తంగా ఉంటూ.. తమ ప్రాంతాల్లో నడపబడే చిట్‌ఫండ్ కంపెనీలు రిజిస్టరు అయినవా? లేవా? అనే విషయాన్ని ముందుగా ఇ-చిట్స్ అప్లికేషన్ ద్వారా తెలుసుకోవచ్చన్నారు. మరిన్ని వివరాలకు https//echits.rs.ap.gov.in అనే వెబ్‌సైట్ నుంచి తెలుసుకోవచ్చని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ కమిషనరు వి రామకృష్ణ పాల్గొన్నారు.

ఎన్‌టిఆర్ శతజయంతి సభకు కుటుంబ సభ్యులకు ఆహ్వానం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

టిడిపి వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు శతజయంతి ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 20న జరిగే సభకు హాజరు కావాలని ఆయన కుటుంబ సభ్యులకు నిర్వహణ కమిటీ ఆహ్వానించింది. ఎన్‌టిఆర్ లిటరేచర్, సావనీర్ అండ్ వెబ్‌సైట్ కమిటీ హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో ఈ కార్యక్రమం నిర్వహించనున్న విషయం తెలిసిందే. కమిటీ ఛైర్మన్ టిడి జనార్ధన్ సోమవారం ఎన్‌టిఆర్ కుటుంబ సభ్యులను కలిసి ఈ సభకు రావాలని ఆహ్వానించారు.

దగ్గుబాటి వెంకటేశ్వరరావు, పురంధేశ్వరి, జూనియర్ ఎన్‌టిఆర్, కళ్యాణ్ రామ్, నందమూరి జయకృష్ణ, మోహనకృష్ణ, గారపాటి లోకేశ్వరి, కంఠంనేని ఉమాశ్రీనివాస్ ప్రసాద్, నందమూరి కళ్యాణ్ చక్రవర్తి, కాట్రగడ్డ రుక్మాంగదరావు ఇతర కుటుంబ సభ్యులను కలిసి ఆహ్వాన పత్రాలు అందించారు. కుటుంబ సభ్యులతో సహా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని జనార్ధన్ కోరారు.

చంద్రబాబుకు క్విడ్‌ప్రోకో అంటించేందుకు కుట్ర

- టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు కళా వెంకట్రావు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అవినీతి మరకను చంద్రబాబుకు అంటించేందుకు సిఎం జగన్ ఇన్నర్‌రింగ్ రోడ్డు కుట్రకు తెరలేపారని మాజీ మంత్రి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు కళా వెంకట్రావు విమర్శించారు.

దేశంలోనే అతిపెద్ద అవినీతిపరుడిగా జగన్ రికార్డుకెక్కారనే విషయాన్ని సజ్జల రామకృష్ణారెడ్డి మర్చిపోయారా? అని సోమవారం ఒక ప్రకటనలో ప్రశ్నించారు. అమరావతిలో లేని, వేయని రింగ్‌రోడ్డు, సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్న అంశంలో క్విడ్ ప్రోకో అంటూ చట్టవిరుద్ధంగా జిఓ 89 విడుదల చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ దుష్ప్రచారం కోసమే అటాచ్‌మెంట్ నాటకం ఆడుతున్నారని విమర్శించారు. చంద్రబాబు ఉంటున్న నివాసం ఆయన పేరుతో రిజిస్టర్ చేయలేదని జిఓలోనే పేర్కొన్నారని తెలిపారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌పై దుష్ప్రచారం చేసి లబ్ధిపొందాలనుకుంటే ప్రజలే తగిన సమాధానం చెబుతారని పేర్కొన్నారు.

ఉలిక్కిపడ్డ అధికార పార్టీ : వర్ల

తమ పార్టీ నేత లోకేష్ పాదయాత్రకు సంఘీభావంగా 173 నియోజకవర్గాల్లో జరిగిన పాదయాత్రలు, కార్యక్రమాలు చూసి అధికార పార్టీ ఉలిక్కిపడిందని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య విమర్శించారు. పాదయాత్ర ఇప్పటికే 100 రోజుల్లో 1260 కిలోమీటర్లు పూర్తిచేసుకుందన్నారు. మిగిలిన 300 రోజుల్లో 2,740 కిలోమీటర్లు పూర్తయితే జగన్ పని అవుటని, సజ్జల మరలా గుమస్తాగిరికి వెళ్లడమేనని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం లేదని, బిడ్డల భవిష్యత్ అగమ్యగోచరంగా ఉందని అన్నారు. ఉద్యోగస్తులకు జీతాలు లేకుండా, కిలోమీటర్ రోడ్డు వేయకుండా, దళితులకు రుణాలు ఇవ్వకుండా అమ్మఒడి ఇస్తే సరిపోతుందా? అని ప్రశ్నించారు.

వ్యవసాయ కనెక్షన్ల కోసం దరఖాస్తులకు ఆహ్వానం

- విద్యుత్ కోతలు ఉండకూడదు
- సమీక్షలో ఇంధనశాఖ మంత్రి పెద్దిరెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అర్హతే ప్రమాణికంగా దరఖాస్తు చేసిన ప్రతిఒక్క రైతుకూ ఉచిత వ్యవసాయ విద్యుత్ కనెక్షన్‌ను అందించాలని ఇంధనశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆశాఖ అధికారులను ఆదేశించారు. ఎపిసిపిడిసిఎల్ అధికారులతో సమీక్షా సమావేశం సచివాలయంలో సోమవారం నిర్వహించారు.

రైతులకు ఉచితంగా తొమ్మిది గంటల పాటు పగటిపూట విద్యుత్‌ను అందించే కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఆదేశించారు. ఇందుకోసం వచ్చే దరఖాస్తులకు ఎటువంటి తుది గడువు ఉండకూడదన్నారు. ఎప్పటికప్పుడు పరిశీలించి విద్యుత్ కనెక్షన్‌లు మంజూరు చేయాలని సూచించారు. ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులను జూన్ 15లోపు పరిష్కరించి కనెక్షన్లు మంజూరు చేయాలని ఆదేశించారు. జగనన్న హౌసింగ్ కాలనీలకు విద్యుద్దీకరణను నిర్దేశిత లక్ష్యంలోగా పూర్తిచేయాలని చెప్పారు. విద్యుత్ పంపిణీ సంస్థల ఆధ్వర్యంలో పంపిణీ నష్టాలను పూర్తిస్థాయిలో నియంత్రణలోకి తీసుకురావాలని కోరారు. పారిశ్రామిక సంస్థల నుంచి రావాల్సిన బకాయిలను వసూలు చేసేందుకు ఒక డ్రైవ్‌ను నిర్వహించాలని చెప్పారు. కోర్టు కేసుల వల్ల దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న బకాయిలపై దృష్టి సారించాలని తెలిపారు. టెండర్లు, అవార్డు స్థాయిలో ఉన్న సబ్‌స్టేషన్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని ఆదేశించారు. నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు తక్షణం చర్యలు తీసుకోవాలన్నారు. వేసవిలో విద్యుత్ డిమాండ్ అధికమవుతున్నా ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ నేతృత్వంలో ప్రణాళికాయుతంగా విద్యుత్ ఉత్పాదనను సాగిస్తూ కోతలు లేకుండా విద్యుత్ అందిస్తున్నామని చెప్పారు. రాబోయే రోజుల్లోనూ ఇదే తరహాలో విద్యుత్ సరఫరా కొనసాగుతుందన్నారు. 33కెవి సబ్‌స్టేషన్ల పరిధిలో జవాబుదారీతనం పెంచేందుకు స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతులను సబ్‌స్టేషన్ స్థాయి కమిటీలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కమిటీలు తమ పరిధిలోని విద్యుత్ డిమాండ్, లో ఓల్టేజ్, విద్యుత్ సరఫరా తదితర అన్ని అంశాలనూ పరిశీలిస్తాయని తెలిపారు. మెరుగైన విద్యుత్ సరఫరా వ్యవస్థలకు ఈ కమిటీలు సహకరిస్తాయని వివరించారు. ఈ సమావేశంలో విజయానంద్, ఎపి జెన్‌కో ఎమ్‌డి కెవిఎన్ చక్రధరబాబు, జెఎస్ కుమార్ రెడ్డి, సిపిడిసిఎల్ సిఎమ్‌డి పద్మ జనార్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పహారా కాస్తున్న పోలీసులు

బందోబస్తు మధ్య లే అవుట్‌లు

- 49 వేల మంది పేదలకు రాజధానిలో పట్టాలు ఇచ్చేందుకు సన్నాహాలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

పోలీసుల బందోబస్తు మధ్య రాజధానిలో పేదల ఇళ్ల లే అవుట్‌లు చేపట్టారు. రైతులను పొలాల వద్దకు రానివ్వకుండా సోమవారం బారికెడ్లు ఏర్పాటు చేశారు. సిఆర్‌డిఎ పరిధిలోని ఆర్-5 జోన్‌తో పాటు ఎస్-3జోన్‌లో పేదలకు ఇళ స్థలాలు ఇచ్చేందుకు ప్రభుత్వం చురుగ్గా సన్నాహాలు చేస్తోంది. గుంటూరు, ఎన్‌టిఆర్ జిల్లాల పరిధిలోని పేదలకు ఈనెల 18 నాటికి 40 వేల మందికి ఇళ్ల స్థలాల పట్టాలు ఇచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. వీటితో పాటు తాజాగా ఈ రెండు జిల్లాలకు చెందిన వారికే ఇళ్ల స్థలాల కోసం మరో 268 ఎకరాలను మాస్టర్ ప్లాన్‌లోని ఎస్-3 జోన్‌లో పరిధిలోని బోరుపాలెం, పిచ్చుకల పాలెం, అనంతరం, నెక్కలు గ్రామాలలో కేటాయించారు. ఎన్‌టిఆర్ జిల్లాలో 26,637 మందికి, గుంటూరు జిల్లాలో 23,235 మంది మొత్తం 49,872 మంది లబ్ధిదారులను ఎంపిక చేశారు. మొదటి దశలో ఆర్-5 జోన్‌లో 40 వేల మందికి అవకాశం ఇచ్చారు.రెండో దశలో ఎస్-3 జోన్‌లో మరో 9472 మందికి అవకాశం ఇవ్వాలని నిర్ణయించారు. ఇప్పటికే ఆర్-5 జోన్ పరిధిలో ఏడు గ్రామాల్లో మొత్తం 21 లే అవుట్‌లు సిద్ధం చేస్తున్నారు. మే 18 నాటికి ఇళ్ల పట్టాలకు లే అవుట్‌ల నిర్మాణం పూర్తి చేయాలని నిర్ణయించారు. ఎన్‌టిఆర్ జిల్లాకు చెందిన 569.46 ఎకరాల్లో లేఅవుట్లలో 20,684 మందికి ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి కురగల్లు, నిడమర్రు, మందడం తదితర గ్రామాల్లో 11 లే అవుట్‌లు ఏర్పాటు చేస్తున్నారు. గుంటూరు జిల్లాకు చెందిన పేదలకు 550 ఎకరాల్లో 20 వేల మందికి పట్టాలు ఇచ్చేందుకు 10 లేఅవుట్‌లను ఏర్పాటు చేస్తున్నారు.

విద్వేష ప్రసంగాలపై కౌంటర్ దాఖలు చేయండి

- ఢిల్లీ పోలీస్ కమిషనర్‌కు సుప్రీం ఆదేశం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ద్వేషపూరిత ప్రసంగాలు చేసినందుకు బిజెపి నేతలపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాని కోరుతూ సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బృందాకరత్ దాఖలు చేసిన పిటిషన్‌పై స్పందించేందుకు ఢిల్లీ పోలీసులకు సుప్రీంకోర్టు సమయం ఇచ్చింది. 2020లో బిజెపి నేతలు అనురాగ్ ఠాకూర్, పర్వేశ్ వర్మ చేసిన విద్వేష ప్రసంగాలపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోరుతూ బృందాకరత్ దాఖలు చేసిన పిటిషన్‌పై కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయడానికి ఢిల్లీ పోలీస్ కమిషనర్‌కు సమయం ఇచ్చింది. బిజెపి నేతలపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయాలంటూ బృందా కరత్ చేసిన అభ్యర్ధనను తిరస్కరించిన ట్రయల్ కోర్ట్ ఆర్డర్‌ను సవాల్ చేస్తూ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను కొట్టివేస్తూ ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై సుప్రీంకోర్టును ఆమె ఆశ్రయించారు. ఈ స్పెషల్ లీవ్ పిటిషన్‌ను సోమవారం జస్టిస్ కెఎం జోసెఫ్, జస్టిస్ బివి నాగరత్నతో కూడిన ధర్మాసనం విచారించింది. ఢిల్లీ పోలీస్ కమిషన్ తరపున హాజరైన న్యాయవాది హాజరై, కౌంటర్ దాఖలు చేయడానికి సమయం కోరారు. అందుకు ధర్మాసనం అనుమతి ఇచ్చింది. ఈ అంశాన్ని తదుపరి ఆగస్టు 14న జాబితా చేయాలని ఆదేశించింది. అనుమతి లేదని పేర్కొంటూ ఇద్దరిపై ఎఫ్ఐఆర్ నమోదుకు ఆదేశించేందుకు మేజిస్ట్రేట్ నిరాకరించారని ధర్మాసనం దృష్టికి పిటిషనర్ తీసుకెళ్లారు. ఈ పిటిషన్‌పై నోటీసులు జారీ చేస్తున్నప్పుడు, ఈ కేసులో ఎఫ్ఐఆర్ నమోదు చేయడానికి అనుమతి అవసరమన్న మేజిస్ట్రేట్ వైఖరి సరికాదని సుప్రీంకోర్టు ప్రాథమికంగా పేర్కొంది. నిందితులపై ఎలాంటి నేరం జరగలేదని ఢిల్లీ పోలీసులు దాఖలు చేసిన స్టేటస్ రిపోర్టును మేజిస్ట్రేట్ వాస్తవానికి అంగీకరించలేదని కూడా బెంచ్‌కు విచారణ చివరి తేదీలో సమాచారం అందింది. "దేశ్ కే గద్దరోన్ కో, గోలీ మారన్ సలోన్ కో" అని నినాదాలు చేస్తూ అనురాగ్ ఠాకూర్ 2020 జనవరి 27 నాటి ప్రసంగంతో సహా ఇద్దరు రాజకీయ నాయకులు చేసిన పలు ప్రసంగాలను కరత్ తన అభ్యర్థనలో పేర్కొన్నారు. 2020 జనవరి 27- 28 తేదీల్లో బిజెపి ప్రచారం చేస్తున్నప్పుడు, ఆ తరువాత మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పర్వేష్ వర్మ చేసిన మరో ప్రసంగం గురించి కూడా ప్రస్తావించారు.

బదిలీలు, ప్రమోషన్ షెడ్యూల్ ప్రకటించాలి

- యుటిఎఫ్ డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వేసవి సెలవులు ముగించేలోపే బదిలీలు, ప్రమోషన్లు నిర్వహిస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే బదిలీలు, ప్రమోషన్ల షెడ్యూల్ ప్రకటించాలని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్ వెంకటేశ్వర్లు, కెఎస్ఎస్ ప్రసాద్ డిమాండ్ చేశారు. ఫెడరేషన్ రాష్ట్రస్థాయి ముఖ్యకార్యకర్తల సమావేశం విజయవాడలోని రాష్ట్ర కార్యాలయంలో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బదిలీలపై విధివిధానాలను వెంటనే ప్రకటించాలని కోరారు. మార్పులు, చేర్పులపై సంఘాలతో సమావేశం ఏర్పాటుచేసి షెడ్యూల్ ఖరారు చేయాలన్నారు. గతంలో ఇచ్చిన ప్రమోషన్లు రద్దు చేయడం వల్ల వర్క్ అడ్జెస్ట్‌మెంట్ పేరుతో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఇస్తానన్న రూ.2,500 ఇంతవరకు చెల్లించకపోవడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వెంటనే సదరు ఉపాధ్యాయులకు రూ.2,500 చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రమోషన్లపై ఒక స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలని కోరారు. కొత్త విధానాన్ని రూపొందించి తాత్కాలిక ప్రాతిపదికన ప్రమోషన్లు ఇచ్చే ప్రక్రియను నిలుపుదల చేయాలని కోరారు. ప్లస్‌టు పాఠశాలల్లో అధ్యాపకుల నియామకాల కోసం నోటిఫికేషన్‌లో ఒక ఇంక్రిమెంట్ మాత్రమే ఇస్తానని ప్రకటన చేయడం సరికాదన్నారు. ఈ ప్రమోషన్లు తాత్కాలికమో శాశ్వత ప్రతిపాదకనా? అనే అంశాన్ని స్పష్టం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ సహాధ్యక్షులు ఎఎస్ కుసుమ కుమారి, కార్యదర్శులు ఎస్‌పి మనోహర్‌కుమార్, కెఎ ఉమామహేశ్వరరావు, టి అన్నారాము, ఐక్య ఉపాధ్యాయ పత్రిక ప్రధాన సంపాదకులు ఎన్‌కుమార్ రాజా, ప్రచురణల విభాగం ఛైర్మన్ ఎం హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

'బిసిలను విడగొట్టేందుకు సిద్ధమైన జగన్'

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

టిడిపితో ఉన్న బిసిలను కులాలుగా విడగొట్టి మోసం చేసేందుకు సిఎం జగన్ సిద్ధమయ్యారని టిడిపి బిసి ఫెడరేషన్ అధ్యక్షులు కొల్లు రవీంద్ర విమర్శించారు. టిడిపి కార్యాలయంలో శాలివాహన, భట్రాజ, మేదర, జంగం, బొందిలి, కృష్ణబలిజ, పూసల, బలిజ సాధికార కమిటీ సభ్యుల శిక్షణ తరగతుల కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా కొల్లు మాట్లాడుతూ.. పంచాయతీల నుంచి చట్టసభల వరకు ప్రాధాన్యం దక్కని ప్రతి కులానికీ అవకాశం కల్పించే లక్ష్యంతోనే సాధికార సమితులను ఏర్పాటు చేశామన్నారు. బిసిల పథకాలను జగన్ రద్దు చేశారని, అంతా ఏకమైతే ఎలా ఉంటుందో జగన్‌కు చూపించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాలెడ్జి సెంటర్ ఛైర్మన్ గురజాల మాల్యాద్రి, బిసి సెల్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి, టిడిపి హెచ్‌ఆర్‌డి సభ్యులు ఎస్‌పి సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

అధికారిక యజ్ఞం రాజ్యాంగ విరుద్ధం

- సంగమం విమర్శ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా శ్రీలక్ష్మి మహాయజ్ఞం నిర్వహించడం రాజ్యాంగ విరుద్ధమని 16 ప్రజా సంఘాలతో కూడిన 'సంగమం' విమర్శించింది. ఈ మేరకు సోమవారం ప్రకటన విడుదల చేసింది. మంత్రాలకు చింతకాయలు రాలవని తెలిసినా ఇలాంటి చర్యలకు దిగడం సరైంది కాదని పేర్కొంది. మానవ కృషి, సైన్స్ మాత్రమే అభివృద్ధికి మూలమని తెలిపింది. పూర్తిగా ఒక మత సంప్రదాయం ప్రకారం దీన్ని నిర్వహించడం భారత రాజ్యాంగ లౌకిక స్ఫూర్తికి తూట్లు పొడవడమేనని పేర్కొంది. రాజ్యాంగం నుండి మతాన్ని వేరుచేయడమే లౌకికవాద సారాంశమని తెలిపింది. ప్రజలు వారి మతాలను నిరాటంకంగా ఆచరించేందుకు అవకాశం కల్పించడం మాత్రమే రాజ్యం, ప్రభుత్వ బాధ్యతని తెలిపారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న శ్రీలక్ష్మి మహాయజ్ఞం పూర్తిగా లౌకికవాద ఉల్లంఘనేనని అర్థమవుతుందని సంగమం పేర్కొంది. ఇకపై మౌలికవాద సూత్రాలను రాజ్యం, ప్రభుత్వం అధికారవర్గం ఉల్లంఘించడానికి అవకాశం లేకుండా చేసేందుకు ఒక సమగ్ర మార్గదర్శక నియమావళిని రూపొందించుకుని అమలు చేయాల్సిన అవసరం, బాధ్యత అందరిపై ఉందని, ఆ దిశగా కృషి చేయాలని కోరింది.

బొత్సకు వినతి పత్రం ఇస్తున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు, తదితరులు

డిఎస్‌సి-1998 అభ్యర్థులకు న్యాయం చేయాలి

- మంత్రి బొత్సకు ఎమ్మెల్సీ లక్ష్మణరావు వినతి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

డిఎస్‌సి-1998లో అర్హత సాధించిన అభ్యర్థులందరికీ న్యాయం చేయాలని పిడిఎఫ్ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు కోరారు. విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణను క్యాంపు కార్యాలయంలో కెవిపిఎస్ ప్రధాన కార్యదర్శి అండ్ర మాల్యాద్రి, 1998 అభ్యర్థులతో కలిసి సోమవారం వినతిపత్రం అందించారు. డిఎస్‌సి-1998లో అర్హత సాధించిన 5,887 మంది అభ్యర్థులకు ఉద్యోగాలు ఇస్తామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2022 సెప్టెంబరులో అసెంబ్లీలో ప్రకటించారని లక్ష్మణరావు గుర్తు చేశారు. కానీ 4,072 మందికి మాత్రమే ఎంటిఎస్ పద్ధతిలో కాంట్రాక్టు ఉపాధ్యాయ ఉద్యోగాలు ఇచ్చారని తెలిపారు. మిగిలిన అభ్యర్థులకు కూడా ఇవ్వాలని కోరారు. ఎనిమిది జిల్లాల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించలేదని తెలిపారు. చాలా తక్కువ మంది మాత్రమే ఎస్‌సి అభ్యర్థులు ఉద్యోగాలు పొందారని వివరించారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి చేసుకున్న మిగిలిన వారికి కూడా న్యాయం చేయాలన్నారు. ఈ అంశాన్ని ముఖ్యమంత్రి వద్దకు తీసుకెళ్లాలని కోరారు. మంత్రిని కలిసిన వారిలో సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు, బి శ్రీనివాసరావు, పి రమేష్, సారిక, సుమన్ జ్యోతి, సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

దీక్షా శిబిరంలో మాట్లాడుతున్న ఎన్ రామారావు

ఉక్కు అధికారుల బంగ్లాల ముట్టడిని జయప్రదం చేయండి

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ ఉద్యమంలో భాగంగా మంగళవారం తలపెట్టిన స్టీల్ సిఎండి, ఇతర అధికారుల బంగ్లాల ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిఐటియు సీనియర్ నాయకులు ఎన్ రామారావు పిలుపునిచ్చారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు సోమవారానికి 823వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో స్టీల్ డబ్ల్యుఆర్‌ఎం - 1, 2 విభాగాల కార్మికులు కూర్చున్నారు. వారినుద్దేశించి రామారావు మాట్లాడుతూ ఓ పక్క దేశంలో కార్మికోద్యమం బలపడుతోందని, మరోపక్క బిజెపి తన బలాన్ని క్రమేపీ కోల్పోతోందని అన్నారు. కర్ణాటక ఎన్నికల ఫలితాలే దీనికి నిదర్శనమన్నారు. ఇప్పటికైనా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తన ఒంటెద్దు పోకడను మానుకొని కార్మికుల ప్రయోజనాల కోసం స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజకీయ పార్టీలన్నీ ఒకే తాటిపైకి వచ్చి ప్రయివేటికరణకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు.

వెనుకబడిన తరగతుల అభివృద్ధే లక్ష్యం

- సజ్జల రామకృష్ణారెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వెనుకబడిన తరగతుల అభివృద్ధే లక్ష్యంగా సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. సచివాలయంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. పేదల కోసం పథకాలను సిఎం అమలు చేస్తున్నారన్నారు. అమరావతిలో 50 వేల మంది పేదలకు ఇళ్ల స్థలాలు అందిస్తున్నామని, ఇళ్ల పట్టాల పంపిణీ చరిత్రలో నిలిచిపోతుందని పేర్కొన్నారు. అమరావతిలో అందరూ వుండాలని ప్రభుత్వం కోరుకుంటుంటే చంద్రబాబు మాత్రం సంపన్నులు మాత్రమే వుండాలని కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. చంద్రబాబు ఏజెంటులా పవన్‌కల్యాణ్ పనిచేస్తున్నారన్నారు. టిడిపి ప్రభుత్వం మేనిఫెస్టోలోని హామీలను అటకెక్కిస్తే, జగన్ ప్రభుత్వం 98.2 శాతం హామీలను అమలు చేసిందని తెలిపారు. చంద్రబాబు అక్రమాలకు నిదర్శనం ఆయన నివాసం వుంటున్న లింగమనేని గెస్ట్‌హౌస్ అని అన్నారు. లింగమనేని రమేష్‌కు, హెరిటేజ్‌కు మధ్య లావాదేవీలు జరిగాయన్నారు. ఇందులో భాగంగానే ఈ అక్రమ నివాసంలో వుంటున్నారని విమర్శించారు.

రూ.25 కోట్లు ఇస్తే ఆర్యన్‌ను వదిలేస్తాం

మొదటి పేజి తరువాయి

నిర్వహించిన దర్యాప్తులో వెల్లడైందని ఎఫ్ఐఆర్ పేర్కొంది. ఆర్యన్ ఖాన్ ఎన్‌సిబి కస్టడీలో వుండగా, కిరణ్ గోసావి తీసుకున్న సెల్ఫీ బాగా వైరల్ అయింది. ప్రత్యక్ష సాక్షి నిబంధనలకు ఇదంతా విరుద్ధమని పేర్కొంది. ఆర్యన్ ఖాన్‌తో సెల్ఫీలు తీసుకునే, అతని వాయిస్‌ను రికార్డు చేసేంత స్వేచ్ఛను గోసావికి ఇచ్చారని సిబిఐ ఎఫ్ఐఆర్ పేర్కొంది. 2021 అక్టోబరు 2న కార్డెలియా క్రూయిజ్ షిప్‌లో మాదకద్రవ్యాలు కలిగివున్న, తీసుకున్న వ్యక్తులు వున్నారని సమాచారం అందడంతో షిప్‌లో, ముంబయి పోర్ట్ ట్రస్టు అంతర్జాతీయ టెర్మినల్ బిల్డింగ్ ప్రవేశ ద్వారం వద్ద సోదాలు, తనిఖీలు నిర్వహించేందుకు వాంఖడే, అప్పటి సూపరింటెండెంట్ విశ్వ విజయ్ సింగ్‌లతో ఎన్‌సిబి ఒక బృందాన్ని ఏర్పాటు చేసింది. గోసావిని ప్రత్యక్ష సాక్షిగా తీసుకోవడం కూడా ఉద్దేశ్యపూర్వకంగానే జరిగిందని, పైగా వాంఖడే తన విదేశీ పర్యటనలపై ఇంతవరకు ఎలాంటి వివరణ ఇవ్వలేదని ఎఫ్ఐఆర్ తెలిపింది. విజిలెన్స్ నివేదిక ఆధారంగా సిబిఐ ప్రాథమికంగా విచారణ జరపడంతో వాంఖడేపై కేసు నమోదైంది. ఆదాయానికి మించి ఆస్తులను కూడబెట్టినట్లు వెల్లడైంది. ఎఫ్ఐఆర్ నమోదైన తర్వాత వాంఖడే ఇల్లు, కార్యాలయంతో సహా 30 ప్రాంతాల్లో సిబిఐ దాడులు కూడా జరిపింది.

వడదెబ్బకు ఇద్దరు మృతి

ప్రజాశక్తి - గాండ్లపెంట, గుడివాడ

అన్వర్‌బాషా (ఫైల్‌ఫోటో)

రాష్ట్రంలో ఎండలు తీవ్రమవుతుండటంతో వడదెబ్బకు సోమవారం ఇద్దరు మరణించారు. అనంతపురం జిల్లా గాండ్లపెంట మండల పరిధిలోని గొడ్డి వెంగళ పంచాయతీ జీడి మేకలపల్లికి చెందిన అన్వర్‌బాషా (65) రోజువారీగా ఉపాధి పనులకు వెళ్తున్నారు. ఈ నేపథ్యంలో పనులు చేస్తుండగా ఒక్కసారిగా సొమ్మసిల్లి పడిపోయారు. ఫీల్డ్ అసిస్టెంట్, కూలీలు అప్రమత్తమై చికిత్స నిమిత్తం కదిరికి తరలించారు. అప్పటికే అన్వర్‌బాషా మృతిచెందారు. మృతునికి భార్య, పిల్లలు ఉన్నారు. కృష్ణా జిల్లా గుడివాడ నిలామహల్‌కు చెందిన మహమ్మద్ రెహ్మన్ (43) వడదెబ్బతో గుడివాడ బస్టాండ్‌లో మరణించారు. మృతుని వద్ద మచిలీపట్నం నుంచి గుడివాడ ఆర్‌టిసి బస్ టికెట్ ఉండటంతో ఎండ తీవ్రత వలన వడదెబ్బతో మరణించారని పోలీసులు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం గుడివాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

కాలువల ఆధునీకరణ ప్రశ్నార్థకం

- తూడు తొలగింపునకే నిధుల మంజూరు
- ప్రభుత్వ తీరుపై రైతుల్లో వ్యతిరేకత

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

గోదావరి కాలువల ఆధునీకరణ ప్రశ్నార్థకంగా మారింది. కాలువల్లో తూడు, గుర్రపుడెక్క తొలగింపు పనులకు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఈ మేరకు అధికారులు టెండర్ల ప్రక్రియకు సమాయత్తమవుతున్నారు. ఇప్పటికే కాలువల ఆధునీకరణ సరిగా లేక రైతులు ఏటా నష్టాలను చవిచూస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆధునీకరణ పనులపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై రైతుల్లో వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఏటా జూన్ ఒకటి నుంచి సాగునీటి కాల్వలకు నీరు విడుదల చేసేందుకు అధికార యంత్రాంగం సమాయత్తం అవుతోంది. తూర్పు, మధ్య, పశ్చిమ డెల్టా పరిధిలో 10 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. ఆయకట్టు శివారు ప్రాంతాలకు సాగునీరు అందించాలంటే కాలువ పూడిక తీతతో పాటు, లాకుల మరమ్మతులు, కాలువ గట్ల పటిష్టత తదితర ఆధునీకరణ పనులు తప్పనిసరి. కేవలం కాలువల్లో తూడు తొలగింపు పనులను మాత్రమే చేపట్టాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

ఈ ఏడాది కాలువల ఆధునీకరణ, కాలువల పూడికతీత పనులకు రూ.100 కోట్లతో అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. ఈ ఏడాది కాలువల్లో తూడు తొలగింపునకు రూ.17 కోట్లను మాత్రమే మంజూరు చేసింది. ఈ మేరకు టెండర్లను పిలిచేందుకు అధికారులు సమాయత్తం అవుతున్నారు. నవంబరులో భారీ వర్షాలు, వరదల నుంచి రైతులను రక్షించేందుకు ఖరీఫ్ సాగు నేపథ్యంలో జూన్ 1న కాల్వలకు నీటి విడుదలకు రంగం సిద్ధం చేసింది. పూడిక తీత పనులకు 17 రోజులు మాత్రమే సమయం ఉంది. టెండర్ల ప్రక్రియతో పాటు తూడు తొలగింపు పనులు సైతం ఈలోగా పూర్తి చేయాలి. ఆచరణలో ఇది సాధ్యమేనా అనే ప్రశ్న తలెత్తుతోంది.

కోనసీమలో గోదావరి కాలువ

ముందుకు రాని కాంట్రాక్టర్లు

నీటి పారుదల శాఖలో ఒకసారి పనులు నిర్వహించిన కాంట్రాక్టర్ రెండో సారి ముందుకు రాని పరిస్థితి ఉంది. గత ప్రభుత్వ హయాంలో నీరు- చెట్టు పనులు చేసిన కాంట్రాక్టర్లకు ఇప్పటికీ బకాయిలు చెల్లించలేదు. దీంతో టెండరు వేసేందుకు ముందుకు రాలేకపోతున్నామని కాంట్రాక్టర్లు చెబుతున్నారు. మూడేళ్ల నుంచి చేపట్టిన పనులకు సుమారు రూ.100 కోట్లు పైగా బకాయిలు చెల్లించాల్సి ఉంది. దీని కోసం కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేసినా ఫలితం లేకపోయిందని వారంటున్నారు.

ఆధునీకరణ లేకుంటే అవస్థలే...

కాలువల ఆధునీకరణ పనులు లేకుంటే రైతులకు కష్టాలు తప్పేలా లేవు. ఖరీఫ్ కాలంలో తుపానులు ఎక్కువగా ఉంటాయని ఇప్పటికే వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఇదే సమయంలో గోదావర వరదలు కూడా వస్తాయి. ప్రతిఏడూ కాలువల ఆధునీకరణ పనులు జరగకపోవడంతో రైతులు తమ పంటలను కోల్పోతున్నారు. ఈ ఏడాది తూడు తొలగింపు పనులు మాత్రమే చేపడితే ఎలాంటి లాభమూ ఉండదని రైతులు అంటున్నారు.

టెండర్ల ప్రక్రియ ప్రారంభం

తూర్పు, మధ్య డెల్టా కాల్వల పరిధిలో రూ.17 కోట్లతో తూడు తొలగింపునకు ప్రభుత్వం తాజాగా అనుమతులు జారీ చేసింది. టెండర్ల ప్రక్రియను ప్రారంభించాం. త్వరలోనే పనులు ప్రారంభించి సకాలంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటాం. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉండటంతో నీరు విడుదల చేసినప్పటికీ తూడు తొలగింపునకు ఇబ్బందులు ఉండవు. జూన్ 1 నుంచి కాల్వలకు నీరు విడుదల చేస్తాం.

- జి. శ్రీనివాసరావు ఎస్ఇ, నీటి పారుదల శాఖ, తూర్పుగోదావరి జిల్లా

తూబాడులో అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న మంత్రి రజిని

1.20 కోట్ల మందికి 'ఫ్యామిలీ' వైద్యం

మంత్రి విడదల రజిని

ప్రజాశక్తి-నాదెండ్ల (పల్నాడు జిల్లా)

రాష్ట్రంలో ఇప్పటి వరకు 1.20 కోట్ల మందికి ఫ్యామిలీ డాక్టర్ వైద్య విధానంలో వైద్య సేవలు అందించామనివైద్యఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. రాష్ట్రంలో పేదలకు మేలు చేసేందుకు ఫ్యామిలీ డాక్టర్ విధానం అమలు చేస్తున్నామన్నారు. పల్నాడు జిల్లా నాదెండ్ల మండలంలోని పలు గ్రామాల్లో ఈ విధానంపై సోమవారం ఆమె క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు తగిన ఏర్పాట్లు చేస్తున్నారా? లేదా? అని అధికారులను ఆరా తీశారు. తూబాడు గ్రామంలో మంచంపై ఉండి చికిత్స పొందుతున్న రోగుల ఇళ్లకు వెళ్లి పరిశీలించారు. వైద్యులు ఇంటికి వస్తున్నారా? అని బాధితులను అడిగి తెలుసుకున్నారు. తూబాడు గ్రామంలోనే 270 మందికి ఓపి చూసినట్లు డాక్టర్లు తెలిపారు. అనంతరం అంగన్ వాడీ సెంటర్‌ను పరిశీలించారు. చిన్నారులకు అందిస్తున్న మందులపై మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. రోగుల రికార్డులు సక్రమంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఎంపిపి తల తోటి రాణి, వైసిపి మండల పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రూ.65 కోట్లతో చర్మ పరిశ్రమాభివృద్ధి

- సమీక్షలో మంత్రి మేరుగ నాగార్జున

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో రూ.65 కోట్లతో చర్మ పరిశ్రమాభివృద్ధి కార్యక్రమాలను చేపట్టనున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జున వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా చర్మ పరిశ్రమాభివృద్ధి సంస్థకు చెందిన భూములు, భవనాలన్నిటినీ ఉపయోగంలోకి తీసుకురావడానికి కార్యాచరణ పథకాన్ని రూపొందిస్తున్నామని తెలిపారు. వెలగపూడి సచివాలయంలో సోమవారం ఆంధ్రప్రదేశ్ చర్మ పరిశ్రమాభివృద్ధి సంస్థ (లిడ్‌క్యాప్) కార్యకలాపాలను మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విజయవాడ ఆటోనగర్లో లిడ్‌క్యాప్‌కు అత్యంత విలువైన భూమి ఉందని తెలిపారు. శ్రీకాకుళం జిల్లాలో వెన్నెలవలస, పార్వతీపురంలో అద్దపుశీల, ఏలూరు జిల్లాలోని నూజివీడు, పల్నాడు జిల్లాలోని ఆడిగొప్పుల, ప్రకాశం జిల్లాలో యడవల్లితోపాటు రాష్ట్ర వ్యాప్తంగా 133.74 ఎకరాల భూమి లిడ్‌క్యాప్ ఆధీనంలో ఉందని వివరించారు. వాటిల్లో భవనాలతోపాటు శిక్షణకు ఉపయోగించే షెడ్లు కూడా ఉన్నాయని, వాటిని వినియోగంలోకి తెచ్చేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నామని చెప్పారు. కేంద్రం నుంచి వచ్చిన రూ.11.50 కోట్లతో జి.కొండూరు, యడవల్లిలో చెప్పుల తయారీ కేంద్రాల నిర్మాణం ప్రారంభం కానుందని వివరించారు. దీనికి సంబంధించిన టెండర్ ప్రక్రియ కొనసాగుతోందని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తొమ్మిది మినీ లెదర్ పార్కులను నిర్మించడానికి కూడా చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. రూ.30 కోట్లతో పాదరక్షల తయారీకోసం కామన్ ఫెసిలిటీ సెంటర్ ఏర్పాటు చేస్తామన్నారు. రూ.15 కోట్లతో కొత్త భవనాలు, ఉన్న భవనాల అభివృద్ధికి రూ.10 కోట్లు వెచ్చించనున్నామని పేర్కొన్నారు. లిడ్‌క్యాప్‌ను అభివృద్ధి చేసేందుకు ఉన్న అవకాశాలనూ పరిశీలిస్తున్నామని తెలిపారు. చర్మకారుల సంక్షేమానికి కొత్త ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. లిడ్‌క్యాప్ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కూడా కృతనిశ్చయంతో ఉన్నారని తెలిపారు. తాను సూచించిన ప్రతిపాదనలు, కోరిన వివరాలతో వారం రోజుల్లో మరోసారి సమీక్షా సమావేశానికి రావాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో లిడ్‌క్యాప్ ఎమ్‌డి శివశంకర్, జిఎం నల్లమోతు అధికారి, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

పట్టాలు తప్పిన డబుల్ డెక్కర్ రైలు

ప్రజాశక్తి - గుడిపల్లి (చిత్తూరు)



చిత్తూరు జిల్లా గుడిపల్లి మండలం బిసానతం రైల్వేస్టేషన్ సమీపంలో డబుల్ డెక్కర్ రైలు పట్టాలు తప్పింది. చెన్నై నుంచి బెంగళూరుకు బయలుదేరిన ఈ రైలు కర్ణాటక సమీపంలోని బిసానతం స్టేషన్ వద్ద పట్టాలు తప్పడంతో లోకో పైలట్ అప్రమత్తమయ్యారు. రైలును నిలిపివేయడంతో ప్రయాణికులకు ఎటువంటి ప్రమాదమూ చోటు చేసుకోలేదు. ఈ రైలు పట్టాలు తప్పడంతో చెన్నై-బెంగళూరు మార్గంలోని పలు రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి. బృందావన్ ఎక్స్‌ప్రెస్‌ను కుప్పం స్టేషన్ సమీపంలో.. బెంగళూరు కంటోన్మెంట్ స్పెషల్ రైలును తమిళనాడులోని జోలారుపేట జంక్షన్‌లో నిలిపివేశారు. రైళ్లు నిలిచిపోవడంతో ప్రయాణికులు ఇబ్బందిపడ్డారు. పట్టాల మరమ్మతుల అనంతరం రెండు గంటల తర్వాత ఈ రైలు బెంగళూరు చేరుకుంది.

అవులపల్లి రిజర్వాయర్‌పై సుప్రీంను ఆశ్రయించిన ఎపి సర్కారు

- 17న విచారణకు సిజెఐ ధర్మాసనం అంగీకారం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

అవులపల్లి రిజర్వాయరుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అవులపల్లి, ముదివీడు, నేతిగుంటపల్లి రిజర్వాయర్ల నిర్మాణాలను తక్షణమే నిలిపివేయాలని ఈ నెల 11న నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్‌జిటి) ఆదేశించింది. పర్యావరణ అనుమతులనూ రద్దు చేసింది. అలాగే ఎపి ప్రభుత్వానికి ఎన్‌జిటి రూ.100 కోట్ల భారీ జరిమానాను విధించింది. దీంతో ఎన్‌జిటి ఆదేశాలపై స్టే విధించాలంటూ ఎపి సర్కారు సుప్రీంను ఆశ్రయించింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ ధర్మాసనం ముందు ఎపి ప్రభుత్వం తరపున సీనియర్ కౌన్సిల్ ముకుల్ రోహత్గీ ఈ అంశాన్ని ప్రస్తావించగా.. ఈ నెల 17న విచారణకు సిజెఐ ధర్మాసనం అంగీకరించింది. చిత్తూరు జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో అవకతవకలపై ఎన్‌జిటి సీరియస్ అయ్యింది. గుత్తా గుణశేఖర్ దాఖలు చేసిన పిటిషన్‌పై న్యాయమూర్తులు జస్టిస్ పి సత్యనారాయణ, నిపుణుడు కె సత్యగోపాల్‌తో కూడిన ఎన్‌జిటి చెన్నై బెంచ్ తీర్పును వెల్లడించింది. అవులపల్లి, ముదివీడు, నేతిగుంటపల్లి రిజర్వాయర్ల నిర్మాణాలను తక్షణమే నిలిపేయాలని ఆదేశాలు జారీ చేసింది. పర్యావరణ అనుమతులనూ రద్దు చేస్తూ ఈ నెల 11న ఆదేశాలు జారీ చేసింది. మూడు రిజర్వాయర్లను ఒకే జిఓ కింద చేపట్టి తాగునీటి కోసమంటూ ఎపి ప్రభుత్వం మొదట వాదించింది. పర్యావరణ అనుమతులు తీసుకున్న తరువాత మూడు ప్రాజెక్టులను విడగొట్టి అవులపల్లి రిజర్వాయరుకు మాత్రమే ఎపి ప్రభుత్వం పర్యావరణ అనుమతి తీసుకుంది. పర్యావరణ అనుమతుల దస్త్రాలలోనూ ఫ్యాబ్రికేట్ చేశారని ఎన్‌జిటి పేర్కొంది. ఈ క్రమంలో కేంద్ర పర్యావరణశాఖ ఆధ్వర్యంలో ఓ కమిటీని ఏర్పాటు చేసిన ఎన్‌జిటి.. పర్యావరణ ఉల్లంఘనలపై అంచనా వేసి తగిన చర్యలు తీసుకోవాలని కేంద్రానికి ఆదేశించింది. రాష్ట్ర స్థాయి పర్యావరణ మదింపు సంస్థలు కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో పనిచేసే అంశాన్ని పరిశీలించాలని ఎన్‌జిటి పేర్కొంది. పర్యావరణ అనుమతి కోసం రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న దరఖాస్తుకు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి చెందిన కంపెనీ ఫీజు చెల్లింపులు జరిపింది. మూడు ప్రాజెక్టులకు కలిపి కేంద్ర పర్యావరణశాఖ అనుమతులు తీసుకోకుండా మంత్రి పెద్దిరెడ్డి ఆధ్వర్యంలో ఉన్న శాఖ అనుమతులు మాత్రమే ఎపి ప్రభుత్వం తీసుకుంది. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎన్‌జిటి అవులపల్లి, ముదివీడు, నేతిగుంటపల్లి రిజర్వాయర్ల నిర్మాణాలను తక్షణమే నిలిపివేయాలని ఆదేశిస్తూ.. ఎపి ప్రభుత్వానికి భారీ జరిమానా విధించింది.

హత్య కేసులో తుపాకీ అమ్మిన వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి - నరసరావుపేట (పల్నాడు జిల్లా)

టిడిపి నాయకుని హత్యకేసులో తుపాకీని సరఫరా చేసిన రాజస్థాన్‌కు చెందిన వ్యక్తిని పల్నాడు జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు వివరాలను జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్‌పి వై.రవిశంకర్‌రెడ్డి సోమవారం వెల్లడించారు. పల్నాడు జిల్లా రొంపిచర్ల మండలం అలవాలకు చెందిన టిడిపి నేత, మాజీ ఎంపిపి వెన్నా బాలకోటిరెడ్డిపై గతేడాది ఫిబ్రవరి 1 రాత్రి దాడి చేయగా ఆయన అదే నెల 22న మృతి చెందారు. ఈ కేసులో ప్రధాన నిందితులుగా పమ్మి పెదవెంకటేశ్వరరెడ్డి, ఒంటిపులి వెంకటేశ్వర్లు, పులి అంజిరెడ్డి, పూజల రామయ్యను పోలీసులు అరెస్టు చేశారు. బాలకోటిరెడ్డిపై కాల్పులకు ఉపయోగించిన తుపాకీ ఎక్కడి నుంచి తీసుకువచ్చారని పోలీసులు దర్యాప్తు చేయగా రాజస్థాన్‌లోని భారత్ పూర్‌దీగ్ జిల్లా చెందిన గౌరవ్ సింగ్ అలియాస్ ప్రదీప్‌సింగ్ నుండి నిందితులు కొనుగోలు చేసినట్లు విచారణలో తేలింది. దీంతో ఆయన కోసం నరసరావుపేట రూరల్ సిఐ భక్తవత్సలరెడ్డి రాజస్థాన్ వెళ్లి వివరాలు సేకరించారు. నిందితునిపై రాజస్థాన్‌లోనూ కేసులున్నాయని, పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటకు వచ్చి డ్యాన్సర్‌గా చలామణీ అవుతూ యువతులను ఆకర్షించి వారిని రాజస్థాన్‌లోని జైపూర్‌కు పంపేవాడని తెలిసింది. ఈ క్రమంలో సోమవారం గుంటూరు జిల్లా ఫిరంగిపురం రైల్వే స్టేషన్ వద్ద ఉన్నట్లు తెలుసుకుని అతన్ని అరెస్టు చేశారు.

సమస్యలు పరిష్కరించాల్సిందే

- ఉపాధి కూలీల ధర్నా
- భూస్వాముల చేతుల్లో ఉన్న కొబ్బరి చెట్లను పేదలకు పంచాలి : దడాల సుబ్బారావు

ప్రజాశక్తి - అమలాపురం

కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న ఉపాధి కూలీలు

సమస్యలు పరిష్కరించాలంటూ ఎపి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం కలెక్టరేట్ వద్ద ఉపాధి హామీ కూలీలు సోమవారం ధర్నా చేపట్టారు. రెండు పూటల పని విధానాన్ని రద్దు చేయాలని, 40 శాతం సమ్మర్ అలవెన్స్ ఇవ్వాలని, వంద రోజులు చేసిన కుటుంబానికి అదనంగా పని చూపాలని, పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించాలని నినదించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు మాట్లాడుతూ వ్యవసాయ పనులు లేని సమయంలో ఉపాధి హామీ చట్టం కూలీలను కాపాడుతోందన్నారు. వేసవిలో పనులు దొరక్క వ్యవసాయ కార్మికులు మొదలుకొని డిగ్రీ చదువుకున్న యువత వరకూ ఉపాధి పనులపైనే ఆధారపడుతున్నారని తెలిపారు. ఇటువంటి చట్టానికి మరింత నిధులు పెంచి అమలు చేయాల్సి ఉందన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఈ చట్టానికి నిధులను కుదిస్తూ నిర్వీర్యం చేయాలని చూస్తోందని విమర్శించారు. కొన్నేళ్లుగా కోనసీమలో భూస్వాముల, అధికారుల చేతుల్లో ఉన్న కొబ్బరి చెట్లను ప్రభుత్వం సర్వే చేసి భూమిలేని వ్యవసాయ కార్మికులకు, దళితులకు, పేదలకు పంచాలని ఆయన డిమాండ్ చేశారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కారెం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధి పథకంలో రెండు పూటల పని చేయాలని ఒత్తిడి చేస్తున్నారన్నారు. సమ్మర్ అలవెన్స్ రద్దు చేశారని తెలిపారు. పనిముట్లకు ఇచ్చే డబ్బులు సైతం నిలిపి వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పాతపద్ధతిలోనే మస్తర్లు వేయాలని డిమాండ్ చేశారు. అనంతరం జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు జి దైవవాణి, పాము బాలయ్య, ఐ మంగాదేవి తదితరులు పాల్గొన్నారు.

26 నుంచి నిరసన ప్రదర్శనలు

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ సమితి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కేంద్ర ప్రభుత్వం సంయుక్త కిసాన్ మోర్చాకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసపూరితంగా వ్యవహరించడాన్ని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 26 నుంచి 30 వరకూ ప్రదర్శనలు, ధర్నాలు నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ సమితి పిలుపునిచ్చింది. అలాగే రాష్ట్రంలోని పార్లమెంటు సభ్యులందరికీ వినతిపత్రాలు ఇవ్వాలని పేర్కొంది. సోమవారం విజయవాడలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ సమితి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు, ఎపి రైతు సంఘం సీనియర్ నాయకులు వై కేశవరావు, నాయకులు కెవివి ప్రసాద్ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ మోసపూరిత విధానాలను నిరసిస్తూ సంయుక్త కిసాన్ మోర్చా దేశవ్యాప్తంగా ఆందోళనలకు పిలుపు ఇచ్చిందని, ఇందులో భాగంగా రాష్ట్రంలో కూడా విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్రంలో ఇటీవల కురిసిన వర్షాలకు తొమ్మిది లక్షల ఎకరాల్లో ధాన్యం, జొన్న, మొక్కజొన్న, పసుపు, మిర్చి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయన్నారు. పెట్టుబడులూ చేతికి రాని పరిస్థితి నెలకొందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిబంధనలను సడలించి, దెబ్బతిన్న పంటల మొత్తాన్ని మద్దతు ధరలకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలన్నారు. ఎన్యూమరేషన్‌లో వాస్తవ సాగుదారులైన కౌలురైతుల పేర్లు నమోదు చేయలన్నారు. పరిహారం కౌలురైతులకే అందించాలన్నారు. దెబ్బతిన్న అన్ని పంటలకూ బీమా పరిహారం వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఎపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి కృష్ణయ్య, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు, రాష్ట్ర తెలుగురైతు ప్రధాన కార్యదర్శి కుర్రా నరేంద్ర, రైతుసంఘాల సమన్వయ సమితి రాష్ట్ర నాయకులు పి జమలయ్య, చుండూరు రంగారావు, సింహాద్రి ఝాన్సీ, ఎం వెంకట్ రెడ్డి, నరహరిశెట్టి నరసింహారావు, కొల్లా రాజమోహన్, వెల్పుల నరసింహారావు, తోట ఆంజనేయులు, మరీదు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రోజంతా లాభాల బాట

ముంబయి : దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు రోజంతా లాభాల బాట పట్టాయి. సోమవారం ఉదయం సానుకూలంగా ప్రారంభమైన మార్కెట్లు రోజంతా అలాగే పయనించాయి. దీంతో వరుసగా రెండో సెషన్‌లోనూ లాభాలు నమోదయ్యాయి. సెన్సెక్స్, నిఫ్టీ ఐదు నెలల గరిష్టం వద్ద ట్రేడింగ్‌ను ముగించాయి. స్థిరాస్తి, మీడియా రంగాల్లో కొనుగోళ్లు వెల్లువెత్తాయి. ఆసియా మార్కెట్ సూచీలు మిశ్రమంగా ముగిశాయి. ఐరోపా సూచీలు ప్రస్తుతం లాభాల్లో ట్రేడవుతున్నాయి. సెన్సెక్స్ 62,157.10 దగ్గర లాభాలతో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 62,562.67 దగ్గర గరిష్టాన్ని తాకింది. చివరకు 317.81 పాయింట్ల లాభంతో 62,345.71 దగ్గర స్థిరపడింది. నిఫ్టీ 18,339.30 దగ్గర ప్రారంభమై ఇంట్రాడేలో 18,458.90 దగ్గర గరిష్టానికి చేరింది. చివరకు 84.05 పాయింట్లు లాభపడి 18,398.85 దగ్గర ముగిసింది. మార్కెట్లు ముగిసే సమయానికి డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 13 పైసలు పతనమై 82.31 దగ్గర నిలిచింది. సెన్సెక్స్ 30 సూచీలో టాటా మోటార్స్, ఐటిసి, టెక్ మహీంద్రా, హెచ్‌యుఎల్, ఎల్అండ్‌టి, ఇన్ఫోసిస్, టాటా స్టీల్, ఎంఅండ్ఎం, విప్రో, ఇండస్‌ఇండ్ బ్యాంకు షేర్లు లాభపడ్డాయి. మారుతీ, టిసిఎస్, బజాజ్ ఫైనాన్స్, ఏషియన్ పెయింట్స్, సన్‌ఫార్మా, బజాజ్ ఫిన్‌సర్వ్, నెస్లే ఇండియా షేర్లు అత్యధికంగా నష్టపోయిన షేర్ల జాబితాలో ఉన్నాయి.

వాట్సాప్‌లో కొత్తగా 'ఎడిట్' ఆప్షన్

న్యూఢిల్లీ : వాట్సాప్‌లో మరో కొత్త ఫీచర్ రాబోతోంది. మనం పంపిన సందేశాలను ఎడిట్ చేసుకునే వెసులుబాటు కల్పించబోతోంది. ప్రస్తుతం బీటా దశలో ఉంది. ప్రముఖ మెసేజింగ్ యాప్ వాట్సాప్ మరో కొత్త ఫీచర్‌ను అందుబాటులోకి తెచ్చేందుకు సిద్ధమైంది. పొరపాటున ఏదైనా మెసేజ్ అవతలి వారికి పంపిస్తే దాన్ని డిలీట్ చేసుకునే ఆప్షన్ ప్రస్తుతం ఉంది. తాజాగా మనం పంపిన మెసేజ్‌లో ఏదైనా చిన్నపాటి తప్పుంటే సరిచేసుకునేందుకు వీలుగా 'ఎడిట్' ఆప్షన్‌ను వాట్సాప్ తీసుకొస్తోంది. ప్రస్తుతానికి వాట్సాప్ ఆండ్రాయిడ్, ఐఒఎస్ బీటా యూజర్లకు అందుబాటులోకి వచ్చింది. త్వరలో అందరికీ ఈ ఫీచర్ అందుబాబులోకి రానుంది. వాట్సాప్ తీసుకొస్తున్న కొత్త ఫీచర్ కింద ఏదైనా సందేశాన్ని 15 నిమిషాల వరకు ఎడిట్ చేసుకోవచ్చు. అందుకోసం మనం పంపిన మెసేజ్‌పై క్లిక్ చేసి కాసేపు హోల్డ్ చేయాలి. అప్పుడు కాపీ అనే ఆప్షన్‌తోపాటు ఎడిట్ అనే ఆప్షన్ కూడా కనిపిస్తుంది. 'ఎడిట్' ఆప్షన్ ఎంచుకోవడం ద్వారా మార్పులు చేసుకోవచ్చు. 15 నిమిషాల్లోపు ఎన్నిసార్లయినా ఎడిట్ చేసుకునే సదుపాయం ఉంది. ఒకసారి ఎడిట్ చేశాక 'ఎడిటెడ్' అనే సందేశం అవతలి వ్యక్తికి ఈ మెసేజ్ కింద కనిపిస్తుంది. ఆండ్రాయిడ్ యాప్‌తో పాటు, ఐఒఎస్, వెబ్ యూజర్లకు కూడా ఈ సదుపాయం అందుబాటులోకి రానుంది. ఎప్పటి నుంచి అందుబాటులోకి వచ్చేది మాత్రం వాట్సాప్ వెల్లడించలేదు. మరోవైపు అంతర్జాతీయ కాల్స్ బెడద ఎక్కువైన నేపథ్యంలో గుర్తు తెలియని వ్యక్తుల నుంచి వచ్చే కాల్స్‌కు రింగ్ రాకుండా చేసే ఆప్షన్ సైతం ప్రస్తుతం బీటా టెస్టింగ్ దశలో ఉంది.

HDFC BANK
We understand your world

బంగారు ఆభరణాల వేలం ప్రకటన

ప్రత్యేకంగా ఋణగ్రహీతలకు, సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయడమైనది ఏమనగా దిగువ పేర్కొన్న ఖాతాలకు సంబంధించి తనఖా పెట్టిన బంగారు ఆభరణాలు వేలం వెయ్యడానికి ప్రతిపాదించబడినది. ప్రత్యేకంగా ఋణగ్రహీతలకు తాము స్వయంగా సంతకం చేసిన ఋణ ఒప్పంద పత్రంలోని నియమ నిబంధనల ప్రకారం, తాము తీసుకున్న ఋణాలను చెల్లించకపోవడం, ఋణ బకాయిలు చెల్లించవలసిందిగా హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంకు లిమిటెడ్ (బ్యాంకు) నోటీసులు జారీ చేసినప్పటికీ బకాయి చెల్లింపులో విఫలం చెందడంతో సదరు తాకట్టు పెట్టిన బంగారు నగలు వేలం వేయబడతాయి. దిగువ పేర్కొన్న ఖాతాల్లోని ఋణం మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా ఋణగ్రహీతలకు 7 రోజుల తుది గడువుతో నోటీసు(లు) జారీచేయబడింది. ఒకవేళ సదరు ఋణ మొత్తం చెల్లించడంలో విఫలమైన పక్షంలో తనఖా పెట్టిన మొత్తం బంగారాన్ని మరో నోటీసు జారీచేయకుండా వేలం వేసే హక్కు బ్యాంకు కలిగియుంది. బ్యాంకుకు చెల్లించవలసిన ఋణ మొత్తం చెల్లించడంలో ఋణగ్రస్తులు నిర్లక్ష్యం వహించడంతో, ఋణ ఒప్పంద నియమాల ప్రకారం బ్యాంకుకున్న హక్కులను అమలు చేస్తూ, తాకట్టు పెట్టిన బంగారం మొత్తాన్ని వేలం వేయడం ద్వారా అమ్మకాలు చేపట్టి రుణగ్రహీతలు బ్యాంకుకు చెల్లించవలసిన ఋణం మొత్తాన్ని రాబట్టుకోవాలని నిర్ణయించింది.

దిగువ తెలిపిన షెడ్యూల్ ప్రకారం దిగువ తెలిపిన శాఖల వద్ద వేలం నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో దిగువ తెలిపిన తేదీన తనఖా పెట్టిన సెక్యూరిటీ వేలం నిర్వహించకపోయినా లేదా పూర్తి కాకపోయినా, ఏదేని తదుపరి తేదీన సదరు వేలం నిర్వహించుటకు లేదా కొనసాగించుటకు బ్యాంకు హక్కు కలిగి ఉంటుంది.

క్ర సం.	లోన్/రిఫరెన్స్ నం.	రుణగ్రహీత పేరు	రుణం తేది	ఋణం (రూ.)	వేలం జరుగు ప్రదేశం	వేలం జరుగు తేదీ & సమయం
1	73700706	షేక్ సర్దార్ బేగ్	09-09-22	380000	0189-గుంటూరు	23-05-2023 3.30 PM
2	72953477	కె బాలకృష్ణ రెడ్డి	08-03-21	60000	0214-తిరుపతి	24-05-2023 3.30 PM
3	72201671	మాదిరెడ్డి దొరబాబు	11-09-19	745095	0426-కాకినాడ	23-05-2023 3.30 PM
4	73188086	డక్కా సునీల్	19-08-21	75000	0473-నెల్లూరు	23-05-2023 3.30 PM
5	72952022	అవ్వారు పూర్ణచంద్రరావు	06-03-21	53000	0473-నెల్లూరు	23-05-2023 3.30 PM
6	73454832	పమిడి సాదిక్ వాలి	18-03-22	184000	0705-అనంతపూర్	24-05-2023 3.30 PM
7	73425402	మంజు భార్గవి సారెడ్డి	22-02-22	99500	0742-కర్నూలు	24-05-2023 3.30 PM
8	73424552	బాల చంద్రుడు ఎర్రగుంట్ల	21-02-22	119000	0995-నంధ్యాల	23-05-2023 3.30 PM
9	73446828	వేముల చిదంబర్ గౌడ్	11-03-22	85000	0995-నంధ్యాల	23-05-2023 3.30 PM
10	73432403	రామాజీ ప్రసన్న లత	28-02-22	59000	0995-నంధ్యాల	23-05-2023 3.30 PM
11	73443250	ఆర్ నవీన్ బాబు	08-03-22	31600	0995-నంధ్యాల	23-05-2023 3.30 PM
12	72901790	మచ్చ వెంకట రామయ్య	01-02-21	215000	1013-ప్రొద్దుటూరు	23-05-2023 3.30 PM
13	73362545	విజయకుమార్ బోదల	27-12-21	132000	1243-దాబా గార్డెన్ - విశాఖపట్టణం	23-05-2023 3.30 PM
14	73542255	దాసరి నరసింహారావు	26-05-22	115000	1624-పిడుగురాళ్ళ	24-05-2023 3.30 PM
15	73287895	జల రమేష్	25-10-21	29000	1624-పిడుగురాళ్ళ	24-05-2023 3.30 PM
16	73437121	కురుబ చిన్న గంగిరెడ్డి	04-03-22	130000	2025-రాయదుర్గం	25-05-2023 3.30 PM
17	72921202	తమ్మిశెట్టి వెంకటేసు	12-02-21	100000	2275-బద్వేల్	23-05-2023 3.30 PM
18	73779945	కమలాపురం చిన్న ఒబయ్య	29-10-22	65000	2275-బద్వేల్	23-05-2023 3.30 PM
19	73968433	వడ్లమూడి రమేష్	02-02-23	140300	2367-జగ్గయ్యపేట	23-05-2023 3.30 PM
20	72909941	అశోక్ రెడ్డి హుక్కారా	06-02-21	50100	2380-రాయచోటి	24-05-2023 3.30 PM
21	73765417	కె వి నరసింహారెడ్డి	18-10-22	69000	2392-చీరాల	25-05-2023 3.30 PM
22	73084417	కిలారి విక్రమ్	18-06-21	46000	2397-సత్తెనపల్లి	25-05-2023 3.30 PM
23	73588663	జూటూరి నాగ లక్ష్మి	27-06-22	40000	2413-కృష్ణానగర్-విజయవాడ	24-05-2023 3.30 PM
24	73862728	శ్రీహరి కృష్ణ కమనూరి	12-12-22	37500	2703-KT రోడ్డు-తిరుపతి	24-05-2023 3.30 PM
25	73291359	పులి అంజిరెడ్డి	27-10-21	114500	2825-గాంధీ పార్క్-గుంటూరు	23-05-2023 3.30 PM
26	73602566	సానికొమ్ము తిరుపతి రెడ్డి	06-07-22	103600	2825-గాంధీ పార్క్-గుంటూరు	23-05-2023 3.30 PM
27	73379120	జంపని గోపి	11-01-22	70000	2825-గాంధీ పార్క్-గుంటూరు	23-05-2023 3.30 PM
28	73392402	దాడినబోయిన గోపాలరావు	24-01-22	49200	2825-గాంధీ పార్క్-గుంటూరు	23-05-2023 3.30 PM
29	73733513	వర మంగ తాయారు	29-09-22	125000	2948-నర్సీపట్నం	24-05-2023 3.30 PM
30	73762961	సులగ నాగ సురేంద్ర	17-10-22	51000	2993-గిద్దలూరు	25-05-2023 3.30 PM
31	73313370	వెల్లూర్ శ్రీనివాస్ రాజ్	16-11-21	63000	3991-MVP కాలనీ-విశాఖపట్నం	23-05-2023 3.30 PM
32	73066607	గాండు శేఖర్	07-06-21	151000	4284-వెంకటగిరి	25-05-2023 3.30 PM
33	73970913	భమిడిపాటి కామేశ్వర విద్యారణ్య	03-02-23	90000	6009-బజార్ బ్రాంచ్ - విజయనగరం	24-05-2023 3.30 PM
34	73925995	గోసల శ్రీనివాసల బాలాజీ	11-01-23	66300	7051-చీపురుపల్లి	25-05-2023 3.30 PM
35	73915716	ఎనుగుపల్లి కృష్ణ	06-01-23	540500	7559-సర్పవరం జంక్షన్	25-05-2023 3.30 PM
36	73917570	ఎనుగుపల్లి కృష్ణ	07-01-23	341500	7559-సర్పవరం జంక్షన్	25-05-2023 3.30 PM
37	73666931	ఆర్ మధన్ బాబు	20-08-22	76000	8282-చిత్తూరు పట్టణం	25-05-2023 3.30 PM

ఈ వేలం "ఎక్కడ ఉన్నది అక్కడే" మరియు "ఉన్నది ఉన్నట్లు" ప్రాతిపదికన నిర్వహించబడుతుంది మరియు సదరు బంగారు ఆభరణాల నాణ్యత, స్వచ్ఛత, క్యారెట్ విలువ, బరువు లేదా మదింపుకు సంబంధించి ఎటువంటి ప్రాతినిధ్యాలు లేదా వారెంటీలు ఎట్టి పరిస్థితుల్లో బ్యాంకు ఇవ్వదు మరియు ఇవ్వబోదు. తాము ఇవ్వజూపిన విలువ మొత్తాన్ని బిడ్లు రూపంలో దాఖలు చేయడానికి ముందు సదరు బంగారు ఆభరణాల నాణ్యత, స్వచ్ఛత, క్యారెట్ విలువ, బరువు లేదా మదింపు గురించి తమకు తాము ధృవీకరించుకోడం, పరిశీలించుకోడం మరియు సంతృప్తి చెందడం మొదలగు అంశాలు కొనుగోలుదారుల యొక్క ఏకైక మరియు సంపూర్ణ బాధ్యత. వేలం నిర్వహించడానికి నిర్దేశించిన సమయానికి 45 నిమిషాల ముందు వేలందారులు తమ సొంత ఖర్చు మరియు వ్యయంతో, వేలం జరిగే చిరునామాలో నిపుణుల సలహాతో కానీ లేకుండా కానీ బంగారు ఆభరణాలను క్షుణ్ణంగా పరిశీలించుకోవచ్చు. బ్యాంకు సముచితం అని భావించి నిర్ధారించిన కనీస రిజర్వు ధరకు లోబడి వేలం నిర్వహించబడుతుంది. బ్యాంక్ తన అభీష్టానుసారం విధించటానికి సబబుగా భావించే అదనపు నిబంధనలు మరియు షరతులకు లోబడి సదరు వేలానికి సంబంధించిన వేలం ప్రక్రియ మరియు అమ్మకం (ఒకవేళ ఉంటే) నిర్వహించబడుతుంది. ఒకవేళ పైన పేర్కొన్న రుణగ్రహీత(లు), ఋణ ఒప్పందం ప్రకారం బ్యాంకుకు చెల్లించాల్సిన తన వ్యక్తిగత ఋణ ఖాతా లోని ఋణం మొత్తాన్ని వేలానికి ముందు చెల్లిస్తే, తదుపరి నోటీసు లేకుండా, సదరు ఋణానికి సంబంధించి తనఖా పెట్టిన ఆభరణాలు వేలం నుండి ఉపసంహరించబడతాయి. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా మరియు ఎటువంటి కారణం చూపకుండా వేలాన్ని వాయిదా వేయడం లేదా రద్దు చేయడం మరియు ఎటువంటి కారణం చూపకుండా ఏదైనా ఒక బిడ్డును కానీ లేదా అన్ని బిడ్లను కానీ రద్దు చేయడం లేదా తిరస్కరించడం వంటి సంపూర్ణ విచక్షణాధికారాలు బ్యాంకు అధీకృత అధికారి కలిగియున్నారని తెలియచేయడమైనది.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 16-05-2023

అధీకృత అధికారి
HDFC బ్యాంకు లిమిటెడ్

సంపాదకీయం

నిర్ణయాత్మక తీర్పు

కర్ణాటక విధాన సభ ఎన్నికల్లో ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు మించి కాంగ్రెస్ పార్టీ భారీ విజయం సాధించగా బిజెపికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. రాష్ట్రంలో 224 నియోజక వర్గాలకుగాను కాంగ్రెస్ 135 చోట్ల జయకేతనం ఎగురవేసింది. బిజెపి అతికష్టం మీద 66 సీట్లు దక్కించుకోగలిగింది. హంగ్ వస్తుందన్న ఊహాగానాలను కన్నడ ఓటర్లు పటాపంచలు చేసి సుస్థిర ప్రభుత్వ ఏర్పాటుకు ఓటేశారు. సంకీర్ణ ప్రభుత్వాల్లో కింగ్ మేకర్ అవుదామనుకున్న జెడిఎస్‌ను 19 సీట్లకు పరిమితం చేశారు. కాంగ్రెస్‌కు ఈ ఎన్నికల్లో 42.88 శాతం ఓట్లు రాగా బిజెపికి 36 శాతం ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ గత ఎన్నికల కంటే ఐదు శాతం ఓట్లు, 55 సీట్లు పెంచుకుంది. కాంగ్రెస్ ఈ ఘన విజయానికి బిజెపి అవినీతి, అసమర్థ పాలనే ప్రధాన కారణం. బెంగళూరు, కళావరి ప్రాంతాలు మినహా తతిమ్మా అన్ని రీజియన్లలో కాంగ్రెస్ అత్యధిక స్థానాలు కైవసం చేసుకోవడాన్నిబట్టి బిజెపి పాలనపై ప్రజాగ్రహం ప్రస్ఫుటిస్తుంది. ఎస్‌టి రిజర్వుడ్ స్థానాల్లో ఒక్కటీ బిజెపి గెలవలేదు. ఎస్‌సి కోటా స్థానాల్లో మెజార్టీ కాంగ్రెస్ గెలుపొందింది. నెగ్గిన ముస్లిం అభ్యర్థుల్లో అత్యధికులు కాంగ్రెస్ వారే. బిజెపి నుంచి ఒక్కరూ గెలవలేదు. దీన్నిబట్టి ఆయా వర్గాల ప్రజలు బిజెపిని ఏ విధంగా ఎండగట్టారో తెలుస్తుంది.

కర్ణాటకలో ఏనాడూ బిజెపి స్వంతంగా పూర్తి మెజార్టీతో గద్దెనెక్కలేదు. 2008లో జెడిఎస్‌ను కలుపుకుంది. 2018లో నాటి గవర్నర్‌ను పావుగా చేసుకొని కొన్నాళ్లయినా కుర్చీలో కూర్చుంది. తదుపరి కాంగ్రెస్, జెడిఎస్ సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడింది. ఏడాది తిరక్కముందే కాంగ్రెస్, జెడిఎస్‌ల నుంచి 16 మంది ఎంఎల్‌ఎలను సామ దాన భేద దండోపాయాలతో తన వైపు ఆకర్షింపజేసుకొని కాంగ్రెస్-జెడిఎస్ సర్కారును కూల్చేసింది. కాగా ఫిరాయించిన వారిలో ఎనిమిది మంది ఈ ఎన్నికల్లో ఘోర పరాజయం పాలయ్యారు. ఆరుగురే గెలిచారు. ఇద్దరు పోటీ చేయలేదు. ఫిరాయింపుదారులకు కన్నడ ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పి ప్రజాస్వామ్య విలువలు కాపాడారు. కర్ణాటకలో బిజెపి వచ్చింది మొదలు మతపరమైన ఏదో ఒక వివాదం రేపి మెజార్టీ హిందూ ప్రజల ఓట్లను సమీకరించేందుకు ప్రయత్నించింది. హలాల్, హిజాబ్, అజాన్, టిప్పు సుల్తాన్, ముస్లిం రిజర్వేషన్ల రద్దు, గోవధ నిషేధం, జై హనుమాన్, బజరంగ్‌దళ్ స్వైరవిహారం... కొన్ని మాత్రమే. కోర్టు విచారణలో ఉన్న ముస్లిం రిజర్వేషన్ల రద్దుపై అమిత్‌షా చేసిన వ్యాఖ్యలపై సాక్షాత్తు సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిందంటే బిజెపి ఎంతగా బరితెగించిందో అర్థమవుతుంది. ఎన్నికల మేనిఫెస్టోలో ఉమ్మడి పౌరస్మృతి వంటి వివాదాస్పద హామీలిచ్చింది. పాలనా వైఫల్యాలు, ధరల వంటి ప్రజల దైనందిన సమస్యల ముందు బిజెపి విభజన వాద కుట్రలు పని చేయలేదు. స్థానిక నందిని సహకార పాల డెయిరీని గుజరాత్‌కు చెందిన అమూల్‌లో విలీనం చేస్తామన్న బిజెపి కార్పొరేట్ జాతీయవాద ఎత్తుగడలను కర్ణాటక ప్రజలు ఓటు అనే ఆయుధంతో తిప్పికొట్టారు. డబుల్ ఇంజన్ ప్రచారాన్ని తిరస్కరించారు.

బిజెపిని ఓడించి కన్నడిగులు నిర్ణయాత్మక తీర్పు చెప్పారు. కేంద్ర అధికారాన్ని అడ్డంపెట్టుకొని అంగ, అర్థ బలాలతో, విద్వేష రాజకీయాలతో గెలవాలన్న బిజెపి ఎత్తులను ఓటర్లు తుత్తునియలు చేశారు. దక్షిణ భారతంలో అధికారాన్ని విస్తరించాలని కలలు కంటున్న బిజెపి ఈ ఎన్నికల్లో ఉన్న ఒక్క కర్ణాటక నుంచి ఔట్ అయింది. కర్ణాటక తీర్పు ప్రజాస్వామ్యం, లౌకికవాదం, రాజ్యాంగ పరిరక్షణల ప్రజల ఆకాంక్ష. బహుళత్వానికి ప్రతీక. ఈ ఏడాది చివరిలో రాజస్థాన్, మధ్యప్రదేశ్, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, మిజోరం ఎన్నికలున్నాయి. వచ్చే ఏడాది సార్వత్రిక ఎన్నికలతోపాటే ఆంధ్రప్రదేశ్ సహా మరో నాలుగు రాష్ట్రాలకు ఎన్నికలు జరుగుతాయి. బిజెపిని ఓడించేందుకు ఎక్కడికక్కడ లౌకిక, ప్రజాస్వామిక శక్తుల ఐక్యతపై కర్ణాటక తీర్పు విశ్వాసం పెంచుతుంది. జనాకర్షకునిగా బిజెపి చెప్పుకునే మోడీ, అపర వ్యూహకర్త అమిత్‌షా ఇద్దరూ కాలికి బలపం కట్టుకొని తిరిగినా కర్ణాటకలో బిజెపిని గట్టెక్కించలేక చతికిలపడ్డారు. వారేమీ అజేయులు కాదు. గట్టి ప్రత్యామ్నాయం ఉన్న చోట బిజెపి 'అపర చాణక్యం' చెల్లదని కర్ణాటక నిరూపించింది.

మహనీయుల మాట

పుస్తకాలు ఎంత ముఖ్యమో, అంతకంటే పది రెట్లు మనిషి జీవితానుభవం ద్వారా నేర్చుకోగలుగుతాడు. విద్య పుస్తకాల వరకే పరిమితం కాక, నిత్య జీవితంతో సంబంధం కలిగి వుండాలి. అది జీవితాంతం విద్య కావాలి.

- గ్రుండ్ విగ్,
ఫోక్ హైస్కూల్ రూపకర్త

ప్రజాస్వరం

ప్రజాభిప్రాయం-సామ్రాజ్యవాదం

ప్రస్తుతం రష్యా పట్ల దూకుడుగా వ్యవహరించడంతో అమెరికన్ సామ్రాజ్యవాద ఆధిపత్యమే ప్రమాదంలో పడుతోంది. ప్రపంచం మొత్తాన్ని తన పెత్తనం కిందకు తెచ్చుకోవాలనే దాని దురాశే ఇందుకు కారణం. అమెరికా ఆధిపత్యం దెబ్బ తింటోంది గనుక సామ్రాజ్యవాదానికి అసలు ఆ దురాశే లేదనుకోవడం, దాని ప్రమాదాన్ని గుర్తించకపోవడం వలన నష్టం జరుగుతుంది. ఈ విషయాన్ని మూడో ప్రపంచ దేశాల ప్రజలు సరిగ్గానే గుర్తించారు.

ప్రభాత్ పట్నాయక్

కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయానికి చెందిన ఒకానొక సంస్థ ప్రపంచ ప్రజాభిప్రాయాన్ని సర్వే చేసి విడుదల చేసిన నివేదికలో వెల్లడైన విషయాలను 'న్యూయార్క్ టైమ్స్' న్యూస్ సర్వీస్ ప్రచురించింది. "అభివృద్ధి చెందిన ప్రజాస్వామ్య వ్యవస్థలు ఉండే" తూర్పు ఆసియా, యూరప్ దేశాలతోబాటు అమెరికాలో ప్రజల సెంటిమెంటు ఉక్రెయిన్ యుద్ధం విషయంలో రష్యా, చైనాలకు వ్యతిరేకంగాను, అమెరికాకు అనుకూలంగాను అంతకంతకూ బలపడుతున్నట్టు సదరు సర్వేలో వెల్లడైంది. అదే సమయంలో తక్కిన దేశాలలో ప్రజాభిప్రాయం దీనికి పూర్తి విరుద్ధంగా ఉన్నట్టు ఆ సర్వే వెల్లడించింది.

ఉక్రెయిన్ యుద్ధానికి ముందు ఒక దశాబ్దం నుంచీ యూరప్, ఆసియా, ఆఫ్రికా ఖండాలలోని అనేక దేశాలలో ప్రజాభిప్రాయం రష్యాకు అనుకూలంగా మారుతూ వచ్చింది. అదే సమయంలో పశ్చిమ (సామ్రాజ్యవాద) దేశాలలో మరింత వ్యతిరేకంగా ఉంటూ వచ్చింది. ఉక్రెయిన్ యుద్ధం వలన ప్రజాభిప్రాయంలో కొత్తగా కలిగిన మార్పు ప్రత్యేకంగా ఏదీ లేదు. చైనా పట్ల ప్రజాభిప్రాయం విషయంలో కూడా ఇదే పరిస్థితి ఉంది.

ఇలా ప్రపంచంలోని రెండు భాగాలలోని ప్రజల సానుభూతి చెరోవైపూ ఎందుకు చీలిపోయి వుందనే దానికి చెప్తున్న కారణం మాత్రం చాలా పేలవంగా ఉంది. సంపన్న పశ్చిమ దేశాల్లోని అభివృద్ధి చెందిన సమాజాలలో 'ప్రజాతంత్ర, ఉదారవాద భావాలు' కలిగివున్న పాలన ఉందని, మూడో ప్రపంచ దేశాలు 'ప్రజలను అణచివేసే నియంతృత్వ ప్రభుత్వాల' పాలనలో ఉన్నాయని, ఈ రెండు తరహాల ప్రభుత్వాల దృక్పథాలలోనే పూర్తి తేడా ఉందని ఆ నివేదిక పేర్కొంది. అంతేగాక, అవి పాటించే 'మౌలిక విలువలలోనే' పూర్తి తేడా ఉందని చెప్పింది. మూడో ప్రపంచ దేశాల ప్రజలు ప్రజాస్వామ్యం, పౌరహక్కులు, లౌకిక విధానం తదితర విలువల ప్రాధాన్యతను గుర్తించలేరని, అందుచేతనే వారంతా రష్యా, చైనా లను బలపరుస్తున్నారని ఆ నివేదిక తెలిపింది.

ఈ నిర్ధారణను ప్రాతిపదికగా చేసుకుంటే టర్కీ, ఇండియా వంటి "ఔదార్యం లోపించిన" దేశాలను దూరంగా పెట్టే బదులు, వాటిని తనవైపు ఆకట్టుకునే విధంగా అమెరికా విదేశాంగ విధానం ఉండాలని ఆ నివేదిక సూచించింది. ఈ సూచన సారాంశం బట్టి టర్కీ, ఇండియా వంటి దేశాలలోని ప్రభుత్వాలు పశ్చిమ దేశాల విలువలకు భిన్నమైన విలువలను అనుసరిస్తాయని, అంతేగాక, ఆ ప్రభుత్వాలు తమ తమ దేశాల ప్రజానీకపు మనోభావాలకు అనుగుణంగా నడుస్తాయని అనుకోవాల్సి వుంటుంది.

అయితే, ఈ దేశాల ప్రభుత్వాలను అమెరికా ఏనాడూ దూరంగా ఉంచినది లేదు. అంతేకాదు, ఈ మూడో ప్రపంచ దేశాలలోని ప్రజలు తమ మనోభావాలను ప్రతిబింబించే ప్రభుత్వాలను ఎప్పుడైనా ఎన్నుకుంటే, ఆ ప్రభుత్వాలను కూలదోయడానికి అమెరికా ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ప్రతీసారీ ప్రయత్నిస్తూనే వచ్చింది. మనకు వెంటనే గుర్తుకొచ్చే కొన్ని సందర్భాలు-గ్వాటెమాలా (అర్బెంజ్ ప్రభుత్వం), ఇరాన్ (మొస్సాద్ ప్రభుత్వం) ఇండోనేషియా (సుకర్నో), చిలీ (అలెండీ), బ్రెజిల్ (గౌలార్ట్), కాంగో (లుముంబా), బుర్కినా ఫాసో (సంకరా). అంతేకాదు, తమ తమ దేశాలలో జాతీయ విముక్తి పోరాటాలకు నాయకత్వం వహిస్తున్న ప్రజాదరణ కలిగిన నాయకులను హత్యగావించడానికి కుట్రలు పన్నిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఎడ్వర్డో మాండ్లేన్, అమిల్కర్ కాబ్రాల్ వంటి నేతలు ఆ విధంగానే హత్యలకు గురయ్యారు.

ఈ వాస్తవాలతో సంబంధం లేని విశ్లేషణను ఆ సర్వే నివేదిక ప్రకటించింది. మూడవ ప్రపంచ దేశాల ప్రజానీకానికి పశ్చిమ దేశాల ప్రభుత్వాల పట్ల వ్యతిరేకత ఉండడానికి కారణం ఏమిటన్న ప్రశ్నను ఈ విశ్లేషణ పూర్తిగా విస్మరించింది. ఉక్రెయిన్ యుద్ధం విషయంతో సహా మొత్తంగానే పశ్చిమ దేశాల ప్రభుత్వాల పట్ల మూడవ ప్రపంచ దేశాల ప్రజలలో వ్యతిరేకత ఉండడానికి కారణం ఆ దేశాల ప్రజలు పశ్చిమ దేశాల సామ్రాజ్యవాద దోపిడీకి ప్రత్యక్షంగా గురౌతూ వుండడమే. ఆ అనుభవాలే వారిలో ఆ వ్యతిరేకతకు కారణమయ్యాయి. ఆ కారణంగానే ఆ దేశాలలోని ప్రభుత్వాలు సైతం, అవెంత నియంతృత్వ లక్షణాలతో ఉన్నప్పటికీ, అవి అమెరికాకు ఎంత సానుకూలమైన వైఖరిని తీసుకుంటున్నప్పటికీ, ఉక్రెయిన్ యుద్ధం విషయంలో రష్యా పట్ల సానుభూతి ప్రకటించవలసి వస్తోంది.

అదే పశ్చిమ సామ్రాజ్యవాద దేశాలలోనైతే, కార్పొరేట్‌ల పెత్తనంలో నడిచే మీడియా నిరంతరం సాగించే ప్రచార హోరు కారణంగా అక్కడి ప్రజానీకం సామ్రాజ్యవాదం తీసుకున్న వైఖరిని సమర్థించే విధంగా ప్రభావితం చేయబడుతున్నారు.

కాని ఆ ప్రజల వాస్తవ జీవితానుభవాల కారణంగా వారి అభిప్రాయాలు కూడా మారుతున్నాయి. ద్రవ్యోల్బణం విపరీతంగా పెరిగిపోయిన కారణంగా జీవన ప్రమాణాలు దిగజారిపోయి నానా యాతనలూ పడుతున్న యూరోపియన్ కార్మికవర్గం ఆ ద్రవ్యోల్బణానికి కారణం ఉక్రెయిన్ యుద్ధమే అంటూ విమర్శిస్తున్నారు. ఆ యుద్ధం ఇంతకాలం పాటు సుదీర్ఘంగా కొనసాగడానికి కారణం తమ ప్రభుత్వాలు అనుసరించిన వైఖరే కారణమంటూ నిందిస్తున్నారు.

అయితే, ఇక్కడ ముఖ్యంగా గమనించవలసిన విషయం ఒకటుంది. పశ్చిమ దేశాల్లోని రాజకీయ పార్టీలు దాదాపు అన్నీ గుండుగుత్తగా అమెరికన్ ప్రభుత్వ వైఖరిని సమర్థిస్తున్నాయి. రష్యా నుండి జర్మనీకి భవిష్యత్తులో సహజ వాయువు సరఫరా జరగకుండా ఉండేందుకు ఆ ఇరు దేశాలనూ కలిపే నార్డ్ స్ట్రీమ్ గ్యాస్ పైప్‌లైన్ ను పేల్చివేయడం వెనుక అమెరికన్ ప్రభుత్వ కుట్ర ఉంది. ఈ వాస్తవాన్ని అమెరికన్ సెనేటర్ సైమొర్ హెర్ష్ స్వయంగా బైట పెట్టాడు. కాని అది ఏవిధమైన కలకలానికీ దారి తీయనేలేదు. ఆ వార్తను అమెరికన్ మీడియాలోనే గాక యూరోపియన్ మీడియాలో సైతం పొక్కనివ్వకుండా తొక్కిపెట్టారు. అక్కడి రాజకీయ పార్టీల వైఖరికి ఈ ఉదంతం ఒక మచ్చుతునక.

తాము శ్రామికవర్గ ప్రజానీకపు ప్రతినిధులుగా వ్యవహరిస్తామని చెప్పుకునే పార్టీలు, ఆ కార్మిక వర్గపు మద్దతును గణనీయంగా పొందగలుగుతున్న పార్టీలు సైతం ప్రజల ప్రయోజనాలను ఈ విధంగా పూర్తిగా విస్మరించి వ్యవహరించడం మొదటి ప్రపంచ యుద్ధం ప్రారంభపు కాలాన్ని గుర్తుకు తెస్తోంది. రెండవ ఇంటర్నేషనల్ లోని పార్టీలు (సోషల్ డెమాక్రటిక్ పార్టీలు) తమ తమ దేశాలలోని బూర్జువావర్గం చేస్తున్న యుద్ధ ప్రయత్నాలను పూర్తిగా సమర్థించాయి. 1914లో యుద్ధం ఖర్చుల నిమిత్తం రుణాలను పొందడానికి సంబంధించిన నిర్ణయంపై ఓటింగ్ జరుగుతున్నప్పుడు అప్పటికి చాలా బలంగా ఉండిన జర్మన్ సోషల్ డెమాక్రటిక్ పార్టీ (ఆ పార్టీకి ఏకంగా 86 దినపత్రికలు ఉండేవి) ఆ బిల్లును బలపరిచింది. ఒకే ఒక్క సభ్యుడు కార్ల్ లీబ్కెనెక్ట్ మాత్రమే ఆ పార్టీ నుండి బిల్లును వ్యతిరేకించి ఓటు చేశాడు. అతడే ఆ తర్వాత కాలంలో జర్మన్ కమ్యూనిస్ట్ పార్టీని స్థాపించాడు. అనంతరకాలంలో రోజా లక్సెంబర్గ్ తోబాటు అమరుడయ్యాడు.

ప్రస్తుతం రష్యాకు వ్యతిరేకంగా జర్మన్ ప్రభుత్వం ఉక్రెయిన్ కు అందిస్తున్న మద్దతును బలపరుస్తున్నది కేవలం సోషల్ డెమాక్రాట్లే కాదు, రాడికల్ వామపక్షపార్టీలుగా పరిగణించబడే యూరోపియన్ లెఫ్ట్ పార్టీలు కూడా చాలానే ఉన్నాయి. ఈ యుద్ధం రష్యన్ సామ్రాజ్యవాదపు దుందుడుకు వైఖరి ఫలితంగా వచ్చిందని, అందుకే రష్యాకు వ్యతిరేకంగా ఉక్రెయిన్ కు మద్దతునివ్వడమే సరైనదని వాళ్ళు వాదిస్తున్నారు. ఈ యుద్ధం అమెరికన్ సామ్రాజ్యవాద ఆధిపత్యం విస్తరింపజేయడం కోసం మొదలైందనే విషయాన్ని వాళ్ళు విస్మరిస్తున్నారు.

నిజానికి ఈ యుద్ధానికి పూర్వరంగం అమెరికన్ పెత్తందారీ వర్గం పన్నిన కుట్రలు. ఉక్రెయిన్‌లో ప్రజలెన్నుకున్న దేశాధ్యక్షుడు విక్టర్ యానుకోవిచ్ ని 2014లో ఆ కుట్రలతోనే పదవీచ్యుతుడిని చేశారు. ఆ తర్వాత తూర్పు ఉక్రెయిన్ లో రష్యన్ భాషను మాట్లాడే ప్రజలు మెజారిటీగా ఉన్న ప్రాంతంలో వారిని అణచివేయడానికి పూనుకున్న నేపథ్యంలో ఘర్షణలు తలెత్తాయి. ఆ తర్వాత మిన్స్క్‌లో రష్యాకు ఉక్రెయిన్‌కు మధ్య కుదిరిన ఒప్పందం గనుక అమలులోకి వచ్చి వుంటే ఈ యుద్ధమే జరిగివుండేది కాదు. ఆ ఒప్పందానికి అప్పుడు రష్యా కట్టుబడి వున్నప్పటికీ, దానిని అమలుకానివ్వకుండా చెడగొట్టింది బ్రిటిష్, అమెరికన్ ప్రభుత్వాలే. ఆ మిన్స్క్ ఒప్పందం చేసుకున్నది దానిని అమలు చేయడానికి కాదని, రష్యాతో యుద్ధం చేయడానికి తగిన సన్నాహాలు చేసుకోవడానికి ఉక్రెయిన్ కు కావలసిన వ్యవధిని తీసుకోవడం కోసమే ఆ ఒప్పందం చేసుకోవడం జరిగిందని, ఎంజెలా మెర్కెల్ (అప్పట్లో జర్మనీ అధ్యక్షురాలు) బహిరంగంగానే ఒప్పుకున్నారు (ఆ తర్వాత ఆ ప్రకటన అమెరికన్ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టిందని గ్రహించి, తన ప్రకటనను వెనక్కి తీసుకున్నారు). మిన్స్క్ ఒప్పందాన్ని ఆమోదించి అమలు చేయడానికి రష్యా అంగీకరించడం సామ్రాజ్యవాద స్వభావం ఔతుందా ?

రష్యా ఉక్రెయిన్ ను ఆక్రమించింది గనుక రష్యా సామ్రాజ్యవాద దేశమే అంటున్నారు. ఆ విధంగా ఆక్రమించడాన్ని ఎవరూ బలపరచనవసరం లేదు కాని, దాని వెనుక పూర్వరంగంలో జరిగిన ఘటనలతో నిమిత్తం లేకుండా ఆ ఒక్కదానినే విడిగా చూడడం సరైనది కాదు. మొత్తం సంఘటనల పరస్పర సంబంధాన్ని చూడవలసిన ఆవశ్యకతను 1915లో లెనిన్ ఈ విధంగా వివరించాడు: 'సోషలిస్టుల ఎత్తుగడలను నిర్ణయించడంలో మిలిటరీపరంగా మొదటి దెబ్బ ఎవరు కొట్టారన్నది, తొలుతగా యుద్ధాన్ని ఎవరు ప్రకటించారన్నది అప్రస్తుతం అవుతుంది." అని మొదటి ప్రపంచ యుద్ధం సందర్భంగా ఆమోదించిన తీర్మానంలో పేర్కొన్నారు. ఇప్పుడు పశ్చిమ దేశాల సామ్రాజ్యవాదులు తూర్పు వైపుగా తమ విస్తరణను కొనసాగించాలనుకున్న సందర్భంలో ఉన్నాం.

ఆ విధంగా వాళ్ళు తూర్పు వైపు విస్తరించాలనుకుంటే అందుకు రష్యా ఎందుకు భయపడాలి? అని ఎవరైనా అడగవచ్చు. ఆ విధంగా విస్తరించడం వెనుక దురుద్దేశం ఉన్నట్టు ఎందుకు అనుకోవాలి? సామ్రాజ్యవాదం ఇతర దేశాలను తన పెత్తనం కిందకు తెచ్చుకోవాలంటే ముందు పెద్ద పెద్ద దేశాలను చిన్న చిన్న ముక్కలుగా బద్దలుచేస్తుంది. ఇదే వైఖరి యుగోస్లావియా విషయంలో మనం చూశాం. ఇప్పుడు రష్యా విషయంలో కూడా అదే వర్తిస్తుంది. రష్యా దగ్గర చాలా విలువైన ఖనిజ సంపద నిక్షేపాలు- ముఖ్యంగా చమురు, సహజవాయువు-ఉండడం వలన వాటిని కొల్లగొట్టుకు పోవాలంటే రష్యాను ముక్కచెక్కలు చేయడం సామ్రాజ్యవాదులకు మరింత అవసరం అవుతుంది. ఒకసారి రష్యాను ముక్కలు చేయగలిగితే, ఆ తర్వాత మధ్య ఆసియాలోని రిపబ్లిక్ లపై పట్టు చిక్కించుకోవడం మరింత తేలికౌతుంది. ఆ దేశాలలో కూడా ఖనిజ నిక్షేపాల సంపద చాలా ఉంది. ఆ తర్వాత వాళ్ళ దృష్టి చైనాను ముక్కలు చేయడం మీద ఉంటుంది. అందుచేత మన దేశానికి తన సమగ్రతను కాపాడుకోవాలంటే సామ్రాజ్యవాదం విషయంలో స్పష్టమైన వైఖరి ఉండడం అవసరం.

అయితే ప్రస్తుతం రష్యా పట్ల దూకుడుగా వ్యవహరించడంతో అమెరికన్ సామ్రాజ్యవాద ఆధిపత్యమే ప్రమాదంలో పడుతోంది. ప్రపంచం మొత్తాన్ని తన పెత్తనం కిందకు తెచ్చుకోవాలనే దాని దురాశే ఇందుకు కారణం. అమెరికా ఆధిపత్యం దెబ్బ తింటోంది గనుక సామ్రాజ్యవాదానికి అసలు ఆ దురాశే లేదనుకోవడం, దాని ప్రమాదాన్ని గుర్తించకపోవడం వలన నష్టం జరుగుతుంది. ఈ విషయాన్ని మూడో ప్రపంచ దేశాల ప్రజలు సరిగ్గానే గుర్తించారు. అందుకే రష్యాకు అంత ఎక్కువ మద్దతు భిస్తోంది.

(స్వేచ్ఛానుసరణ)

సమస్య

పరిశ్రమల ప్రమాదాలకు అంతమెప్పుడు?

ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో పరిశ్రమాధిపతులకు ప్రభుత్వాలు పలు మినహాయింపులు, రాయితీలు ఇచ్చాయి. దాంతో పరిశ్రమలను ఎప్పటికప్పుడు తనిఖీ చేసి, లోపాలను గుర్తించి, వాటిని సరిచేయించే సమున్నత ప్రభుత్వ పర్యవేక్షణ వ్యవస్థ నిర్వీర్యమైంది. అందుకే పరిశ్రమల్లో ప్రమాదాలు పెరుగుతున్నాయి. కార్మిక భద్రత, ప్రమాణాలు పాటించడానికి, ప్రమాద సమయంలో కార్మికులు చనిపోకుండా బయటపడే పరికరాలు సరఫరా చేయడానికి యాజమాన్యాలు ముందుకు రావడంలేదు. చట్టపరంగా పరిశ్రమల్లో కార్మికుల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాల్సిన యాజమాన్యాలు, వాటిని ఖర్చుగా చూస్తున్నాయి. తమ లాభాల శాతం తగ్గిపోతున్నట్లుగా భావిస్తున్నాయి.

జి. కోటేశ్వరరావు

పరిశ్రమకు విస్తృతార్థం వుంది. ఓ పరిశ్రమ ఉత్పత్తి ప్రక్రియ మానవుని శ్రమపై ఆధారపడినట్లే, ఓ పరిశ్రమ ఏర్పాటులో మానవుని త్యాగాలు ఎన్నో వున్నాయి. ఎంతోమంది రైతులు తమ జీవనాధారమైన వ్యవసాయ భూములను కోల్పోతారు. కొన్నేళ్ల నుంచి కలిసిమెలిసి బతికే మనుషులు నిర్వాసితులై చెల్లాచెదురవుతారు. వ్యవసాయాధారిత చేతివృత్తుల కుటుంబాల జీవనోపాధి దెబ్బ తింటోంది. ఎన్నో కుటుంబాలు, ఎంతో మంది జీవితాలు శిథిలమైతే తప్ప, నష్టాన్ని చవిచూస్తే తప్ప పారిశ్రామిక ప్రగతికి పునాదులు పడవు. పారిశ్రామికోత్పత్తి ప్రక్రియ జరగడానికి ముందు, తరువాత మనిషి త్యాగం, శ్రమ వుందన్న విషయం పెట్టుబడిదారీ వ్యవస్థ ఉద్దేశపూర్వకంగా విస్మరిస్తోంది. లాభం కోసం అమానవీయ అంశాలను ముందుకు తెచ్చి మానవీయ విలువలను, శ్రమను, మనిషి ప్రాణాలను అప్రధానమైనవిగా భావిస్తోంది. ఈ చులకన, హేయమైన భావనలో నుంచి మనిషిని మనిషిగా చూడ్డం, గౌరవించడం, ప్రేమించడం అనే నైతికత నశించి... తానెదగడానికి, లాభాలు పోగేసుకోవడానికి ఎంతటి నీచానికైనా దిగజారుతున్న పరిస్థితులను తరచూ చూస్తున్నాం. చట్టపరమైన ఉల్లంఘనలు, యాజమాన్య నిర్లక్ష్యమే పరిశ్రమల్లో ప్రమాదాలు జరిగి కార్మికుల ప్రాణాలు పోవడానికి, గాయాలపాలు కావడానికి దారితీస్తున్నదన్న వాస్తవాన్ని అర్థంచేసుకోవాలి.

పారిశ్రామికాభివృద్ధి పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిశ్రమాధి పతులకు కల్పిస్తున్న వెసులుబాట్లు ప్రమాదాలు పెరగడానికి ఒక హేతువుగా మారాయి. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో పరిశ్రమాధిపతులకు ప్రభుత్వాలు పలు మినహాయింపులు, రాయితీలు ఇచ్చాయి. దాంతో పరిశ్రమలను ఎప్పటికప్పుడు తనిఖీ చేసి, లోపాలను గుర్తించి, వాటిని సరిచేయించే సమున్నత ప్రభుత్వ పర్యవేక్షణ వ్యవస్థ నిర్వీర్యమైంది. అందుకే పరిశ్రమల్లో ప్రమాదాలు పెరుగుతున్నాయి. కార్మిక భద్రత, ప్రమాణాలు పాటించడానికి, ప్రమాద సమయంలో కార్మికులు చనిపోకుండా బయటపడే పరికరాలు సరఫరా చేయడానికి యాజమాన్యాలు ముందుకు రావడంలేదు. చట్టపరంగా పరిశ్రమల్లో కార్మికుల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాల్సిన యాజమాన్యాలు, వాటిని ఖర్చుగా చూస్తున్నాయి. తమ లాభాల శాతం తగ్గిపోతున్నట్లుగా భావిస్తున్నాయి. తమ లాభాలకు మూలం కార్మికుల శ్రమన్న వాస్తవాన్ని గ్రహించ నిరాకరిస్తున్నాయి.

పరిశ్రమల్లో భద్రత ప్రమాణాలు పాటించకపోవడంతో ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో ఐదేళ్లలో జరిగిన 119 ప్రమాదాల్లో 120 మంది కార్మికులు చనిపోయారు. 68 మంది గాయపడ్డారు. గతేడాది 24 కంపెనీల్లో జరిగిన ప్రమాదాల్లో 20 మంది మృతి చెందారు. 18 మంది వికలాంగులయ్యారు. పరిశ్రమల్లో జరిగిన ప్రమాదాల తీవ్రతకు ఇవి అద్దం పడుతున్నాయి. ప్రమాదాలు జరిగినప్పుడు మృతిచెందిన కార్మిక కుటుంబాలకు పరిహారం చెల్లించే ఒక పద్ధతిని యాజమాన్యాలు అనుసరిస్తున్నాయి గానీ పరిశ్రమల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడంలేదు. ఖర్చు చేయడానికి ఇష్టపడ్డంలేదు. పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికుల ప్రాణాలకు యాజమాన్యాలు విలువ ఇవ్వడంలేదు.

విశాఖనగరంలో 2020 మే 7న ఎల్.జి పాలిమర్స్‌లో జరిగిన ప్రమాదంలో 15 మంది మరణించారు. దక్షిణ కొరియాకు చెందిన బహుళజాతి సంస్థ ఎల్.జి పాలిమర్స్ యాజమాన్యం నుంచి మృతుల కుటుంబానికి కోటి రూపాయల చొప్పున ఎక్స్‌గ్రేషియో ఇప్పించింది. ఎంత డబ్బు ఇచ్చినా పోయిన ప్రాణాలు తిరిగిరావు. ప్రాణాలు కోల్పోయిన కుటుంబాల బాధలు తీరవు. కుటుంబాలకు పెద్దదిక్కుగా వున్న వారు, విద్యార్థులు, ప్రమాదం నుంచి తప్పించుకోలేక ఊపిరాడక చనిపోయిన వృద్ధులు ఇలా వివిధ వయస్సుల వారు చనిపోయారు. ఈ మరణాలకు, అనేక మంది అస్వస్థతకు గురై ఆస్పత్రులపాలై ఆరోగ్యాలు కోల్పోవడానికి కారణమైన యాజమాన్యంపై చర్యల్లేవు. మనిషి తలకు విలువ కట్టే ఈ వ్యవస్థలో బహుశా ఇంతకంటే మెరుగైన, ప్రగతిదాయక ఆలోచనలు పరిశ్రమాధిపతుల బుర్రల్లో మొలకెత్తుతాయని ఆశించలేము. పరిశ్రమ అనగానే డబ్బులు పోగు చేసుకొనే యంత్రాంగంగా యాజమాన్యం భావించినంత కాలం మనిషి శ్రమకు, ప్రాణాలకు విలువ వుండదు. ప్రమాదాలు ఎల్.జి పాలిమర్స్, పరవాడ ఫార్మా కంపెనీల్లోనూ, అచ్యుతాపురం సెజ్ లోని పరిశ్రమలకే పరిమితం కాలేదు. రాష్ట్రంలోని రసాయన, మందుల పరిశ్రమల్లోనూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. మరణాలు సంభవిస్తున్నాయి. హెచ్‌పిసిఎల్‌లో జరిగిన ప్రమాదంలో 12 మంది, స్టీల్‌ప్లాంట్ లోని ఎస్‌ఎంఎస్2 లోని ఆక్సిజన్ ప్లాంట్‌లో జరిగిన ప్రమాదంలో 12 మంది చనిపోయారు. ప్రమాదం ఏ పరిశ్రమలో ఎప్పుడు జరిగినా కార్మికులు చనిపోతూనే వున్నారు. ఈ చావులకు కారణం యాజమాన్యాల నిర్లక్ష్యమేనని ప్రమాదనంతరం జరిగిన నివేదికల్లో బట్టబయలవుతున్నాయి. పరిశ్రమలో భద్రత, కార్మికులకు రక్షణ పరికరాలు ఇవ్వడంలో చూపుతున్న అలసత్వాన్ని నివేదికలు ఎత్తిచూపుతున్నాయి. అయినా పరిశ్రమాధిపతుల వైఖరిలో మార్పు రావడంలేదు. భద్రతను పట్టించుకోవడంలేదు. పైగా ప్రమాదాలు జరిగినప్పుడు కార్మికులపై నెపం నెట్టి తప్పించుకొనే ప్రయత్నాలు యాజమాన్యాలు చేస్తున్నాయి.

తన నిర్లక్ష్యం వల్ల జరిగిన ప్రమాదానికి కార్మికులు చనిపోయారన్న అసలు విషయాన్ని దాచిపెట్టి, చనిపోయిన కార్మిక కుటుంబానికి ఎక్స్‌గ్రేషియో చెల్లించడాన్ని గొప్ప ఉదారతగా యాజమాన్యాలు ప్రచారం చేసుకుంటున్నాయి. నాణ్యమైన రియాక్టర్లు ఏర్పాటు చేయడంలేదు. ప్రమాదం జరిగినప్పుడు కార్మికులు ప్రమాద స్థలం నుంచి తప్పించుకొని పారిపోయి ప్రాణాలు కాపాడుకొనేందుకు అనువైన వాతావరణాన్ని పని ప్రదేశంలో యాజమాన్యాలు కల్పించడంలేదు. పరిశ్రమలో ప్రమాదం ముందుగానే గుర్తించి హెచ్చరించే ఆధునిక అలారం వ్యవస్థ లేదు. ఫైర్ సిస్టమ్ సరిగా లేదు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగకుండా పటిష్టమైన నియంత్రణ వ్యవస్థ లేదు. పరిశ్రమల్లో అంతర్గత ప్రమాదాలకు ఇవి కారణమౌతుండగా, పర్యావరణ సమస్యలతో పరిసర ప్రాంత ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు.

పరిశ్రమలు ఏర్పాటు చేసే వరకు సమీప ప్రాంత ప్రజలను సొంత మనుషుల్లా చూసుకుంటామని చెప్పిన యాజమాన్యాలు, హామీ ఇచ్చిన ప్రభుత్వాలు తరువాత ఆ ప్రజల బాధలు వినడంలేదు. పరవాడ ఫార్మా సిటీకి ఆనుకొనివున్న తాడిని తరలిస్తామని ఎన్నికల హామీ ఇవ్వడం తప్ప తరలించి వారి బాగోగులను పట్టించుకోవడంలేదు. కంపెనీల వల్ల కలుషితమైన భూగర్భ జలాలను తాగలేక...పరవాడ, లంకెలపాలెం నుంచి వాటర్ క్యాన్లు కొనుక్కోవాల్సిన దుస్థితి తాడి వాసులకు ఏర్పడింది. రసాయన, ఔషధ పరిశ్రమ వున్న ప్రతీ చోటా ప్రజలు వ్యాధుల బారినపడుతున్నారు. పరిశ్రమలను ప్రోత్సహించే పేరిట మానవ, పర్యావరణ విధ్వంసాన్ని ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయి. తనకు కంపెనీలో జరుగుతున్న అన్యాయంపై ప్రశ్నించే హక్కు లేకుండా చేస్తున్న యాజమాన్యాన్ని ప్రభుత్వం ప్రోత్సహించడంతో కనీస వేతనాలు అమలు కావడంలేదు. వారి భద్రతను పట్టించుకోవడంలేదు. ప్రమాదాలు జరిగినప్పుడు బర్నింగ్‌వార్డు సహా అత్యవసర వైద్య సేవలు అందించేలా పారిశ్రామిక ప్రాంతంలో సూపర్ స్పెషాల్టీ ఆస్పత్రి నిర్మించాలి. కార్మికుల ప్రాణాలు కాపాడే చర్యలు చేపట్టాలి.

గతేడాది అచ్యుతాపురం సెజ్ లోని బ్రాండిక్స్ అపెరల్ సిటీ లోని సీడ్స్ వస్త్ర పరిశ్రమలో రెండు నెలల వ్యవధిలో రెండుసార్లు విష వాయువులు లీకయిన ఘటనలో వందలాది మంది మహిళా కార్మికులు ఆస్పత్రుల పాలయ్యారు. పత్రికల్లో వచ్చిన వార్తలను సుమోటోగా తీసుకున్న నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్‌జిటి)...ఆస్పత్రుల్లో చికిత్స పొందిన కార్మికునికి లక్ష రూపాయల చొప్పున పరిహారం చెల్లించాలని, పర్యావరణ పరిరక్షణకు రూ.10కోట్లు కాలుష్య నియంత్రణ మండలి ఖాతాలో జమ చేయాలని ఇచ్చిన తీర్పును యాజమాన్యం పట్టించుకోని పరిస్థితి వుంది. కోర్టు తీర్పులు అమలు చేయాల్సిన ప్రభుత్వ యంత్రాంగం చేతులు కట్టుకొని యాజమాన్యం వద్ద నిలబడేలా ప్రభుత్వ విధాన నిర్ణయాలున్నాయి. పరిశ్రమల్లో కార్మికుల భద్రత, సమీప ప్రజల ఆరోగ్య బాధ్యత యాజమాన్యాలు తీసుకొనేలా కార్మికులు, ప్రజలు ఐక్యంగా పోరాడాలి. నిర్వాసిత కుటుంబ సభ్యుల విద్యార్హత ఆధారంగా ఉపాధి కల్పించేలా ఒత్తిడి తేవాలి. భద్రత పాటించని కంపెనీల జాబితాను బహిర్గత పర్చాలి. నిర్దిష్ట కాలపరిమితిలో లోపాలను సరిచేయని కంపెనీల రిజిస్ట్రేషన్ రద్దు చేయాలి.

(వ్యాసకర్త అనకాపల్లి జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి, సెల్: 9490300010)

కవిత్వం

మరిగించు కన్నీరు

ఆకలి కడుపు నిమురుకుంటూ
చెక్కిళ్ళపై కన్నీటి కాలువలు కారుస్తావెందుకు?
కన్నీటికి కరిగే లోకం ఉందనుకుంటున్నావా?
డబ్బు కట్టల్లో గడ్డ కట్టిన లోహమే ఉందక్కడ
నీ కష్టం వేడికి పోగుపడ్డ ద్రోహమే ఉందక్కడ.

వెచ్చని కన్నీటిని మరిగించడం నేర్చుకో
వేడి తగిలితేనే ద్రోహానికి పుట్టిన లోహం
కరిగేది
డబ్బు గుట్టల పెట్టుబడి అహం సొమ్మసిల్లేది.

ఒంటరిగా కన్నీటిని కార్చి వృథా చేయకు
కొద్దిగా ఓపిక అద్దుకుని సమస్త శ్రమల కష్టం
చూడు
ట్రాక్టర్ గొట్టం సమ్మెట శబ్దం కొడవలి కోత
గునపం పోటు
అన్నీ కష్టజీవుల సకల వృత్తుల ఆయుధాలే
రక్తం కరిగితే ఎగిసిన చెమట తాగుతూ లెగసే
సాధనాలే
శోకపు లోకంలో తడుస్తూ కన్నీటిలో తానమాడి
ఏ పూటకాపూట ఓదార్పు పొందే ప్రాణాలే.

లక్షణం ఒకటే అయినా లక్ష్యం ఒకటెందుకు
కాలేదు?
'ధన' పాలకులు దేశ జన ద్రోహులై
కుల మత ద్వేషాల గుండంలో మాడ్చి
విద్వేషాగ్నుల విషంలో ముంచి తీసినందుకేగా?
వారి కొక్కసారి నిన్నటి కన్నీటి కాలువల లోతు
చూపించు
ద్వేషాగ్నుల అందులోకి కసిగా తోసి ఆర్పెయ్యి
శ్రమశక్తుల విలువ తెలిపి వెలికి తియ్యి
కొడవలి గునపం సమ్మెట ట్రాక్టర్ కలవకుండా
విడివడతాయా?
'ధన' పాలక ద్రోహాన్ని కూలదొయ్యక
ఆగుతాయా?
జన రాజ్యం ఆలోచన వెలిగించక
మానతాయా?

- ఉన్నం వెంకటేశ్వర్లు

మీ రచనలను పంపాల్సిన మెయిల్ :
editpageps@ gmail.com

36 వేల ఉపాధ్యాయ నియామకాల రద్దుపై సుప్రీంకు వెళ్లడానికి అనుమతి

కోల్‌కతా : సుమారు 36 వేల ప్రాథమిక ఉపాధ్యాయుల నియామకాలను రద్దు చేస్తూ తాము ఇచ్చిన తీర్పునకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో అప్పీల్ చేసుకోవడానికి పశ్చిమ బెంగాల్ ప్రైమరీ ఎడ్యుకేషన్ బోర్డుకు సోమవారం కోల్‌కతా హైకోర్టు అనుమతి ఇచ్చింది. ఈ నెల 12న జస్టిస్ అభిజిత్ గంగోపాధ్యాయ సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై సవాల్ చేసేందుకు అనుమతి కోరుతూ బోర్డు తరుపు న్యాయవాది లక్ష్మీగుప్తా సోమవారం జస్టిస్ సుబ్రతా తాలుక్దార్ నేతృత్వంలోని డివిజన్ బెంచ్ ముందు విజ్ఞప్తి చేశారు. దీనికి బెంచ్ అనుమతి ఇచ్చింది. నియామక ప్రక్రియలో సరైన విధానాన్ని అనుసరించనందున ఉపాధ్యాయ అభ్యర్థుల నియామకాలను రద్దు చేయాలని శుక్రవారం జస్టిస్ అభిజిత్ గంగోపాధ్యాయ తీర్పు ఇచ్చిన సంగతి తెలిసిందే. పశ్చిమ బెంగాల్‌లో ఇంతటి భారీ అవినీతి గతంలో ఎప్పుడూ చూడలేదని జస్టిస్ గంగోపాధ్యాయ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.

పతనం మొదలైంది!

కమలం చేజారుతున్న రాష్ట్రాలు

కర్నాటక అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత బిజెపి చేతిలోనుంచి మరో రాష్ట్రం తగ్గింది. ఇప్పుడు బిజెపి అధికారం 15 రాష్ట్రాల్లోనే మిగిలింది. సొంత బలంతో 6 రాష్ట్రాల్లో, మిత్రపక్షాలతో 9 రాష్ట్రాల్లో బిజెపి ప్రభుత్వం నడుస్తోంది. దక్షిణ భారతదేశంలోని ఏ రాష్ట్రంలోనూ బిజెపి ప్రభుత్వంలేదు. ఈశాన్య రాష్ట్రాల్లో బిజెపి గరిష్ట ఉనికిని కలిగిఉన్నది. వాస్తవానికి బిజెపికి ఆయా రాష్ట్రాల్లో అధికారంలో ఉన్నా.. అక్కడ ఉన్న బిజెపియేతర ప్రభుత్వాలను అడ్డదారుల్లో కూల్చి అధికారమెక్కినవే అధికం గా ఉన్నాయన్నది నిర్వివాదాంశం.

ఐదేళ్లలో ఏం జరిగిందంటే..

మే 2018 నుంచి మే 2023 వరకు అంటే ఐదేళ్లలో జరిగిన అన్ని అసెంబ్లీ ఎన్నికలను విశ్లేషిస్తే.. దేశవ్యాప్తంగా 31 రాష్ట్రాలలో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి, అందులో ఆరు రాష్ట్రాల్లో మాత్రమే బిజెపి సంపూర్ణ మెజారిటీ సాధించింది. మరో 16 రాష్ట్రాల్లో ఇతరుల మద్దతుతో ప్రభుత్వాలను ఏర్పాటు చేసింది.

ఎన్నికల తీరుతెన్నులు..

ప్రస్తుతం దేశంలో 30 శాసన సభలు ఉన్నాయి. వీటిల్లో రెండు కేంద్రపాలిత ప్రాంతాలైన ఢిల్లీ, పుదుచ్చేరి కూడా ఉన్నాయి. కర్ణాటక ఫలితాల తర్వాత 15 రాష్ట్రాల్లో బిజెపి అధికారంలో ఉంది. ఇందులో ఒక్కటి దక్షిణ భారతదేశంలో ఉన్న రాష్ట్రాలు లేవు. 2018లో బిజెపి 21 రాష్ట్రాలను, దేశ జనాభాలో 71శాతం మందిని పాలించింది. ఇప్పుడు ఆ జనాభా 45 శాతానికి తగ్గిపోయింది. ప్రస్తుతం బిజెపి లేదా దాని భాగస్వామ్య పార్టీలు అధికారంలో ఉన్న ఏడు రాష్ట్రాల జనాభా కోటి కంటే ఎక్కువ.

సౌత్ ఇండియా నుంచి బిజెపి క్లీన్ స్వీప్.., ఈశాన్యంలో ముగ్గురు బిజెపి సిఎంలు

ఈశాన్య భారతదేశం (సిక్కింతో సహా)లో 8 రాష్ట్రాల్లో మొత్తం 498 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. వీరిలో బిజెపి నుంచి 206 మంది ఎమ్మెల్యేలు అంటే 41.3% ఉన్నారు. ఈశాన్య రాష్ట్రాల నుంచి మొత్తం 25 మంది ఎంపిల్లో బిజెపికి 15 మంది ఎంపిలు అంటే 60% ఉన్నారు. అసోంలో హేమంత్ బిశ్వశర్మ నేతృత్వంలో బిజెపి ప్రభుత్వం ఉన్నది. నాగాలాండ్‌లో నేషనలిస్ట్ డెమోక్రటిక్ ప్రోగ్రెసివ్ పార్టీ (ఎన్‌డిపిపి) నాయకత్వంలో బిజెపి అధికారంలో ఉంది. ఎన్‌డిపిపికి చెందిన నే నీఫియు రియో ముఖ్యమంత్రిగా ఉన్నారు.. మణిపూర్‌లో స్థానిక పార్టీలైన ఎన్‌పిపి, ఎన్‌పిఎఫ్, కెపిఎలతో కలిసి బిజెపి సంకీర్ణ సర్కార్ నడుస్తోంది. బిజెపికి చెందిన బీరేన్ సింగ్ సీఎంగా ఉన్నారు. ఇప్పటికే ఆ రాష్ట్రంలో అంతర్గత కుమ్ములాటలు తారాస్థాయికి చేరాయి.

మిజోరామ్‌ను మిజో నేషనల్ ఫ్రంట్ పాలిస్తోంది. జోరంతంగా అక్కడ ముఖ్యమంత్రిగా ఉన్నారు. త్రిపురలో బిజెపి అధికారంలో ఉండగా, ఇక్కడ మాణిక్ సాహా ముఖ్యమంత్రి పాలన సాగుతోంది.. అరుణాచల్ ప్రదేశ్‌లో బిజెపి అధికారంలో ఉంది. ఇక్కడ పెమా ఖండూ ముఖ్యమంత్రిగా ఉన్నారు.. సిక్కింలో సిక్కిం క్రాంతికారి మోర్చా(ఎస్‌కెఎం) అధికారంలో ఉంది. ప్రేమ్ సింగ్ తమాంగ్ సిఎం. రాష్ట్రంలో బిజెపి ఎమ్మెల్యేలు లేరు, కానీ బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎలో ఎస్‌కెఎం భాగమే.

పశ్చిమ భారతదేశం (మహారాష్ట్ర, గుజరాత్, రాజస్థాన్): మహారాష్ట్రలో షిండే నేతృత్వంలోని శివసేనతో బిజెపి ప్రభుత్వం ఉంది. గుజరాత్‌లో బిజెపికి, రాజస్థాన్‌లో కాంగ్రెస్‌కు పూర్తి మెజారిటీ ప్రభుత్వం ఉంది. ఈ మూడు రాష్ట్రాల్లోని 670 మంది ఎమ్మెల్యేల్లో 331 మంది బిజెపికి చెందిన వారు, అంటే 49%. ఈ రాష్ట్రాల్లోని మొత్తం 99 మంది ఎంపిలలో 73 మంది బిజెపికి చెందిన వారు, అంటే 72%.

తూర్పు భారతదేశం (బీహార్, బెంగాల్, జార్ఖండ్, ఒడిశా) : బీహార్‌లో మహాకూటమి ప్రభుత్వం, పశ్చిమ బెంగాల్‌లో టిఎంసి ప్రభుత్వం, జార్ఖండ్‌లో జెఎంఎం ప్రభుత్వం ఉంటే.. ఒడిశాలో బిజెడి ప్రభుత్వం ఉన్నాయి. అంటే తూర్పు భారతదేశంలో ఎక్కడా బిజెపి ప్రభుత్వం లేదు. ఇక్కడ మొత్తం 722 మంది ఎమ్మెల్యేల్లో 196 మంది బిజెపికి చెందిన వారు, అంటే 27%. అదేవిధంగా, ఈ రాష్ట్రాల నుంచి మొత్తం 117 మంది ఎంపిలలో 54 మంది బిజెపికి చెందిన వారు, అంటే 46%.

ఉత్తర భారతం (ఢిల్లీ, పంజాబ్, హర్యానా, హిమాచల్, యూపి, ఉత్తరాఖండ్): ఉత్తర భారతదేశంలో హర్యానా, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్‌లు బిజెపి పాలనలో ఉన్నాయి. ఇక్కడ మొత్తం 818 మంది ఎమ్మెల్యేల్లో బిజెపి నుంచి 377 మంది అంటే 46% ఉన్నారు. మొత్తం 189 ఎంపిల్లో బిజెపికి 98 మంది అంటే 52% ఉన్నారు.

మధ్యభారత్ (ఎంపీ, ఛత్తీస్‌గఢ్) : మధ్యప్రదేశ్‌లో బిజెపి ప్రభుత్వం, ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నాయి. ఇక్కడ మొత్తం 420 మంది ఎమ్మెల్యేల్లో 144 మంది బిజెపి నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్నారు. అంటే 34% మంది ఉన్నారు. అదేవిధంగా మొత్తం 40 మంది ఎంపిల్లో 37 మంది బిజెపికి చెందిన వారు అంటే 92%.

దక్షిణ భారతదేశం : కర్ణాటక ఓటమి తర్వాత దక్షిణాదిలో బిజెపి ప్రభుత్వం లేదు. దక్షిణ భారతదేశంలోని 5 రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతం ఉన్నాయి. ఇక్కడ మొత్తం 130 మంది లోక్‌సభ ఎంపీలు వచ్చారు. వీరిలో బిజెపికి 29 మంది అంటే 22% మాత్రమే ఉన్నారు. వీరిలో కర్ణాటక నుంచి 25 మంది, తెలంగాణ నుంచి నలుగురు ఎంపీలు ఉన్నారు.

దక్షిణ భారతదేశంలో మొత్తం 923 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఇందులో కేవలం 95 మంది బిజెపి నుంచి ఉన్నారు. అంటే కేవలం 10% మంది మాత్రమే ఉన్నారు.

బెడిసికొట్టిన వ్యూహం..

సార్వత్రికానికి ముందే దక్షిణాది రాష్ట్రాలో తొలిదశగా కర్ణాటకలో అడుగుపెట్టాలని వేసిన బిజెపి వ్యూహం కాస్త బెడిసికొట్టింది. పార్టీలో ఓటమిపై పోస్టుమార్టం మొదలైంది. హిందూత్వం, మత విభజన రాజకీయాలను తెరపైకి తెచ్చినా.. ఓటరన్న తిప్పికొట్టాడు. తాను ఎదుర్కొంటున్న బతుకు భారాలు.. పూట గడవటం గురించి ఆలోచిస్తున్నాడు. దాని ఫలితమే కర్ణాటక ఎన్నికల ఫలితాలని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

ప్రేమ జంట ఆత్మహత్య

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

అన్నమయ్య జిల్లా మదనపల్లె మండలం, కొత్తవారిపల్లి పంచాయతీ, పూలవాండ్లపల్లి సమీపంలోని అబ్బగొంది చెరువు దగ్గర ప్రేమ జంట ఆత్మహత్య చేసుకున్న విషాదకర సంఘటన ఆదివారం రాత్రి వెలుగు చూసింది. రూరల్ పోలీసుల కథనం మేరకు వివరాలు.... అనంతపురం జిల్లా కూడేరు మండలం ఉదురిపికొండకు చెందిన బోయ రమణ కుమార్తె బి.వినీషా (17), అదే ఊరికి చెందిన ధనంజయ కుమారుడు ముత్తులూరు వెంకటనాయుడు (28) గత కొన్ని సంవత్సరాలుగా ప్రేమించుకుంటున్నారు. వీరి ప్రేమ విషయం అమ్మాయి ఇంట్లో తెలియడంతో అమ్మాయి తండ్రి గతంలో కూడేరు పోలీస్‌స్టేషన్లో కేసు పెట్టారు. ఈ నేపథ్యంలో ఈ నెల 9న ఇద్దరు ఇంటి నుంచి పారిపోయారు. మొదట తిరుమలకు వెళ్లి పెళ్లి చేసుకుని తిరుగు ప్రయాణంలో చనిపోవాలనుకున్నారు. కానీ ముందుగానే అబ్బగొంది అడవికి వచ్చి ఒకే చున్నీతో మూడు రోజుల క్రితం ఓ చెట్టుకు ఉరేసుకున్నారు. మృతదేహాలను ఆదివారం రాత్రి స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. చీకటిగా ఉండటంతో సోమవారం ఉదయం రూరల్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం స్థానిక జిల్లా ఆసుపత్రికి తరలించారు. అనంతపురం జిల్లా వాసులుగా గుర్తించి వారి తల్లిదండ్రులకు సమాచారం అందించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

నెల రోజులుగా కొనసాగుతున్న సూడాన్ ఘర్షణలు

- ఖార్టూమ్‌లో దిగజారుతున్న పరిస్థితులు
- పెరుగుతున్న ఆహార కొరతలు

ఖార్టూమ్ : సూడాన్‌లో ఘర్షణలు ప్రారంభమై నెల రోజులైంది. రాజధాని ప్రాంతం కదన రంగంగా మారింది. భీతిల్లిన కుటుంబాలు ఇళ్లకే పరిమితమయ్యాయి. నిర్మానుష్యంగా వున వీధుల్లోనే తుపాకుల పోరు కొనసాగుతోంది. మరోపక్క అంతర్గత పోరు కారణంగా అడ్డూ అదుపు లేకుండా ఆహార కొరతలు తలెత్తుతున్నాయి. మౌలికావసరాలే తీరని పరిస్థితి వస్తోంది. విద్యుత్ సంక్షోభం మొదలైంది. సమాచార సంబంధాలు దెబ్బతింటున్నాయి. ద్రవ్యోల్బణం పరిస్థితి అదుపులో లేకుండా పోయింది. 50లక్షల జనాభా కలిగిన ఖార్టూమ్ నగరం సాపేక్షంగా సుస్థిరత, సంపద కలిగిన ప్రాంతంగా వుండేది. ఈనాడు పరిస్థితి పూర్తి విరుద్ధంగా వుంది. విమానాశ్రయం ఆవరణలో కాలిపోయిన విమానం, మూతపడిన విదేశీ ఎంబసీలు, ఆస్పత్రులు, బ్యాంకులు, దుకాణాలు కనిపిస్తున్నాయి.

గోధుమ బస్తాలు కనిపిస్తే చాలు లూటీలు జరిగిపోతున్నాయి. పరిస్థితులు చూస్తుంటే కనుచూపు మేరలో ఈ ఘర్షణలు అంతమయ్యేలా కనిపించడం లేదు. రోజు రోజుకు పరిస్థితి క్షీణిస్తోందని ఆ ప్రాంత వాసులు పేర్కొంటున్నారు. సోమవారం ఉదయం కూడా పోరు కొనసాగింది. నగరవ్యాప్తంగా పెద్ద పెద్ద పేలుళ్ళు వినిపిస్తున్నాయి. యుద్ధ విమానాల చక్కర్లతో ఆకాశంలో దట్టంగా నల్లని పొగ అలుముకుంటోందని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ఉభయ పక్షాలు మరింత హింసాత్మకంగా మారుతుండడంతో ప్రజలు మరింత భయపడుతున్నారు. పేరా మిలటరీ రాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ (ఆర్‌ఎస్‌ఎఫ్)కు ఎవరు నేతృత్వం వహించాలనే విషయమై ఆర్మీ చీఫ్, మాజీ డిప్యూటీ చీఫ్‌ల మధ్య ఏప్రిల్ 15న ఘర్షణలు ప్రారంభమయ్యాయి.

పారిశుధ్య కార్మికుల భిక్షాటన

ప్రజాశక్తి - అనంతపురం కార్పొరేషన్

నాలుగు నెలల బకాయి వేతనాలు చెల్లించాలని కోరుతూ మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం అనంతపురం జిల్లా అధ్యక్షులు ఎటిఎం నాగరాజు ఆధ్వర్యంలో కార్మికులు సోమవారం భిక్షాటన చేపట్టారు. నెలనెలా వేతనాలు చెల్లించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కార్మికులు వాపోయారు. ఇంటి అద్దె చెల్లించకపోవడంతో గృహ యజమానులు ఒత్తిడి చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పర్మినెంట్ కార్మికులు రిటైర్డ్ కాగా 108 పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఆ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు సంబంధించి బకాయి ఉన్న యూనిఫారాలు, కొబ్బరి నూనె, సబ్బులు, చెప్పులు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. ఈ సందర్భంగా కార్మికులు, నాయకులు స్పందన కార్యక్రమంలో అధికారులను నిలదీయడంతో మూడు రోజుల గడువు ఇస్తే వారికి వేతనాలు వచ్చేలా ఉన్నతాధికారులతో మాట్లాడతామని హామీ ఇచ్చారు. దీంతో వారు భిక్షాటన విరమించారు. పాలకులు, అధికారులు స్పందించి తమ బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

ప్రజాశక్తి-పెద్దమండ్యం (అన్నమయ్య జిల్లా)

అన్నమయ్య జిల్లా పెద్దమండ్యం మండలంలోని కుడమలవాండ్లపల్లికి చెందిన బి.కుళ్లాయిరెడ్డి (40) అప్పుల బాధతో సోమవారం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. కుటుంబ సభ్యులు, పోలీసుల వివరాల మేరకు... టమోటా పంటసాగు కోసం రూ.రెండు లక్షలు అప్పు చేశారు. టమోటా ధర లేక పోవడంతో అప్పులు తీర్చలేక పొలంలోనే పురుగులు మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించారు. గమనించిన గ్రామస్తులు 108 వాహనంలో రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం కడప రిమ్స్ ఆస్పత్రి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రేపటి నుంచి జాతీయస్థాయి నాటిక పోటీలు

ప్రజాశక్తి - కర్నూలు కల్చరల్

ఈ నెల 17 బుధవారం నుంచి శుక్రవారం వరకు జాతీయస్థాయిలో సాంఘిక నాటిక పోటీలు నిర్వహిస్తున్నట్లు టిజివి కళాక్షేత్రం అధ్యక్షులు పత్తి ఓబులయ్య తెలిపారు. సోమవారం ఉదయం కళాక్షేత్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒంగోలు పిఎంకెఎం పొలపల మల్లికార్జున్ మెమోరియల్, టిజివి కళాక్షేత్రం సంయుక్త నిర్వహణలో ఆంధ్ర తెలంగాణ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రముఖ కళాకారులు ప్రదర్శనలు ఇవ్వనున్నట్లు తెలిపారు. బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ జి.సృజన మేయర్ బివై.రామయ్య పోటీలను ప్రారంభిస్తారన్నారు. అనంతరం రాత్రి 7 గంటలకు మైత్రి కళానిలయం విజయవాడ వారిచే ఇతిహాసం నాటక ప్రదర్శన, రాత్రి 8 గంటలకు రైతే రాజు' కళాంజలి హైదరాబాదు వారి నాటక ప్రదర్శన ఉంటుందన్నారు. గురువారం సాయంత్రం 6:30 గంటలకు హర్ష క్రియేషన్స్ విజయవాడ వారిచే 'స్వర్ణకమలాలు' నాటక ప్రవేశం, ఏడున్నర గంటలకు 'అమృత లహరి', గుంటూరు వారిచే 'నాన్నా నేను చేస్తా', రాత్రి 8 గంటలకు 'ఒక్క క్షణం' హైదరాబాదు వారి ప్రదర్శన ఉంటాయన్నారు. శుక్రవారం కళాభినయ విశాఖపట్నం వారిచే 'ఓ కాశీ వాసి రావయ్యా', రాత్రి 7:30 గంటలకు కళానికేతన్ వీరన్నపాలెంచే 'స్థిరాస్తి' నాటక ప్రదర్శన రాత్రి 8:30 గంటలకు గొల్లపూడి ఆర్ట్స్ వారిచే 'కనిపించే దైవం' ప్రదర్శనలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో ముగింపు రోజు పిఎంకెఎం ఫైనార్ట్స్ వ్యవస్థాపక అధ్యక్షులు పసుపులేటి వెంకటరమణ పాల్గొంటారన్నారు. సమావేశం అనంతరం నాటిక పోటీల బ్రోచర్ ను ఆయన ఆవిష్కరించారు.

దక్షిణమధ్య రైల్వే
మమ్మల్ని @SCRailwayindia ద్వారా అనుసరించవచ్చు.
ద.మ.రైల్వేలోని టెండరు ప్రకటనల వివరాలు మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in లో చూడవచ్చు.

తేది: 12.05.2023, సవరణ నం.: ఇ-02-బిజెడ్ఎ-2023 PUB/0506

టెండర్ నం.ఇ-23-ఈస్ట్-బిజెడ్ఎ-2023, తేది: 04.05.2023, ఇ-టెండర్ నోటీసు నం.డిఆర్ఎమ్/వర్క్స్/బిజెడ్ఎ/10/2023 కింద ఆహ్వానించినది దీని ద్వారా రద్దు చేయబడినదని దయచేసి గమనించండి.

డివిజనల్ రైల్వే మేనేజర్ (వర్క్స్), విజయవాడ

తేది: 12.05.2023, సవరణ నం.01 కు టెండర్ నోటీసు నం.బి/ఇ.ఇజిఎస్/03/2023-24, తేది:04.05.2023 PUB/0507

టెండర్ నం.బి/ఇ.29/ఇ/ఇజిఎస్/06/23-24, తేది: 04.05.2023 కొరకు క్రింది సవరణ చేయబడినది. ఓపెన్ ఇ-టెండర్ నోటీసు నం.బి/ఇ.ఇజిఎస్/03/2023-24 తేది: 04.05.2023 కింద ఆహ్వానించిన మరియు వివరాలు క్రింద సూచించబడ్డాయి:

ఇప్పటికి ఉన్నది : పూర్తి కాలం : 6 నెలలు

సవరించినది: పూర్తి కాలం : 15 నెలలు

పైన పేర్కొన్న టెండర్ నోటీసులోని ఇతర షరతులు మరియు నిబంధనలు మార్చబడలేదని దయచేసి గమనించండి.

డివిజనల్ రైల్వే మేనేజర్, (ఎలక్ట్రానికల్), విజయవాడ.

తేది: 08.05.2023, ఇ-టెండర్ నోటీసు నం.14-డివై.సిఇ-జిఎస్-జిఎన్‌టి PUB/0508

దిగువసంతకందారుడు తరపున దిగువ పేర్కొన్న పనుల కొరకు 25.05.2023, 15.30 గం.వరకు ఇ-టెండర్లు ఆహ్వానిస్తున్నారు.

1. టెండర్ ఐడి: 36 సెక్షన్: డివై.సిఇ/జిఎస్/జిఎన్‌టి, పని వివరణ: అమృత భారత స్టేషన్ పథకం కింద గుంటూరు డివిజన్ యొక్క నరసారావుపేట, వినుకొండ మరియు దొనకొండ (3 స్టేషన్లు) స్టేషన్లకు మెరుగుదలలు. సుమారు విలువ (రూ.) : 15,53,78,051.58/-, ఇఎమ్‌డి: (రూ.) 9,26,900.00/-

1. ఇ-బిడ్స్ ఆన్‌లైన్ సమర్పణకు చివరి తేది 25.05.2023, 15.30 గం. వరకు ఇతర వివరాల కొరకు www.ireps.gov.in లాగిన్ అవ్వండి.
తదుపరి కమ్యూనికేషన్/సవరణ ఏదైనా ఉంటే ఇ పోర్టల్ www.ireps.gov.in ద్వారా తెలియజేయబడుతుంది.

డివై.చీఫ్ ఇంజనీర్, గాటి శక్తి గుంటూరు

తేది: 12.05.2023, ఇ-టెండర్ నోటీసు నం.15-డివై.సిఇ-జిఎస్-జిఎన్‌టి PUB/0509

దిగువసంతకం దారుడు క్రింద పేర్కొన్న పనుల కొరకు 06.06.2023, 15.30 గం. వరకు ఇ-టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

1. టెండర్ ఐడి: 37 సెక్షన్: డివై.సిఇ/జిఎస్/జిఎన్‌టి పని వివరణ: అమృత భారత్ స్టేషన్ పథకం కింద రైల్వే స్టేషన్లు (ఆర్‌ఎఎల్-2, పిజిఆర్‌ఎల్-2 మరియు వికెఎన్-2) వద్ద 06 సంఖ్యల ప్రయాణికుల లిఫ్ట్ కేటాయింపు. సుమారు విలువ: రూ.1,60,40,367.43/- ఇఎమ్‌డి: 2,30,200.00/-

2. టెండర్ ఐడి: 38 సెక్షన్: డివై.సిఇ/జిఎస్/జిఎన్‌టి పని వివరణ: అమృత భారత్ స్టేషన్ పథకం కింద రైల్వే స్టేషన్లు (జిఐడి-2, డికెడి-2 మరియు సిబిఎమ్-2) వద్ద 06 సంఖ్యల ప్రయాణికుల లిఫ్ట్ కేటాయింపు. సుమారు విలువ: రూ.1,60,40,367.43/- ఇఎమ్‌డి: 2,30,200.00/-

3. టెండర్ ఐడి: 39 సెక్షన్: డివై.సిఇ/జిఎస్/జిఎన్‌టి, పని వివరణ: అమృత భారత్ స్టేషన్ పథకం కింద గుంటూరు స్టేషన్ (పిఎఫ్ నం.4 మరియు 5) వద్ద 01 సంఖ్య ఎస్కలేటర్ కేటాయింపు మరియు గుంటూరు రైల్వే స్టేషన్ వద్ద 03 సంఖ్యల ప్రయాణికుల లిఫ్ట్ కేటాయింపు. సుమారు విలువ: రూ.1,50,70,483.84 /- ఇఎమ్‌డి: రూ. 2,25,400.00/-

1. ఇ-బిడ్స్ ఆన్‌లైన్ సమర్పణకు చివరి తేది 06.06.2023, 15.30 గం. వరకు ఇతర వివరాల కొరకు www.ireps.gov.in లాగిన్ అవ్వండి.
తదుపరి కమ్యూనికేషన్/సవరణ ఏదైనా ఉంటే ఇ పోర్టల్ www.ireps.gov.in ద్వారా తెలియజేయబడుతుంది.

డివై. చీఫ్ ఇంజనీర్, గాటి శక్తి గుంటూరు

తేది: 15.05.2023, నం.ఎన్‌డబ్ల్యూ/148/డబ్ల్యూఐఐ/టెండర్ నోటీసు/2023-24 PUB/0510

www.ireps.gov.in వద్ద ఇప్పటికే అప్‌లోడ్ చేసిన టెండర్ వివరాలు.

1. టెండర్ నం.: టి-202324-2-011, అధికారం: కో-ఆర్డ్, పని వివరణ: డబ్లింగ్ బి/డబ్ల్యు ఎమ్‌యుఇ-పిఎయు విభాగం నిర్వహణ కోసం నాందేడ్ స్టేషన్‌లో పిడబ్ల్యూఐ ఆఫీస్, యుఎస్‌ఎఫ్‌డి టెస్ట్ ఆఫీస్, చిన్న ట్రాక్ మెషిన్ ఆఫీస్ మరియు స్టోర్‌ల నిర్మాణం. టెండర్ విలువ: (రూ.) 82,95,297.80/-, ధరావత్తు మొత్తం : (రూ.) 1,65,900.00/-, పూర్తి కాలం: పన్నెండు నెలలు, టెండర్ ఫారం యొక్క ఖరీదు: (రూ.) 0/-.

టెండర్ నం.: టి-202324-2-011, పని యొక్క సారూప్యతా స్వభావం (50 లక్షలకు పైన ఖర్చు) : పని యొక్క సారూప్య స్వభావం యొక్క నిర్వచనం:-ఏదైనా సివిల్ ఇంజనీరింగ్ పనులు (ట్రాక్ పనులు/జోనల్ పనులు మినహా)

పై టెండర్ 07.06.2023, 15.00గం. వద్ద మూసివేయబడుతుంది.

సీనియర్.డిఇఎన్/వెస్ట్/ నందేడ్.

తేది: 10.05.2023, ఓపెన్ ఇ-టెండర్ నోటీసు నం.డివై.ఇసి/జిఎస్/ఎస్‌సి/16/2023/ఎల్‌టి. PUB/0503

భారత రాష్ట్రపతి మరియు దిగువసంతకందారుడు తరపున క్రింది పనుల కొరకు 14.06.2023, 14.00 వరకు ఇ-టెండర్లను ఆహ్వానించడమైనది.

1. ఇ-టెండర్ నం.: 16-జిఎస్-ఎస్‌సి-23-ఎల్‌టి, పని పేరు: సౌత్ సెంట్రల్ రైల్వేలోని సికింద్రాబాద్ డివిజన్‌లోని లింగంపల్లి రైల్వే స్టేషన్‌ను సమగ్రంగా అభివృద్ధి చేయడానికి సాధ్యాసాధ్యాల అధ్యయనం, మాస్టర్ ప్లానింగ్, అర్బన్ డిజైనింగ్, ఇంజనీరింగ్ మరియు డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డిపిఆర్) తయారీ కోసం ఆర్కిటెక్చరల్ మరియు టెక్నికల్ కన్సల్టెన్సీని అందించడానికి టెక్నికల్ కన్సల్టెంట్. సుమారు టెండర్ విలువ: (రూ.) 46,46,274/-, ఇఎమ్‌డి : (రూ.) 92,900/-, పూర్తి కాలం నెలల్లో : 240 రోజులు. నిర్వాహణ కాలం నెలల్లో: ప్రతిపాదన కొరకు అభ్యర్థన ప్రకారం (ఆర్‌ఎఫ్‌పి) ప్రామాణిక అర్హత ప్రమాణాలకు సంబంధించి పనులు సారూప్యంగా పరిగణించబడతాయి. ఆర్‌ఎఫ్‌పిలో పేర్కొన్న ఎంప్యానెల్డ్ టెక్నికల్ కన్సల్టెంట్‌ల జాబితా మాత్రమే అర్హులు.

1. టెండరర్లు ఇ-టెంటరింగ్ ద్వారా మాత్రమే పాల్గొనాలి మరియు మాన్యువల్ ఆఫర్లు ఏవీ పరిగణించబడవు. 2. భావి టెండరర్లందరూ ఆన్‌లైన్ చెల్లింపులు ద్వారా మాత్రమే ఇఎమ్‌డి చెల్లించాలని అభ్యర్థించడమైనది.
3. ఏ విధమైన కారణం చెప్పకుండానే టెండర్‌ను రద్దు చేసే హక్కు రైల్వే కు ఉంది.
4. భావి టెండరర్లందరూ జిఎస్‌టిఐఎన్ గుర్తింపు నం.లు. పొందాలని మరియు వారి ఆఫర్‌తో పాటు సమర్పించాలని సూచించబడ్డారు.

డివై. చీఫ్ ఇంజనీర్/గాటి శక్తి/ సికింద్రాబాద్

A0708

తదుపరి టెండరు నిబంధనలు/ వివరాల కొరకు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కొరకు వెబ్‌సైటు https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వద్ద దర్శించండి

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

జోనల్ ఆఫీసు స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచ్
(జడ్ఓఎస్ఎఆర్‌బి), హైదరాబాద్ జోన్, ఇ.నం.3-5-822/5, 1వ అంతస్తు, హైదర్‌గూడ మెయిన్ రోడ్, బికనేర్‌వాలా ప్రక్కన, హైదర్‌గూడ, తెలంగాణ-500029.

రూల్ 6(2) మరియు/లేదా రూల్ 8(6) క్రింద ప్రకటన

మెసర్స్ జిక్షిన్ సిలిండర్స్ ప్రైవేట్ లిమిటెడ్. ఫ్యాక్టరీ యూనిట్: ఆర్.ఎస్. నం.8/5, చెరువు మాధవరం, జి. కొండూరు మండలం, కృష్ణా జిల్లా, ఆం.ప్ర.-521229. **మెసర్స్ జిక్షిన్ సిలిండర్స్ ప్రైవేట్ లిమిటెడ్, రిజిస్టర్డు ఆఫీసు:** డోర్ నం.59ఎ-8/10-10ఎ, ఫ్లాట్ నం.ఎఫ్-1, మారుతి కొ-ఆపరేటివ్ కాలనీ, గురునానక్ కాలనీ మెయిన్ రోడ్, క్రాంతి బార్& రెస్టారెంట్ వెనుక, విజయవాడ-520010. **శ్రీ రాఘవ రావు కరనం,** (కీ॥శే॥ శ్రీ రాహుల్ కరనం యొక్క చట్టబద్ద వారసులు/తండ్రి), 35-065-432, రాహుల్ రెసిడెన్సీ, జడ్‌పిఇ కాలనీ, గాంధీనగర్, ఒంగోల్, ప్రకాశం జిల్లా, ఆం.ప్ర.-523002. **శ్రీ కరనం వెంకట శేషమ్మ (కీ॥శే॥ శ్రీ రాహుల్ కరనం యొక్క చట్టబద్ద వారసులు/తండ్రి)** 35-065-432, రాహుల్ రెసిడెన్సీ, జడ్‌పిఇ కాలనీ, గాంధీనగర్, ఒంగోల్, ప్రకాశం జిల్లా, ఆం.ప్ర.-523002. **శ్రీ విజయ్ కుమార్ కొర్రడ,** 41-21/4-28, భ్రమరాంబపురం, 6వ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా, కృష్ణలంక, విజయావాడ, కృష్ణా జిల్లా, ఆం.ప్ర.-520013. **శ్రీ స్వామి కిరణ్ బొబ్బ,** ఫ్లాట్ నం.104, ఆర్ఆర్ ఆర్ఆర్ ఎంక్లేవ్, మసీదు ప్రక్కన, పటమటలంక, వేంకటేశ్వరపురం, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆం.ప్ర.-520010.
శ్రీమతి గట్టిం పూర్ణిమ శిరీష, (కీ॥శే॥ శ్రీ రాహుల్ కరనం యొక్క చట్టబద్ద వారసులు/భార్య), తండ్రి శ్రీ మానిక్యాల రావు, 1-11-14/1, కె.ఎన్.రోడ్, బస్ కాంప్లెక్స్ ఎదురుగా, తాడెపల్లిగూడెం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర.-534101.
మేడం/డియర్ సర్,
రెఫరెన్స్: **ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 (షార్ఫసీ యాక్ట్, 2002) యొక్క ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 6(2) మరియు/లేదా రూల్ 8(6) క్రింద నోటీసు.**
ఏదైతే, **బ్యాంక్ ఆఫ్ బరోడా** అధీకృత అధికారి, పై సదరు షార్ఫసీ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద మరియు షార్ఫసీ యాక్ట్, 2002తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని రుణగ్రహీత **మెసర్స్ జిక్షిన్ సిలిండర్స్ ప్రైవేట్ లిమిటెడ్** దీని రుణగ్రహీతలు/ హామీదారులు, శ్రీ విజయ్ కుమార్ కొర్రడ, శ్రీ స్వామి కిరణ్ బొబ్బ, **శ్రీ రాఘవ రావు కరనం (కీ॥శే॥ శ్రీ రాహుల్ కరనం యొక్క చట్టబద్ద వారసులు/తండ్రి), శ్రీమతి గట్టిం పూర్ణిమ శిరీష (కీ॥శే॥ శ్రీ రాహుల్ కరనం యొక్క చట్టబద్ద వారసులు/స్పౌస్), శ్రీ కరనం వెంకట శేషమ్మ (కీ॥శే॥ శ్రీ రాహుల్ కరనం యొక్క చట్టబద్ద వారసులు /తండ్రి)**లను సదరు నోటీసు తేది నుండి 60 రోజులలోగా సదరు నోటీసు యొక్క నియమాలలో మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది. మరియు ఏదైతే రుణగ్రహీతలు/ హామీదారులు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున మరియు రూల్స్ యొక్క రూల్ 4 మరియు/లేదా రూల్ 8తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని క్రింది సంతకందారు ఏదైతే ఇందు దిగువ మరింత ప్రత్యేకించి వివరించిన ఆస్తి/ఆస్తుల (సదరు ఆస్తులుగా ఇందు తదుపరి పేర్కొనబడినది) ను లాంఛనప్రాయంగా స్వాధీనంచేసుకొని సీజ్‌చేశారు. **ఏదైతే 05.04.2022న లాంఛనప్రాయంగా స్వాధీనంచేసుకోబడినది.**
మరియు ఏదైతే, క్రింది సంతకందారు సదరు ఆస్తుల అమ్మకం ద్వారా బ్యాంకు బకాయిలను రియలైజ్‌చేయుటకు ప్రతిపాదిస్తు షార్ఫసీ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(4)(ఎ) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకున్నారు. ఈ నోటీసు తేదీ నుండి 15 రోజులు ముగిసిన తరువాత ఏదేని తేదీన **"ఏది ఎక్కడ ఎలా ఉన్నది, అది అక్కడ అలాగే" ప్రాతిపదికన "ఇ-వేలం ద్వారా"** ఇందు క్రింద మరింత పూర్తిగా వివరించిన బ్యాంకుకు తాకట్టుపెట్టబడిన/ చార్జ్‌చేయబడిన సెక్యూర్డ్ అసెట్స్‌ను అమ్మకం జరుపబడుననది దయచేసి గమనించగలరు. విడిగా బహిరంగ ఇ-వేలం ప్రకటన మీకు పంపబడును మరియు ఏదైతే ఇ-వేలం ద్వారా ఆస్తి వేలంకు బ్యాంకు నిర్ణయించింది.
మీరు సదరు ఆస్తుల అమ్మకం ద్వారా రియలైజ్‌చేయుటకు ఏదైతే చెల్లించు తేదీ వరకు కాంట్రాక్టు రేటున 30.11.2021నుండి తదుపరి వడ్డ ప్లస్ ఖర్చులు, చార్జీలు మరియు వ్యయాలుతోపాటు **29.11.2021 నాటికి రూ.19,09,37,456.27 పై.లు (రూపాయలు పందొమ్మిది కోట్ల తొమ్మిది లక్షల ముప్పై ఏడు వేల నాలుగు వందల యాభై ఆరు మరియు ఇరువై ఏడు మాత్రమే)** ల పై చూపినట్లుగా రుణగ్రహీతలు/హామీదారులు నుండి బకాయి మొత్తాలుగా ఉన్నవి. మీ చేత నిర్వహించిన సెక్యూరిటీ/ ఫైనాన్షియల్/ గ్యారంటీ అగ్రిమెంట్ యొక్క నియమాలలో నోటీసులో పేర్కొనబడిన మొత్తాలను చెల్లించవలసిందిగా మిమ్ములను కోరబడుచున్నది.

చర/స్థిరాస్తుల వివరణ

1. ఫ్యాక్టరీ ఆవరణ, చెరువుమంధవరం గ్రామం& గ్రామపంచాయతి, జి. కొండూరు మండలం, మైలవరం ఎస్ఆర్ఓ కృష్ణా జిల్లా, ఆం.ప్ర. వద్దగల ప్లాంట్ & మిషనరీ మొత్తం.
2. చెరువుమంధవరం గ్రామం& గ్రామపంచాయతి, జి. కొండూరు మండలం, మైలవరం ఎస్ఆర్ఓ కృష్ణా జిల్లా, ఆం.ప్ర. వద్దగల సదరు ల్యాండ్ పై నిర్మించిన భవనము/షెడ్డు మరియు ఆర్.ఎస్.నం.8/5లో ఎక.10.14సెంట్లు (ఎక.0.56సెంట్లు), ఆర్ఎస్ నం.9/2బి లో ఎక.2.72సెంట్లు, ఆర్.ఎస్.నం.10/1లో ఎక.1.23సెంట్లు, ఆర్ఎస్ నం.10/3లో ఎక.0.09సెంట్లు, ఆర్ఎస్ నం.8/5లో ఎక.1.14సెంట్లు, ఆర్ఎస్ నం.8/5లో ఎక.0.20సెంట్లు, ఆర్.ఎస్.నం.9/2లో ఎక.0.65సెంట్లు, ఆర్.ఎస్.నం.10/1లో ఎక.0.35సెంట్లు, ఆర్.ఎస్.నం. ఆర్.ఎస్.నం.8/2బి లో ఎక.0.55సెంట్లు, ఆర్.ఎస్.నం.9/1లో ఎక.0-80సెంట్లుకుగాను ఎక.0.30సెంట్లు, ఆర్.ఎస్.నం.9/2బి లో ఎక.2-00సెంట్లు మరియు ఆర్.ఎస్.నం.10/1లో ఎక.0-40సెంట్లుకుగాను ఎక.0-35సెంట్లు విస్తీర్ణపు ఫ్యాక్టరీ ల్యాండ్ మొత్తం.
కంపెనీ- మెసర్స్ జిక్షిన్ సిలిండర్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరున సదరు ఆస్తి.
3. పొరంకి గ్రామం, పెనమలూరు మండలం, కంకిపాడు ఎస్ఆర్ఓ, కంకిపాడు, విజయవాడ ఈస్ట్, కృష్ణా జిల్లా, ఆం.ప్ర. వద్ద ఆర్.ఎస్.నం.124/1లో గల 948.88చ.గ.ల పూర్తి విస్తీర్ణంలో దక్షిణం వైపు 610చ.గ.ల విస్తీర్ణం **సరిహద్దులు:** ఉత్తరం: సిరి కన్‌స్ట్రక్షన్స్ ఆస్తి, దక్షిణం: చిగురుపాటి శ్రీనివాస్ ల్యాండ్ ఆస్తి, తూర్పు: మాదాల వేంకటేశ్వర రావు, తాటినేని సుబ్బారావు ఆస్తి, పడమర: 33.0అ.ల వెడల్పు పంచాయతి రోడ్డు, పై సరిహద్దుల్లో 69.00చ.గ.ల విస్తీర్ణంతో విడదీయలేని& సూచించని భాగంతో సిరి ఇలైట్ పేరున నిర్మించిన నివాసిత అపార్టుమెంట్‌లో అన్ని ఈసిమెంటరీ హక్కులతో 112చ.అ.ల పార్కింగ్ ఏరియా, 214చ.అ.ల ఉమ్మడి ఏరియా, 1303చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగియున్న నాల్గవ అంతస్తులోని ఆర్‌సిసి రూఫ్డ్ నివాసిత ఫ్లాట్ నం.501. **సరిహద్దులు:** ఉత్తరం: ఓపెన్ టుస్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: మాడల వెంకటేశ్వర రావు, తాటినేని సుబ్బా రావు ఆస్తి, పడమర: 33.0అ.ల వెడల్పు పంచాయత్ రోడ్.
4. కృష్ణా జిల్లా, విజయవాడ, దుర్గ అగ్రహారం, వీరమంచినేని రంగా రావు స్ట్రీట్ వద్దగల మున్సిపల్ వార్డు నం.26/2, సర్వే నం.159/2 (పాత సర్వే నం.201) లో 417.9చ.గ.ల విస్తీర్ణంతో ఇ.నం.30-16-1గల ఆస్తి మొత్తం. **సరిహద్దులు:** ఉత్తరం: వీరమంచినేని శేషరత్నంకు చెందిన ఆస్తి, దక్షిణం: కొండిశెట్టి సూర్యనారాయణ కు విక్రయించిన ఆస్తి, తూర్పు: 40' వెడల్పు మున్సిపల్ రోడ్డు, పడమర: కొల్లిపార శ్రీ రాములుకు చెందిన ఆస్తి. **ఆస్తి శ్రీ విజయ్ కుమార్ కొర్రడ పేరున ఉన్నది.**

తేది: 15.05.2023,
ప్రదేశం: హైదరాబాద్

సం/- అధీకృత అధికారి,
బ్యాంక్ ఆఫ్ బరోడా.

CanFinHomes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS ♦ DEPOSITS Translating Dreams into Reality

కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ (CIN : L85110KA1987PLC008699)
40-5-19/17, మొదటి అంతస్తు, సిద్ధార్థ కాలేజ్ బస్ స్టాప్ దగ్గర, మెగల్రాజపురం, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520010,
ఇ-మెయిల్: vijaywada@canfinhomes.com, ఫోన్ : 0866-2474781, 2481731, సెల్ : 76250 79119

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ చట్టం 13(2) క్రింద సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (సర్ఫేసి చట్టం) తో కలిపి చదవబడే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 (రూల్సు) ప్రకారం

సర్ఫేసి చట్టం మరియు అందలి సెక్షన్ 13(12) క్రింద రూల్ 3 తో కలిపి చదవబడే విధంగా తనకు సంక్రమించిన అధికారములతో "కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్" వారి అధీకృత అధికారిగా యున్న ఈ దిగువ సంతకందారుడు ఈ పై సదరు చట్టం నందలి సెక్షను 13(2) క్రింద ఈ దిగువ చెప్పబడిన ఋణగ్రహీతలు / హామీదారులు కు డిమాండ్ నోటీసు జారీ చేసినారు. మరియు సదరు నోటీసు నందు చెప్పిన బకాయి మొత్తములను నోటీసు స్వీకరించిన 60 దినములలోగా తిరిగి చెల్లించవలసినదిగా కోరినారు.
సదరు నోటీసులు ఋణగ్రహీతలచే స్వీకరించబడక తపాల శాఖ అధికారులచే తిరిగి మాకు పంపబడమైనది. కావున కంపెనీ వారు సరియగు ముందస్తు జాగ్రత్తలతో ఈ డిమాండ్ నోటీసు ప్రచురించుచున్నారు. (రూల్ 3(1) నందలి ప్రొవిజన్స్ ప్రకారం) ఈ దిగువ సంతకందారుడు పైన చెప్పిన చట్టం ప్రకారం చెప్పబడిన ఋణగ్రహీతల చివరి తెలిసిన చిరునామా ఆవరణలకు ఈ నోటీసులు అతికించుటకు ఆదేశములు జారీచేసినారు.
ఋణము తిరిగి చెల్లించుట కొరకు ఈ దిగువ ఆస్తులు ఈ క్రింద వివరముగా చెప్పిన ప్రకారం సంబంధిత వ్యక్తులచే కంపెనీ వారికి హామీ మరియు తనఖా ఉంచబడినవి.

వ.సెం.	ఋణగ్రహీత/హామీదారుల పేర్లు మరియు చిరునామా	స్థిరాస్తుల వివరములు	ఎన్ పి ఎ తేది	డిమాండ్ నోటీసు ప్రకారం చెల్లించవలసిన బకాయి
1.	శ్రీ డి. జగదీష్ కుమార్ (దరఖాస్తుదారు) చిలకపల్లి పోస్టు, బల్జిపేట మండలం, విజయనగరం, ఆంధ్రప్రదేశ్-520013. శ్రీమతి దేవులపల్లి ప్రత్యూష, (సహ-దరఖాస్తుదారు), చిలకపల్లి పోస్టు, బల్జిపేట మండలం, విజయనగరం, ఆంధ్రప్రదేశ్-520013.	ఎన్.టి.ఆర్ జిల్లా, విజయవాడ, పటమట సబ్-రిజిస్ట్రార్, పెనమలూరు మండలం, యనమలకుదురు గ్రామ పంచాయితీ, ఆర్ఎస్ నెం.5/2లో రెసిడెన్షియల్ భూమి అందుగల కీర్తి టవర్స్ రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్, బ్లాక్ నెం.1, గ్రౌండ్ ఫ్లోర్, నందు మొత్తం విస్తీర్ణంలో 322.08 చ॥గ॥లు (269.29 చ॥మీ॥లు)లలో 25 చ॥గ॥లు (20-09 చ॥మీ॥లు) అవిభాజ్యమైన వాటా కలిగి, ప్లింత్ ఏరియా 800 చ॥అ॥లు, 150 చ॥అ॥లు కామన్ ఏరియా, 25 చ॥అ॥లు పార్కింగ్ ఏరియా కలిగిన ఫ్లాట్ నెం.జిఎఫ్-1యావత్తు ఆస్తినకు హద్దులు : **స్థలం హద్దులు : తూర్పు** : 15 అ॥ వెడల్పు గల రోడ్, **దక్షిణం** : మాటూరి వెంకట రమణమ్మ గారి ఆస్తి (కీర్తి టవర్స్ బ్లాక్ నెం.2), **పడమర** : కటారి కామేశ్వర రావు గారి ఆస్తి, **ఉత్తరం** : మారీడు నాగేశ్వర రావు గారి ఆస్తి మరియు 24 అడుగుల వెడల్పు గల రోడ్. **ఫ్లాట్ హద్దులు : తూర్పు** : పార్కింగ్, **దక్షిణం** : కీర్తి టవర్స్ బ్లాక్ నెం.2, **పడమర** : గోకులం రెసిడెన్సీ **ఉత్తరం** : ఫ్లాట్ నెం.జిఎఫ్-2 మరియు ఈ ఆస్తికి మధ్య కామన్ వాల్.	01.05.2023	రూ.17,34,922/- (అక్షరాలా పదిహేడు లక్షల ముప్పై నాలుగు వేల తొమ్మిది వందల ఇరవై రెండు రూపాయలు మాత్రమే)
2	1.శ్రీ కట్టా రవేష్ బాబు (దరఖాస్తుదారు), డి.నెం.5-337, శాలివాహన పేట, మంగళగిరి, టి.బి శానిటోరియం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522503. 2.శ్రీ కట్టా నాగేశ్వర రావు, (సహ-దరఖాస్తుదారు),డి.నెం.5-337, శాలివాహన పేట, మంగళగిరి, గుంటూరు, ఆం్ర-522503.	గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్-రిజిస్ట్రీ, మంగళగిరి మున్సిపాలిటీ, మంగళగిరి గ్రామం, 5వ వార్డు, ఆర్ఎస్ నెం.234, 236/1, అసెస్‌మెంట్ నెం.1023008115, డి.నెం.5-337/సి వద్ద ఉన్న 71.6 చ॥గ॥లు (59-95 చ॥మీ॥లు) రెసిడెన్షియల్ భూమి అందుగల ఇల్లు యావత్తు ఆస్తినకు **హద్దులు : తూర్పు** : కోడూరు శ్రీనివాసరావు గారి ఆస్తి, **దక్షిణం** : కట్టా కనకదుర్గ గారి ఆస్తి, **పడమర** : మున్సిపల్ బజార్, **ఉత్తరం** : కట్టా అజయ్ బాబు గారి ఆస్తి.	01.05.2023	రూ.15,23,696/- (అక్షరాలా పదిహేను లక్షల ఇరవై మూడు వేల ఆరు వందల తొంభై ఆరు రూపాయలు మాత్రమే)

*పైన చెప్పిన తేది నుండి అంగీకరించబడిన ఒప్పందరేట్లు ప్రకారం బకాయి సొమ్ము తిరిగి పూర్తిగా చెల్లించువరకు వర్తించు తదుపరి వడ్డీతో చెల్లించవలెను.
ఇందుమూలముగా మీరందరూ పైన చెప్పిన మొత్తము మరియు ఒప్పంద వడ్డీలతో కలిపి ఈ నోటీసు ప్రచురించబడిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా కోరటమైనది. అట్లు విఫలమైన ఎడల ఈ దిగువ సంతకందారునిచే సర్ఫేసి చట్టం క్రింద పైన చెప్పిన భద్రత ఆస్తులపై తగు చర్యలు తీసికొనుట ఆవశ్యకమగును. తదుపరి ఋణగ్రహీతలు / హామీదారులు తమ సెక్యూర్డు ఎస్సెట్సు తిరిగి పొందుటకు సదరు పై యాక్ట్ నందలి సెక్షను 13(8) లోని ప్రొవిజన్స్ క్రింద లభ్యమగు కాలపరిమితి గమనించవలసినదిగా కోరడమైనది.

ప్రదేశం : విజయవాడ, తేది : 15.05.2023

సం/-అధీకృత అధికారి, కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

సెక్యూరిటి ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ చట్టం, 2002 (ది యాక్ట్) మరియు ఆర్థిక ఆస్తుల సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ లోని సెక్షన్ 13 (2) కింద నోటీసు

వ. సంఖ్య	రుణగ్రహీత(ల) పేరు (ఎ)	తాకట్టు ఆస్తి వివరాలు (బి)	ఎన్‌పిఎ తేదీ (సి)	బకాయివున్న మొత్తం (రూ.) (డి)
1.	రుణ ఖాతా నం. HLAPVJW00495819 1. శ్రీ బాలాజీ టెక్స్‌టైల్స్ (దాని భాగస్వామి ద్వారా) 2. మురలీమోహన్ రావు గుంటువల్లి అలియాస్ గుంటువల్లి మురలీమోహన రావు పార్ట్‌నర్‌శ్రీ బాలాజీ టెక్స్‌టైల్స్ 3. గుంటువల్లి ఝాన్సీ లక్ష్మీ పార్ట్‌నర్ శ్రీ బాలాజీ టెక్స్‌టైల్స్	డోర్ నం. 3-1-93, కొత్త జిఎంసి డోర్ నం. జిఎంసి కేటాయించింది 14-50, జిఎంసి ప్లాట్ నం. 39, పాత ఎసెస్‌మెంట్ నం. 2512, ఎసెస్‌మెంట్ నం. 13284, కొత్త ఎసెస్‌మెంట్ నం. 1021013284, పట్టాభిపురం మెయిన్ రోడ్డు, నల్లపాడు గ్రామం, గుంటూరు, మున్సిపల్ కార్పోరేషన్, డోర్ నం. 46, గుంటూరు-522006, ఆంధ్రప్రదేశ్.	12.04.2023	12.04.2023 నాటికి రూ. 28,43,771.97/- (ఇరవై ఎనిమిది లక్షల నలభై మూడు వేల ఏడు వందల డెబ్బై ఒక్క రూపాయలు మరియు తొంభై ఏడు పైసలు మాత్రమే)

పైన పేర్లు ఇవ్వబడిన రుణ గ్రహీత(లు) రుణ ఖాతా(ల)లో ఆర్థిక క్రమశిక్షణను పాటించడంలో విఫలమయ్యారు మరియు కంపెనీ నిర్వహించే మామూలు వ్యాపార నిర్వహణలో తేలిందేమిటంటే నిర్వహించబడే ఖాతాల పుస్తకాల ప్రకారం, బకాయివున్న మొత్తాన్ని కాలమ్ డి సూచిస్తోంది.
రుణ గ్రహీత(లు) అప్పు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో పదేపదే విఫలమవుతున్న కారణంగా, రెగ్యులేటరి అథారిటి జారీచేసిన ఆస్తుల వర్గీకరణకు సంబంధించిన మార్గదర్శకాల లోపల సదరు రుణ ఖాతాను కంపెనీ నిరర్థక ఆస్తిగా వర్గీ కరించడమైనది (కాలమ్ సిలో తేదీ నాటికి ఉన్నట్లుగా). అనంతరం, ప్రతి రుణగ్రహీతకు చట్టంలోని సెక్షన్ 13 (2) ప్రకారం నోటీసులు కూడా జారీచేయడమైనది.
పై విషయాన్ని దృష్టిలో ఉంచుకొని, ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుంచి 60 రోజుల లోపల అప్పటి వరకు అయినవడ్డీ, ఖర్చులు మరియు చార్జీలతో సహా, పైన కాలమ్ డి లో సూచించబడిన చెల్లించవలసిన బకాయిలు మొత్తాన్నీ చెల్లించడం ద్వారా కంపెనీ పట్ల ఉన్న అతని/ఆమె బాధ్యతలను పూర్తిగా నెరవేర్చవలసిందిగా పై రుణగ్రహీత(లు)ను కంపెనీ కోరుతోంది, అలా చెల్లించని పక్షంలో, పైన కాలమ్ బిలో తెలియజేసిన తనఖాఆస్తిని స్వాధీనం చేసుకునేందుకు కంపెనీకి హక్కువుంది మరియు చట్టంలో కంపెనీకి లభించే ఎలాంటి ఇతర చర్యలను కూడా తీసుకుంటుంది.
సర్ఫేయిసి చట్టం సెక్షన్ 13 లోని ఉప-సెక్షన్ (8) నిబంధనల ప్రకారం, "బహిరంగ వేలం ద్వారా, ప్రజల నుంచి కొటేషన్, టెండర్ పిలవడం ద్వారా లేదా ప్రైవేట్ ట్రీటీ ద్వారా సెక్యూర్డ్ ఆస్తి(ల)ను విక్రయించేందుకు నోటీసు ప్రచురితమైన తేదీ వరకు సెక్యూర్డ్ క్రెడిటార్ ద్వారా మాత్రమే అయిన వ్యయాలు, చార్జీలు మరియు ఖర్చులతో పాటు అవుట్‌స్టాండింగ్ బకాయిల పూర్తి మొత్తాన్ని రుణగ్రహీత సమర్పించవచ్చు. పైన తెలియజేసిన చట్టబద్ధంగా ప్రిస్క్రయిబ్ చేసిన కాల వ్యవధి లోపు సెక్యూర్డ్ ఆస్తిని రిడీమ్ చేసుకోవడంలో రుణగ్రహీత విఫలమైతే, ఆస్తిని రిడీమ్ చేసుకునేందుకు రుణగ్రహీతకు హక్కు లేదని కూడా గమనించాలి."
సర్ఫేయిసి చట్టంలోని సెక్షన్ 13లోని ఉప-సెక్షన్ (13) నిబంధనల ప్రకారం, సెక్యూర్డ్ క్రెడిటార్ నుంచి ముందుగా రాతపూర్వక సమ్మతి లేకుండా, నోటీసులో ప్రస్తావించిన సెక్యూర్డ్ ఆస్తులు వేటినైనా విక్రయం, లీజు లేదా ఇతరత్రా (తన వ్యాపారం యొక్క సాధారణ కోర్సులో కాకుండా ఇతరత్రా) బదిలీచేయకుండా మిమ్మల్ని ఇందుమూలంగా నిషేధించడమైనది.

స్థలం : గుంటూరు (ఆంధ్రప్రదేశ్)

ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున, అధీకృత అధికారి

బిల్లుల సెగ

- వేల కోట్లకు పెరిగిపోతున్న బకాయిలు
- అనునిత్యం ఆర్థికశాఖకు కాంట్రాక్టర్ల వత్తిడి

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రాష్ట్ర ఖజానాకు పెండింగ్ బిల్లులు తలకు మించిన భారంగా మారుతున్నాయి. ఒక ఏడాదిలో పెండింగ్‌లో ఉన్న బిల్లులను తదుపరి ఏడాదికి బదలాయించడంతో భారం ఎప్పటికప్పుడు పెరిగిపోతోందని ఆర్థికశాఖ అధికారులు అంటున్నారు. ప్రస్తుతం పనుల బిల్లులు, ఉద్యోగుల బకాయిలు, ఇతరత్రా కలిపి లక్ష కోట్లకు పైగానే ఉంటాయని అంచనా. ఏళ్ల తరబడి బిల్లులు పెండింగ్‌లో పెట్టడం, చేసిన పనులకు బిల్లులు రాకపోవడంతో ఇక పనులు చేయలేమంటూ వారు చేతులెత్తేస్తున్నారు. పనుల కోసం అప్పులు చేసి మరీ ఖర్చు చేశామని వారు చెప్పారు. పెద్ద కాంట్రాక్టర్లయితే వారానికి ఒకసారి సచివాలయానికి వచ్చి ఆర్థికశాఖ అధికారులను కలుస్తున్నారు. కనీసం బకాయిల్లో కొంతైనా చెల్లించాలంటూ వారు కోరుతున్నారు. చిరువర్తుల వారికి, సబ్ కాంట్రాక్టర్లకు తాము చేయాల్సిన చెల్లింపులు గుట్టలుగా పెరిగిపోతున్నాయంటూ వారు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. బిల్లుల చెల్లింపులకు అవసరమైన నిధులు లేకపోవడం ఒక ప్రధాన సమస్య అని ఆ శాఖ చెబుతోంది. 2022-23 నుంచి 2023-24 ఆర్థిక సంవత్సరానికి దాదాపు 40 వేల కోట్ల రూపాయల బిల్లులు బదలాయించారు. వీటికి తోడు అంతకు ముందు సంవత్సరాల బకాయిలు, ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు కూడా భారీగానే ఉన్నట్లు తెలిసింది. సెక్రటేరియట్‌కు ఎప్పుడు వెళ్లినా అధికారులు లేరనో, వేరే సమావేశాలు, సమీక్షల్లో బిజీగా ఉన్నారనో చెబుతున్నారని అన్నారు.

బ్రిటన్‌లో మరో విడత సమ్మెకు
సీనియర్ డాక్టర్ల సమాయత్తం

- వచ్చే నెల 27న బ్యాలెట్ నిర్వహణ

ఇంగ్లాండ్ : పెరుగుతున్న ద్రవ్యోల్బణానికి తగ్గట్లుగా తమ వేతనాలు పెంచాలని, బ్రిటన్ నేషనల్ హెల్త్ సర్వీస్ (ఎన్‌హెచ్‌ఎస్)ను కాపాడాలని కోరుతూ మరో సమ్మెకు బ్రిటన్ వైద్యులు సమాయత్తమవుతున్నారు. ఈ సాధనకు పారిశ్రామిక సమ్మెకు వెళ్లాలా, వద్దా అన్నది తేల్చడానికి వచ్చే నెల 27న ఓపెన్ బ్యాలెట్ నిర్వహించనున్నారు. బ్రిటిష్ మెడికల్ అసోసియేషన్ (బిఎంఎ) కన్సల్టెంట్ కమిటీకి అధ్యక్షత వహించిన డాక్టర్ విశాల్ శర్మ మాట్లాడుతూ.. 'దీర్ఘకాలంగా కొనసాగుతున్న వివాదాన్ని పరిష్కరించడానికి ప్రభుత్వంతో జరిపిన చర్చల్లో ప్రతిష్టంభన నెలకొంది. ఈ పరిస్థితుల్లో మరోసారి దేశవ్యాప్త సమ్మెకు వెళ్లాల్సిన డిమాండ్ ఉత్పన్నమవుతుంది. అందుకే జూన్27న నిర్వహించనున్న బ్యాలెట్ నిర్వహించి, డాక్టర్ల అభిప్రాయం సేకరిస్తున్నాం. 2008-09 నుండి మా జీతం 35 శాతం క్షీణించడం చూశాం. ఈ సంవత్సరం పెరుగుతున్న ద్రవ్యోల్బణ ప్రభావాన్ని పరిగణనలోకి తీసుకోకుండానే ప్రభుత్వంతో చర్చలు జరిపాం. దీని ఫలితంగా కన్సల్టెంట్లు ఇప్పుడు సంవత్సరంలో నాలుగు నెలలు ఉచితంగా పని చేస్తున్నారు. ఈ వారాంతంలో ఈ క్షీణతను భర్తీ చేయడానికి ప్రభుత్వం నుంచి ఆఫర్ వస్తుందని మేము ఆశించాము. అయితే దురదృష్టవశాత్తు ప్రభుత్వం నుండి వచ్చిన చివరి ఆఫర్ కూడా వేతన కోతను సూచిస్తుంది' అని ఆయన అన్నారు. ఇక సమ్మె బ్యాలెట్ జూన్ 27న ముగుస్తుంది. సమ్మె కొనసాగింపు చేయాలంటే అవును అని ఓటు వేయమని సభ్యులను బిఎంఎ కోరుతోంది.

పేదలకు సంక్షేమం అందించడం
ప్రభుత్వానికి గర్వకారణం : ముఖ్యమంత్రి



పాలక్కాడ్ : పేదలకు సంక్షేమం అందించడం ఎల్‌డిఎఫ్ ప్రభుత్వానికి గర్వకారణమని ముఖ్యమంత్రి పినరయి విజయన్ అన్నారు. పాలక్కాడ్ కోట్టమైదానంలో ఉపాధి హామీ కూలీల సంక్షేమ నిధి బోర్డును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'కేరళ ప్రత్యేకంగా నిలుస్తోంది ఎందుకంటే మనం అమలు చేసే పథకాలు ఇతరత్రా కంటే భిన్నంగా ఉంటాయి. అభివృద్ధితో పాటు సంక్షేమ కార్యక్రమాలను నిబద్ధతతో చేపడుతున్నాం. 2016కి ముందు కేరళలో సంక్షేమ కార్యక్రమాలు ఎలా ఉండేవో మరిచిపోకూడదు. సంక్షేమ పింఛను రూ.600 భారీ బకాయిలు ఉండని పేదలున్నారు. పింఛను సొమ్ము అందని వారెందరో ఉండేవారు. ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం పెన్షన్ బకాయిలను క్లియర్ చేసింది. నెలవారీ పింఛను రూ.1600కు పెంచాం. ఎల్‌డిఎఫ్ మేనిఫెస్టోలో ఇచ్చిన 600 వాగ్దానాలలో సంక్షేమ పింఛను ప్రధాన భాగం. దేశ చరిత్రలో తొలిసారిగా ప్రతి ఏటా ప్రగతి నివేదన సభ ప్రజలకు చేరువవుతోంది. ఎల్‌డిఎఫ్ ఇచ్చిన 600 హామీల్లో 580 అమలు చేసింది.' అని తెలిపారు.

ఇండియన్ బ్యాంక్ ALLAHABAD
తాడేపల్లి బ్రాంచి : నెహ్రూ బొమ్మ దగ్గర, తాడేపల్లి, గుంటూరు జిల్లా, ఏపి - 522501

స్వాధీనత ప్రకటన (రూలు-8(1) (స్థిరాస్తి కొరకు))

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం ఇండియన్ బ్యాంక్, తాడేపల్లి బ్రాంచి యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 8 మరియు 9 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **ఋణగ్రహీత శ్రీ రామినేని దుర్గా ప్రసాద్,** తండ్రి : కోటేశ్వరరావు మరియు రామినేని విజయలక్ష్మి, భర్త : రామినేని దుర్గా ప్రసాద్ గార్లు మా తాడేపల్లి బ్రాంచి నుండి ది. 28-02-2023 నాటికి చెల్లించ వలసిన బకాయి సొమ్ము మొత్తం **రూ. 42,01,486/- + వడ్డీ (అక్షరాల నలభై రెండు లక్షల ఒక్క వేయి నాలుగు వందల ఎనభై ఆరు రూపాయలు మాత్రమే + వడ్డీ)** మరియు ఇతర ఖర్చులు నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **ది. 01-03-2023న** డిమాండ్ నోటీసును జారీచేయడమైనది

ఋణగ్రహీతలు బకాయిసొమ్ము చెల్లించడంలో విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4) తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 8 మరియు 9 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ సంతకందారు దిగువ పేర్కొన్న ఆస్తిని **ది. 10-05-2023న స్వాధీనత** తీసుకోవడమైనది ఋణగ్రహీతకు / హామీదారుకు / చట్టపరమైన వారసులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ఇచ్చి తెలియజేయడమైనది.

సదరు ఆస్తికి సంబంధించి ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని, ఏవేని లావాదేవీలైనా చెల్లించ వలసిన బకాయి సొమ్ము మొత్తం **రూ. 43,72,160/- (అక్షరాల నలభై మూడు లక్షల డెబ్బై రెండు వేల నూట అరవై రూపాయలు మాత్రమే)** (టి.ఎల్. అకౌంట్ నెం. 50433104405) (ఏదైనా ఉంటే డిమాండ్ నోటీసు తేదీ తర్వాత తక్కువ మొత్తం చెల్లించబడుతుంది) మరియు తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులు **ఇండియన్ బ్యాంక్** వారి ఛార్జీలకు లోబడి ఉంటాయని ఇందుమూలముగా ముఖ్యముగా ఋణగ్రహీత / హామీదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.

స్థిరాస్తుల వివరములు

భద్రత కొరకు తనఖా పెట్టబడిన ఆస్తుల యొక్క నిర్దిష్ట వివరాలు ఈ క్రింద పేర్కొనబడ్డాయి. తనఖా పెట్టిన ఆస్తులు : ఐటమ్ నెం.1 : కృష్ణా జిల్లా, విజయవాడ రిజిస్ట్రీ, పటమట సబ్ రిజిస్ట్రీ, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, పటమట, పాత సర్వే నెం. 70/3, కొత్త సర్వే నెం. 70/1సి, మున్సిపల్ వార్డు నెం. 32బి వద్ద 1186.189 చ॥గ॥ల విస్తీర్ణంలోని నివాస ఆస్తి. **హద్దులు : తూర్పు :** మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు, **దక్షిణం :** బందరు కెనాల్ పోరంబోకు, **పడమర :** పోనమాల గిరిరాజు, పోనమాల శంకర్ గార్ల ఆస్తి, **ఉత్తరం :** జాయింట్ గల్లీ బజారు.

ఐటమ్ నెం. 2 : అవిభక్త లేదా పేర్కొనబడని వాటా 38 చ॥గ॥ల విస్తీర్ణంని భూమితో కలపి "దుర్గా రెసిడెన్సీ" నందు ప్లింత్ ఏరియా 739 చ॥అ॥లు కామన్ ఏరియా 82 చ॥అ॥ మరియు 100 చ॥అ॥ల కార్ పార్కింగ్ ఏరియాతో మూడవ అంతస్తులోని రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం. 404. **హద్దులు : తూర్పు :** శూన్యాకాశము, **దక్షిణం :** శూన్యాకాశము, **ఉత్తరం :** ఫ్లాట్ నెం. 405, **పడమర :** కామన్ కారిడార్.

తేది : 10-05-2023
ప్రదేశం : గుంటూరు
సం/- అధీకృత అధికారి
ఇండియన్ బ్యాంక్

బెల్లం రైతులను ముంచేశారు

- ఐదు నెలలుగా కొనుగోలు చేయని టిటిడి
- 'జగనన్నకు చెబుదాం' అంటూ కలెక్టరేట్‌కు నాలుగోసారి వచ్చిన కర్షకులు

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

'మీరు తయారు చేస్తున్న బెల్లం ఏకంగా వెంకటేశ్వర స్వామి (తిరుమల తిరుపతి దేవస్థానం) ప్రసాదం లడ్డూ తయారీకి ఉపయోగిస్తామంటూ ఆశలు కల్పించిన అధికార యంత్రాంగం చివరికి మోసం చేసిందంటూ విజయనగరం జిల్లాలోని కొంతమంది బెల్లం రైతులు లబోదిమంటున్నారు. బెల్లం తయారు చేసి ఐదు నెలలు కావస్తున్నా ఇప్పటికీ కొనుగోలు చేయలేదని, ఇప్పటి వరకు అదుగో ఇదిగో చివరకు రిలయన్స్, మోర్‌వంటి కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు చూస్తున్నారని, అదే జరిగితే తమకు నష్టమే తప్ప లాభం వచ్చే అవకాశం లేదని వాపోతున్నారు. తమ సమస్య పరిష్కరించాలంటూ కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన 'జగనన్నకు చెబుదాం'కు వచ్చిన బెల్లం రైతులు ప్రజాశక్తి ఎదుట తమ ఆవేదన వెల్లగక్కారు.

జిల్లాలో గడిచిన నాలుగేళ్లగా సేంద్రియ వ్యవసాయం పెరుగుతోంది. గతంలో పాచిపెంట మండలంలో సేంద్రియ ఎరువులతో సాగుచేసిన పత్తి విదేశాలకు ఎగుమతి చేయడం, ఇక్కడి పత్తితో తయారు చేసిన టీషర్ట్‌లకు ఎంతో గిరాకి ఉండడం వంటి వార్తలు విధితమే. దీంతో, పత్తికి మంచి గిరాకీ కూడా పెరింగింది. అదే మాదిరిగా జిల్లాలో సేంద్రియ ఎరువులతో సాగుచేస్తున్న చెరకుతో తయారు చేసిన బెల్లాన్నీ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యాన తయారు చేస్తున్న లడ్డూలకు ఉపయోగిస్తామంటూ గడిచిన ఫిబ్రవరిలో అప్పటి కలెక్టర్ ఎ.సూర్యకుమారి అభయం ఇచ్చారు. ఆమె ఆదేశాలతో బొబ్బిలి మండలం కోమటిపల్లి, బాడంగి మండలం ముగడ గ్రామాల్లోకి వచ్చిన వ్యవసాయశాఖ, రైతు సాధికార సంస్థ అధికారులు అప్పటికే ఆయా గ్రామాల్లో తయారుచేసిన బెల్లాన్ని టెస్టింగ్ కోసం టిటిడి దేవస్థానానికి పంపారు. నాణ్యత బాగానే ఉందని అక్కడి నుంచి సమాచారం అందినట్టుగా రైతులకు చెప్పారు. దీంతో, సేంద్రియ ఎరువులతో చెరకు సాగుచేస్తున్న రైతులను కలిసి సేంద్రియ ఎరువులతో సాగు పద్ధతులు మొదలుకుని, బెల్లం తయారీ, అచ్చుల పరిమానం వరకు రకరకాల సూచనలు చేశారు. అధికారులు ఎంతో శ్రద్ధ చూపుతూ దగ్గరుండి ఇ-క్రాప్ కూడా నమోదు చేశారు. బ్యాంకు ఖాతా నెంబర్లు కూడా తీసుకున్నారు. దీంతో, రైతులు కూడా సాగు మొదలుకుని, బెల్లం తయారీ, బెల్లం అచ్చుల సైజు వరకు అధికారులు సూచించిన పద్ధతిలో గత ఏడాది డిసెంబర్ నాటికి బెల్లం తయారు చేశారు. నాటి నుంచి నేటి వరకు అదుగో ఇదిగో అంటూనే నెట్టుకొచ్చారు. ప్రస్తుతం ఈ రెండు గ్రామాలకు చెందిన రైతుల వద్ద సుమారు 50టన్నుల బెల్లం నిల్వలు ఉన్నాయి. దీంతో, బెల్లాన్ని నిల్వ చేసుకునేందుకు చోటు లేక రైతులు అవస్థలు పడుతున్నారు. శీతలగిడ్డంగుల సదుపాయం కూడా ప్రభుత్వం తరపున కల్పించకపోవడంతో బెల్లపు అచ్చుల్లో తరుగు కనిపిస్తోందని రైతులు ఆవేదన చెందుతున్నారు. కేజీ రూ.80చొప్పున కొనుగోలు చేస్తామంటూ అధికారులు ఆశ చూపించారని, వారి సూచనల మేరకు ఇంతకు ముందు 15కేజీల పరిమాణంలో తయారుచేసిన బెల్లపు అచ్చులను 1కేజీ చొప్పున తయారు చేశామని చెబుతున్నారు. ఇందుకోసం సమయం, శ్రమ ఎక్కువైందని, ప్యాకింగ్ తదితరాలకు కూలీలను కూడా పెట్టుకున్నామని, మదుపు కూడా రూ.లక్షల్లో అయ్యిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో, రైతుల అవస్థలు అన్నీ ఇన్నీ కావు. పెట్టుబడుల కోసం చేసిన అప్పులు తీర్చలేక, వడ్డీలు కట్టుకోలేక ఆర్థికంగా అవస్థలు పడుతున్నారు. అధికారుల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నా ఉలుకూ పలుకూ లేదు. దీంతో, కోమటిపల్లికి చెందిన అట్టాడ రాములు, అట్టాడ తిరుపతిరావు, నారాయణ, లక్ష్మీకాంతం, మాదవరావు ముగడ గ్రామానికి చెందిన మరికొంతమంది రైతులు కలెక్టరేట్‌లో నిర్వహించిన 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమంలో కలెక్టర్ నాగలక్ష్మికి ఫిర్యాదు చేశారు. అనంతరం అక్కడికి వచ్చిన ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి.రాంబాబును కూడా కలిసి తమ సమస్యను విన్నవించారు. ఈ సందర్భంగా వారు ప్రజాశక్తితో మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం తరపున ఎందుకు కొనుగోలు చేయడం లేదో చెప్పాల్సిన అధికారులు రిలయన్స్, మోర్ వంటి కార్పొరేట్ సంస్థలకు విక్రయిస్తామంటూ చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ సంస్థలు రూ.80చొప్పున కొనుగోలు చేస్తాయా? అంటూ ప్రశ్నిస్తున్నారు. అంతే కాకుండా కేజీల చొప్పున తయారు చేసి నాలుగైదు నెలలు కావడంతో పెచ్చులు ఊడి రంగుమారి పోయాయని, ఈ పేరుతో ఆయా సంస్థలు ధర తగ్గించే ప్రమాదం ఉంటుందని అభిప్రాయపడుతున్నారు. ఇందుకు ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. ఇప్పటి వరకు నాలుగుసార్లు కలెక్టరేట్‌కు వచ్చి ఫిర్యాదు చేశామని, అయినా తమ సమస్య పరిష్కారానికి చొరవ చూపడం లేదని కంటతడిపెట్టారు.

గల్లంతైన సాజిద మృతదేహం లభ్యం

- కానిస్టేబుల్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే

ప్రజాశక్తి - అవుకు

అవుకు రిజర్వాయర్‌లో కానిస్టేబుల్ రసూల్ కుటుంబం విహారయాత్రకు వచ్చి బోటు బోల్తా పడిన ఘటనలో గల్లంతైన సాజిద (20) మృతదేహం సోమవారం లభ్యమయింది. డోన్ ఆర్‌డిఒ వెంకటరెడ్డి, అవుకు ఎస్సై జగదీశ్వర్ రెడ్డిల పర్యవేక్షణలో ఎస్‌డిఆర్‌ఎఫ్ రెస్క్యూ టీం బృందాలు జలాశయంలో గాలింపు చర్యలు చేపట్టి సాజిద మృతదేహాన్ని గుర్తించాయి. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బనగానపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఎంపిపి చల్లా రాజశేఖర్ రెడ్డి, జడ్పిటిసి చల్లా శ్రీ లక్ష్మీతో కలిసి అవుకు రిజర్వాయర్ వద్దకు చేరుకున్నారు. రసూల్ కుటుంబ సభ్యులను ఓదార్చారు. రిజర్వాయర్‌లో బోటు బోల్తా పడడం అత్యంత బాధాకరమని ఎమ్మెల్యే విచారం వ్యక్తం చేశారు. ఇటువంటి ఘటనలు తలెత్తకుండా సిఎం దృష్టికి తీసుకువెళ్లి పటిష్టమైన బోటింగును ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రసూల్ కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే బిసి జనార్దన్ రెడ్డి పరామర్శించారు.

దద్దరిల్లిన కలెక్టరేట్

- పెరుగులంక భూముల్లో అక్రమ తవ్వకాలను ఆపాలని డిమాండ్
- కెవిపిఎస్, వ్యకాస ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా
- కలెక్టరేట్‌లోకి దూసుకెళ్లిన బాధితులు
- అడ్డుకున్న పోలీసులు : ఇరుపక్షాల మధ్య వాగ్వివాదం

ప్రజాశక్తి - భీమవరం

కలెక్టరేట్‌కు వెళ్లనీయకుండా అడ్డుకున్న పోలీసులు

పశ్చిమగోదావరి జిల్లా యలమంచిలి మండలం చించినాడ గ్రామంలో దళితులకు చెందిన లంక భూముల్లో మట్టి అక్రమ తవ్వకాలను ఆపకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం, కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు, మాజీ ఎంఎల్‌ఎ దిగుపాటి రాజగోపాల్ హెచ్చరించారు. లంక భూముల్లో అక్రమ తవ్వకాలను ఆపాలని కోరుతూ కెవిపిఎస్, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం భీమవరం జిల్లా కలెక్టరేట్ వద్ద భారీ ధర్నా నిర్వహించారు. వందలాది మంది బాధితులు ఆటోల్లో, మోటార్ సైకిళ్ల పై చించినాడ నుంచి ర్యాలీగా కలెక్టరేట్‌కు తరలివచ్చారు.

మాగోడు వినండి, మా భూములు కాపాడండి అంటూ చేసిన నినాదాలతో కలెక్టరేట్ దద్దరిల్లింది. ధర్నాను అడ్డుకునేందుకు పోలీసులు భారీ బారికేడ్లను ఏర్పాటు చేశారు. కలెక్టరేట్‌లోకి వెళ్లేందుకు వీల్లేదని లంక భూముల బాధితులను, నేతలను అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ నేపథ్యంలో బాధితుల మధ్య తీవ్ర వాగ్వివాదం చోటుచేసుకుంది. మాటామాటా పెరిగి ఉధృత పరిస్థితులకు దారి తీసింది. నేపథ్యంలో ప్రజా సంఘాల నాయకులు, బాధితులు నేతలు భూముల తవ్వకాలను తక్షణం ఆపాలని, యలమంచిలి తహశీల్దార్‌ను సస్పెండ్ చేయాలని, ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు చూపుతున్న నిర్లక్ష్యం నశించాలంటూ నినాదాలు చేశారు. ఇలా ఉండగానే బాధితులతో కలిసి కలెక్టరేట్లోకి దూసుకెళ్లే ప్రయత్నం చేశారు. దీంతో పోలీసులకు, బాధితలకు మధ్య మరోమారు వాగ్వివాదం చోటుచేసుకుంది. దీంతో కలెక్టరేట్ వద్ద బైఠాయించి ధర్నా కొనసాగించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జెక్కంశెట్టి సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం మాట్లాడుతూ పేదలు సాగుచేసుకొనే భూములను అక్రమంగా తవ్వడం దారుణమన్నారు. హైకోర్టు ఇచ్చిన జిఒలు తుంగలో తొక్కి అధికారులు అక్రమంగా తవ్వకాలు చేపట్టడం అన్యాయమన్నారు. భూస్వాముల భూములు వదిలి కేవలం దళితులు, బిసిలు, నిరుపేదల భూములను మాత్రమే తవ్వడమేంటని ప్రశ్నించారు. పెరుగులంక భూములు తవ్వితే వరద ముంపునకు గురయ్యేది దళితుల భూములేనని అన్నారు. పేదల భూముల్లో వ్యవసాయం కూడా చేసుకొనివ్వడం లేదన్నారు. తహశీల్దార్ అవినీతి అధికారిగా మారి పేదలకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించకపోతే ప్రజా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు, మాజీ ఎంఎల్‌ఎ దిగుపాటి రాజగోపాల్ మాట్లాడుతూ చించినాడలో దళిత పేద కుటుంబాలకు చెందిన లంక భూముల్లో జిల్లా అధికారులు అక్రమ తవ్వకాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఎస్‌సి, బిసి కుటుంబాలకు చెందిన 60 ఎకరాల భూములకు 1983లో ప్రభుత్వం పట్టాలు ఇచ్చిందని తెలిపారు. ఆ భూముల్లో వాణిజ్య పంటలు సాగు చేసుకొనేవారన్నారు. ఆక్వా వల్ల సర్వే చెట్లు కూడా పండేవి కాదన్నారు. కోవిడ్ అనంతరం ఆక్వా చెరువుల ప్రభావం వల్ల ఉమ్మడిగా ఆక్వా సాగు చేసుకుంటున్నారని తెలిపారు. ఈ క్రమంలోనే గోదావరి వల్ల పెరుగు భూమి 10 ఎకరాలు పెరిగిందని చెప్పారు. ఈ భూమి పేద దళిత కుటుంబాలు ఉపయోగించుకుంటున్నారని తెలిపారు. అక్కడ భూస్వాములు, అధికారులు అక్రమంగా ఆ 10 ఎకరాల భూమిలో మట్టి తవ్వి తరలిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తహశీల్దార్ ప్రధాన పావుగా వ్యవహరిస్తున్నారని విమర్శించాఉ. జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదని హైకోర్టులో కేసు వేస్తే స్పందించిన న్యాయస్థానం మట్టి తవ్వకాలను ఆపాలని ఆర్డర్ ఇచ్చిందని తెలిపారు. అయినా హైకోర్టు ఆదేశాలను కూడా ఖాతరు చేయకుండా అధికారులు, ప్రజా ప్రతినిధులు, కొందరు రాజకీయ నాయకులు పోలీసు పహారా పెట్టి అక్రమంగా మట్టి తవ్వకాలను చేపడుతున్నారని విమ్మించారు. కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.క్రాంతి బాబు మాట్లాడుతూ దళితుల భూముల్లో అధికారులు దౌర్జన్యం చేయడం దారుణమన్నారు. తక్షణం అధికారులు ఆలోచనను విరమించుకోవాలన్నారు. ప్రశ్నిస్తే అక్రమంగా అరెస్టులు చేసి పోలీసుల పహారాలతో భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. తక్షణం అక్రమ తవ్వకాలను ఆపకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.వాసుదేవరావు మాట్లాడుతూ దళితుల చేతుల్లో ఉన్న కొద్దిపాటి భూమిని కూడా అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు లాక్కోవాలని చూడడం దారుణమన్నారు. లంక భూముల పరిరక్షణ పోరాటానికి సిఐటియు సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని తెలిపారు. అనంతరం 15 మంది ధర్నా బృందం సభ్యులను పోలీసులు కలెక్టరేట్‌లోకి అనుమతించడంతో జిల్లా కలెక్టర్ ప్రశాంతికి వినతిపత్రం అందజేసి సమస్యలను వివరించారు. జెసితో పాటు లంక భూముల్లో క్షేత్రస్థాయిలో పరిశీలిస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బాతిరెడ్డి జార్జి, జిల్లా ఉపాధ్యక్షులు కౌరు పెద్దిరాజు, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు బత్తుల విజయకుమార్, సిఐటియు జిల్లా కార్యదర్శి మల్లిపూడి ఆంజనేయులు, కెవిపిఎస్ జిల్లా నాయకులు కానేటి బాలరాజు, చించినాడ గ్రామస్తులు గొల్ల ఏడుకొండలు, స్టాలిన్, నాగరాజు, జయప్రభ, పాల్గొన్నారు.

यूनियन बैंक ऑफ इंडिया / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ) Andhra Corporation
ఉయ్యూరు బ్రాంచ్ (63960)
కాటూరు రోడ్డు, ఉయ్యూరు - 521165
E-mail: ubin0563960@unionbankofindia.bank

NOTICE UNDER SECTION 13 (2) OF ACT 54 OF 2002 FOR ENFORCEMENT OF SECURITY INTEREST

డిమాండ్ నోటీసు

టు : ఋణగ్రహీత : **1. శ్రీ చమిడిశెట్టి ఆది శేషయ్య, తండ్రి : కాశయ్య,** డి.నెం.69-3-18, నల్లూరి సత్యనారాయణ నగర్, యన్.ఎస్.యమ్. పబ్లిక్ స్కూల్ దగ్గర, పటమట, విజయవాడ 520010. **2. శ్రీమతి చమిడిశెట్టి మల్లమ్మ, భర్త : ఆది శేషయ్య,** డి.నెం.69-3-18, నల్లూరి సత్యనారాయణ నగర్, యన్.ఎస్.యమ్. పబ్లిక్ స్కూల్ దగ్గర, పటమట, విజయవాడ 520010.

ఫెసిలిటీ / లోన్	లిమిట్స్	ది.01-05-2023 నాటికి బకాయి మొత్తం
Union Home Floating Rate 639606650000059	Rs. 42,00,000/-	Rs. 39,22,583.62/-
Union Mortgage Floating	Rs. 20,00,000/-	Rs. 14,95,275.72/-

ప్రైమరీ / కొల్లటరల్ సెక్యూరిటీ : ప్రైమరీ సెక్యూరిటీ : పటమట జిల్లా రిజిస్ట్రార్ ఫైల్‌లోని కృష్ణా జిల్లా, విజయవాడ - 520010, పటమట, నల్లూరి సత్యనారాయణ నగర్, పాత డి.నెం.67-3-9/4-2, క్రొత్త డి.నెం.69-3-1/3బి, పాత అసెస్‌మెంట్ నెం.32779ఎ/2, క్రొత్త అసెస్‌మెంట్ నెం.253918, ఆర్.యస్.నెం.63/15లోని 121 చ॥గ॥ల విస్తీర్ణము గల స్థలం మరియు అందులోని ఆర్‌సిసి భవనమునకు సంబంధించిన యావదాస్థి. **దీనికి హద్దులు : తూర్పు :** ముద్దా రమణ యొక్క ఆస్తి, **దక్షిణం :** రోడ్డు, **పడమర :** పాత డ్రెయిన్ & కెనాల్, **ఉత్తరం :** ఇతరుల ఆస్తి.

అమ్మా / అయ్యా,
విషయం : ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టము ప్రకారము నోటీసు - మీరు మా నుండి పొందిన ఋణ సౌకర్యములకు సంబంధించి - నిరర్ధక ఆస్తులుగా వర్గీకరణ.

ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా మీరు టర్మ్‌లోన్ అకౌంట్ క్రింద **మా ఉయ్యూరు బ్రాంచి** వద్దనున్న మీ ఋణ బకాయిలను / వడ్డీని చెల్లించుటలో విఫలమైనందున మీ ఖాతాను నిరర్ధక ఆస్తిగా NPA వర్గీకరించబడింది. ఎగువ తెలిపిన తేదీన మీ ఋణ ఖాతాల బకాయిలు మొత్తము పైన తెలుపబడినవి. అనేక మార్లు విన్నపములు చేసినప్పటికీ, మీరు మీ ఖాతాలోని **బకాయి మొత్తము ది.01.05.2023 నాటికి రూ.54,17,859.34 పై. (అక్షరాలా యాభై నాలుగు లక్షల పదిహేడు వేల ఎనిమిది వందల యాభై తొమ్మిది రూపాయలు మరియు ముప్పై పైసలు మాత్రమే)** చెల్లించలేదు / మీ ఋణములను చెల్లించలేదు. అందువలన సెక్యూరిటైజేషన్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారము మీ యొక్క బకాయి మరియు ఋణపత్రములో అంగీకరించబడిన నియమ నిబంధనలలో ఉన్న ఒప్పందపు రేటు ప్రకారము పైన తెలుపబడిన బకాయి తేది తదుపరి నెలవారి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా ఈ నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసి ఉంటుందని, అట్లు చేయుటలో విఫలమైనచో మీరు మా బ్యాంకుకు హామీ ఇచ్చిన ఆస్తులపై సదరు చట్టం ప్రకారం లభించు ఏవేని లేదా అన్ని హక్కులను ప్రయోగించవలసి ఉంటుందని తెలియజేయడమైనది.

1) మీరు సదరు బకాయిలను 60 రోజులలోగా తిరిగి చెల్లించుటలో విఫలమైనచో, బ్యాంకు వారు సదరు చట్టం ప్రకారం వారికి సంక్రమించిన అన్ని హక్కులను వినియోగించి హామీ ఇవ్వబడిన ఆస్తుల విక్రయ ధనముతో బకాయిలను పూర్తిగా చెల్లించబడనప్పుడు, మిగిలిన బకాయి సొమ్ము మీ నుండి రాబట్టుకొనుటకు, న్యాయస్థానము/ డెబ్ట్ రికవరీ ట్రిబ్యునల్ నందు తగు న్యాయపరమైన చర్యలు తీసుకోబడునని తెలియజేయడమైనది.
2) సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (13) ప్రకారము ఈ నోటీసు పొందిన అనంతరం మీరు పైన చెప్పబడిన ఆస్తులను సాధారణ వ్యాపార కార్యకలాపాలు తప్ప బ్యాంకు వారి అనుమతి లేకుండా విక్రయించరాదు. మరియు లావాదేవీలు జరుపరాదు సదరు సెక్షన్‌లో నిబంధనలలో ఏవిధమైన అతిక్రమణ జరిగిన తీవ్ర పరిణామాలకు దారి తీస్తుందని గమనించగలరు.
3) SARFAESI చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారము ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువు లోపల విడిపించుకొనుటకు గాను దృష్టి సారించవలసి ఉన్నది.

తేది : 02.05.2023, స్థలం : ఉయ్యూరు
సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

15 రోజుల్లోగా చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్త ఆందోళన

- పిఎస్‌సి కుంభకోణంపై సచిన్ పైలట్ అల్టిమేటం

న్యూఢిల్లీ : రాజస్థాన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కుంభకోణంపై 15 రోజుల్లోగా చర్యలు తీసుకోకపోతే ఈ నెలాఖరులోగా రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని కాంగ్రెస్ అసమ్మతి నేత సచిన్ పైలట్ తెలిపారు. రాజస్థాన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను రద్దు చేసి పునర్వ్యవస్థీకరించాలని, పరీక్ష ప్రశ్నపత్రం లీక్ బాధితులకు పరిహారం ఇవ్వాలని, గత బిజెపి ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి ఆరోపణలపై ఉన్నత స్థాయి విచారణ జరపాలని సచిన్ డిమాండ్ చేస్తున్నారు. జైపూర్‌లో వేలాది మంది పాల్గొన్న ర్యాలీతో సచిన్ నేతృత్వంలో ఈ నెల 11న ప్రారంభమైన అవినీతి వ్యతిరేక పాదయాత్ర సోమవారం ముగిసింది. ఈ సందర్భంగా సచిన్ మాట్లాడుతూ అవినీతిని ఎత్తి చూపుతూ ముఖ్యమంత్రికి అనేకసార్లు లేఖలు రాసినా ఫలితం లేదని విమర్శించారు. రాజస్థాన్‌లో ఈ ఏడాది చివర్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నందున ఆందోళన కాంగ్రెస్ ఐక్యతను ప్రభావితం చేయదా? అన్న ప్రశ్నకు సచిన్ స్పందిస్తూ, తాను వ్యక్తిగత ఆరోపణలు చేయలేదని అన్నారు. 2020లో సచిన్ నాయకత్వంలో దాదాపు 20 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు లేవనెత్తిన అల్లర్లను అధిగమించేందుకు మాజీ ముఖ్యమంత్రి, బిజెపి నేత వసుంధరా రాజే సింధియా తనకు సహాయం చేశారని ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ పేర్కొన్న తర్వాత సచిన్ తన వైఖరిని కఠినతరం చేశాడు. రాజస్థాన్ అంశంపై కాంగ్రెస్ హైకమాండ్ తీవ్ర గందరగోళంలో ఉంది

రూ.100 కోట్ల పరువు నష్టం కేసు.. మల్లికార్జున్ ఖర్గేకు పంజాబ్ కోర్టు సమన్లు

పంజాబ్ : కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు పంజాబ్ కోర్టు రూ.100 కోట్ల పరువు నష్టం కేసులో సమన్లు జారీ చేసింది. జులై 10న కోర్టు ముందు హాజరుకావాలని సంగ్రూర్ జిల్లా కోర్టు ఖర్గేను సోమవారం ఆదేశించింది. ఇటీవల జరిగిన కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఆర్‌ఎస్‌ఎస్ అనుబంధ సంస్థ విశ్వహిందూ విశ్వహిందూ పరిషత్ యువజన విభాగమైన బజరంగ్ దళ్‌ను బ్యాన్ చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. బజరంగ్ దళ్ అని పేరు పెట్టి, కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో మెజారిటీ లేదా మైనారిటీ వర్గాల మధ్య శత్రుత్వం లేదా ద్వేషాన్ని ప్రోత్సహించే సంస్థలను నిషేధిస్తామని హామీ ఇచ్చింది. నిషేధిత ఇస్లామిక్ సంస్థ పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (పిఎఫ్‌ఐ)తో బజరంగ్‌దళ్‌ను పోల్చినందుకు 'బజరంగ్ దళ్ హిందుస్థాన్' సంస్థ అధ్యక్షుడు హితేష్ భరద్వాజ్... మల్లికార్జున ఖర్గేపై పరువు నష్టం కేసు వేశారు.

ఇంటర్ పరీక్షలో తప్పినందుకు విద్యార్థి ఆత్మహత్య

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

ఇంటర్ పరీక్షలో ఫెయిల్ అయ్యానని మనస్థాపానికి గురై విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం బస్వరాజ్‌పల్లి గ్రామంలో సోమవారం జరిగింది. వివరాల్లోకెళ్తే... బస్వరాజ్‌పల్లికి చెందిన అంబటి రాకేశ్ (19) హన్మకొండలో ఓ ప్రయివేటు కళాశాలలో ఇంటర్ చదువుతున్నాడు. ఇటీవల విడుదలైన ఇంటర్ పరీక్ష ఫలితాల్లో ఫెయిల్ అయ్యానని మనస్థాపానికి గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. రాకేశ్ తల్లిదండ్రులు ఉదయం ఉపాధి పనులకు వెళ్లి వచ్చేసరికి ఉరి వేసుకొని చనిపోయాడు.

పసుపు ధర పతనం

ప్రజాశక్తి- పెదబయలు (అల్లూరి సీతారామరాజు జిల్లా)

మండల కేంద్రంలో సోమవారం జరిగిన వారపు సంతలో పసుపు ధర భారీగా తగ్గింది. మూడు వారాల క్రితం కిలో పసుపు రూ.60 ఉండగా ఈ వారం రూ.40లకే విక్రయాలు జరిగాయి. దళారులు సిండికేట్‌గా మారడంతో ధరలు భారీగా తగ్గుతున్నాయి. మారుమూల ప్రాంతాల నుండి గిరిజనులు వాహనాల్లో సంతకు తెచ్చిన పసుపునకు గిట్టుబాటు ధర లేక పోవడంతో దిక్కుతోచని స్థితిలో గిరిజనులు ఆందోళన చెందారు. కనీసం రవాణా చార్జీలు కూడా రాలేదని వాపోయారు.

అధికారులు దళారుల మోసాలను అరికట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పసుపును జిసిసి కొనుగోలు చేయాలని సిపిఎం, గిరిజన సంఘాలు పలుమార్లు పెద్ద ఎత్తున ఆందోళనలు చేసి అధికారులకు వినతి పత్రాలు సమర్పించినా కనీసం స్పందించ లేదన్నారు.

यूनियन बैंक ऑफ इंडिया / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా Andhra Corporation
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పొన్నూరు బ్రాంచి
యస్‌పిపి రోడ్డు, డోర్ నెం.17-14-21, పొన్నూరు-522124. ☎ 08643 245567

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా ఋణగ్రహీతలు / సహపూచీదారులు / తనఖాదారులు / హామీదారులుకు నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా ఈ దిగువ పేర్కొనబడిన **{ఋణగ్రహీతలు / సహపూచీదారులు / తనఖాదారులు / హామీదారులు}: 1) మెస్సర్స్ జైత్ర ప్లాస్టిక్ స్క్రాప్ ఇండస్ట్రీ, యజమాని: దాసరి శివనాగ మల్లేశ్వరరావు,** వినాయక టెంపుల్ దగ్గర, కట్టంపూడి డొంక, జిబిసి రోడ్డు, పొన్నూరు. **2) శ్రీ దాసరి సూర్యనారాయణ (సహ-ఋణగ్రహీత), తండ్రి: సాంబయ్య,** డి.నెం.1-33, కసుకర్రు పోస్ట్, పొన్నూరు మండలం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522122 నుండి సెక్యూరిటీ క్రెడిటార్ అనగా **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పొన్నూరు శాఖకు 28.02.2023 తేదీనాటికి చెల్లించవలసిన బకాయిమొత్తము రూ.29,22,285/- (అక్షరాల ఇరవై తొమ్మిది లక్షల ఇరవై రెండు వేల రెండు వందల ఎనభై ఐదు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ** మరియు ఖర్చులు మొ॥నవి మొత్తమును రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన / ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను **"ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా"** మరియు **"అక్కడ ఏమున్నదో అది"** అనే ప్రాతిపదికన ఇ-వేలం ప్రక్రియలో **ది.25-05-2023** విక్రయించబడును.

సెక్యూర్డ్ ఆస్తుల యొక్క రిజర్వ్‌ధర: రిజర్వ్‌ధర : రూ.8,80,000/- (అక్షరాల ఎనిమిది లక్షల ఎనభై వేల రూపాయలు మాత్రమే) రిజర్వ్‌ధర కంటే తక్కువకు ఆస్తి విక్రయించబడదు. **చెల్లించవలసిన బయానా : రూ.88,000/- (అక్షరాల ఎనభై ఎనిమిది వేల రూపాయలు మాత్రమే). ఇ-వేలం ప్రక్రియలో బిడ్డింగ్ సమయంలో బిడ్ పెంపుదల : రూ.8,000/- (అక్షరాల ఎనిమిది వేల రూపాయలు మాత్రమే)**

స్థిరాస్తి యొక్క వివరణ

గుంటూరు జిల్లా, పొన్నూరు సబ్-జిల్లా రిజిస్ట్రేషన్, కసుకర్రు గ్రామము & పంచాయతీ, చింతలపూడి, సమీప డోర్ నెం.1-33, టౌన్ సర్వే నెం.18/3 నందు **శ్రీ దాసరి సూర్యనారాయణ** పేరునగల 217 చ॥గ॥ విస్తీర్ణముగల స్థలమునకు సంబంధించిన యావత్తు. **దీనికి హద్దులు: ఉత్తరం:** మేడిశెట్టి వాసుదేవరావు & షెడ్యూలు ఆస్తి 56.6 అ॥; **దక్షిణం:** చిల్లా కృష్ణమూర్తి 57.06 చ॥అ॥; **తూర్పు:** గురజాల శ్రీనివాసరావు గల్లీ 36 అ॥; **పడమర:** 12 అ॥ వెడల్పుగల ఉమ్మడి గల్లీ.

ఇ వేలం యొక్క తేదీ మరియు సమయం: 25-05-2023 మ॥ 3.00 గం॥ నుండి సా॥ 5.00 గం॥ల వరకు (ప్రతి 10 నిమిషాల అపరిమిత పొడిగింపులతో) ఇ-వేలం వెబ్‌సైట్: www.mstcecommerce.com

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు అందించిన వెబ్‌సైట్ లింక్ అనగా www.unionbankofindia.co.in నందు సందర్శించండి.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద దీనిని నోటీసుగా కూడా పరిగణించబడుతుంది. పైన తెలిపిన ఋణంకు సంబంధించి పైన పేర్కొన్న తేదీలో ఇ-వేలం విక్రయం నిర్వహించబడునని ఋణగ్రహీతలు / హామీదారులకు తెలియజేయడమైనది.

తేది : 09-05-2023
ప్రదేశం : పొన్నూరు
సం/- ఛీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

మహాపంచాయత్‌కు హాజరైన బృందాకరత్, తదితరులు

రైతుల భారీ మార్చ్

వేలాది మందితో కిసాన్ మహా పంచాయత్

- గ్రేటర్ నోయిడా రైతులకు న్యాయం చేయాలి
- ప్రభుత్వం మోసం చేసింది : బృందాకరత్
- పరిష్కారం లభించే వరకు ఉద్యమం : హన్నన్ మొల్లా

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

21 రోజులుగా ఆందోళన చేస్తున్న గ్రేటర్ నోయిడా రైతులు సోమవారం అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెఎస్) ఆధ్వర్యాన నోయిడా అథారిటీ అధికార కార్యాలయం ఎదుట కిసాన్ మహాపంచాయత్ నిర్వహించారు. ఇందులో 39 గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. పంచాయతీకి రైతులు జైత్‌పూర్ రౌండ్ బౌట్ నుంచి విప్రో రౌండ్‌బౌట్ మీదుగా పికెట్ ప్రదేశానికి చేరుకున్నారు.

ప్రభుత్వం మోసం చేసింది : బృందా కరత్

మహాపంచాయత్‌ని ఉద్దేశించి సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ పార్లమెంటు సభ్యులు బృందాకరత్ మాట్లాడుతూ స్థానిక రైతులకు ప్రభుత్వం, అధికారులు ద్రోహం చేశారని, వారికి సరైన హక్కులు, కనీస సౌకర్యాలు కల్పించలేదని అన్నారు. వారి అధీకృత భూమి కోసం రైతులు ఉద్యమిస్తున్నారని చెప్పారు. రైతుల హక్కుల కోసం తమ పార్టీ పోరాడుతోందని అన్నారు. ఐద్వా జాతీయ ప్రధాన కార్యదర్శి మరియం ధావలే, ఐద్వా ఢిల్లీ కార్యదర్శి ఆశాశర్మ మాట్లాడుతూ.. రైతుల ఉద్యమానికి, వారి డిమాండ్లకు ఐద్వా సంపూర్ణ మద్దతునిస్తుందని, పోరాటంలో వారికి అండగా నిలుస్తుందని చెప్పారు.

పరిష్కారం లభించే వరకు ఉద్యమం : హన్నన్ మొల్లా

మాజీ ఎంపి, ఎఐకెఎస్ ఉపాధ్యక్షులు హన్నన్ మొల్లా మాట్లాడుతూ రైతుల డిమాండ్లను గౌరవప్రదంగా పరిష్కరించే వరకు ఉద్యమం కొనసాగుతుందని తెలిపారు. కిసాన్ సభ జిల్లా కార్యదర్శి రూపేష్ వర్మ, కన్వీనర్ వీర్ సింగ్ నగర్, సిఐటియు జిల్లా అధ్యక్షులు గంగేశ్వర్‌దత్ శర్మ మాట్లాడుతూ అధికార యంత్రాంగం రైతులకు అన్యాయం చేస్తోందని, రైతు హక్కుల పోరాటానికి సిఐటియు అండగా ఉంటుందన్నారు. కిసాన్ మహాపంచాయత్‌లో సిఐటియు నాయకులు రాంసాగర్, లతాసింగ్, పూనమ్ దేవి, ముఖేష్ కుమార్ రాఘవ్, గంగేశ్వర్ దత్ శర్మ, రామ్ స్వరత్, సునీల్ పండిత్, హుకమ్ సింగ్ తదితరుల ఆధ్వర్యాన పెద్ద సంఖ్యలో సిఐటియు కార్మికులు, కార్మికులు పాల్గొన్నారు. ఎస్‌పి నాయకులు ఫకీరచంద్, శ్యామ్ సింగ్ భాటి, జగ్బీర్ నంబర్దార్, కాంగ్రెస్ నాయకులు సుబేదార్ భాటి, రామ్ భాటి మహేంద్ర నగర్ పూనమ్ పండిట్, రాష్ట్రీయ లోక్ దళ్ నాయకులు అజిత్ డోలా, జనార్దన్ భాటి, కిసాన్ సభ జాతీయ కోశాధికారి కృష్ణ ప్రసాద్, సెంట్రల్ కమిటీ సభ్యుడు పుష్పేంద్ర త్యాగి, మనోజ్, కిసాన్ యూనియన్ అంబావత్ దినేష్ అంబావత, కిసాన్ సభ జిల్లా నాయకులు సహా పలు రాజకీయ పార్టీలు, సంఘాల సీనియర్ నాయకులు ప్రసంగించారు. వీధి వ్యాపారుల కార్మిక సంఘం నాయకులు రామశంకర్‌పాల్, అమిత్ రస్తోగి, హరి గుప్తా, ఐద్వా నాయకులు ఆశా యాదవ్, చందా బేగం, రేఖా చౌహాన్, గుడియా దేవి తదితరులు పాల్గొన్నారు.

నేతల గృహ నిర్బంధం

సమాజ్ వాదీ పార్టీ నాయకుడు ఇంద్ర ప్రధాన్, రైతు నాయకుడు సునీల్ ఫౌజీని పోలీసులు గృహ నిర్బంధంలో ఉంచారు. దీనిని రైతులు తీవ్రంగా ఖండించారు.

దేశద్రోహం కేసులో పదేళ్లు జైల్లో పెట్టాలనుకున్నారు !

- మిలటరీపై ఇమ్రాన్ ధ్వజం
- బెయిల్‌పై విచారణ నేడు

లాహోర్ : పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ ఆ దేశ సైన్యంపై తీవ్రంగా ధ్వజమెత్తారు. దేశద్రోహం కేసు కింద పదేళ్ళపాటు తనను జైల్లో పెట్టాలని పాక్ మిలటరీ కుట్ర పన్నిందని ఆయన ఆరోపించారు. తన శరీరంలో చివరి నెత్తుటి బొట్టు వరకు ఈ మోసగాళ్ళ కూటమికి వ్యతిరేకంగా పోరు సాగిస్తానని ప్రతిన బూనారు.. అసలైన స్వేచ్ఛ కోసం తన పోరాటం సాగుతుందన్నారు. అల్లా ముందు తప్ప మరెవరి ముందు తలవంచే ప్రసక్తే లేదన్నారు. "పూర్తిగా లండన్ కుట్ర బట్టబయలైంది. హింస సాకుతో వారు నన్ను జైల్లో పెట్టాలనుకున్నారు, న్యాయమూర్తులు, జ్యూరీల పాత్ర వారే పోషించాలనుకున్నారు. నా భార్యను జైల్లో పెట్టి నన్ను అవమానపరచాలనుకున్నారు." అని సోమవారం ఉదయం పలు ట్వీట్లు చేశారు. ప్రజల్లో భయాన్ని నెలకొల్పేందుకు వారు తీవ్రంగా ప్రయత్నించారని అన్నారు. ఇమ్రాన్ బెయిల్ పిటిషన్‌ను మంగళవారం లాహోర్ హైకోర్టు విచారించనుంది. ఆయనపై నమోదైన తీవ్రవాదం కేసులకు సంబంధించి బెయిల్‌పై మంగళవారం విచారణ చేపట్టనున్నారు. అల్ ఖదీర్ ట్రస్టు కేసులో ఖాన్ భార్యకు మే 23 వరకు ముందస్తు బెయిల్‌ను మంజూరు చేశారు. ఇమ్రాన్‌పై వందకు పైగా కేసులు వుండగా, ఆయన భార్య బుష్రాపై రెండు కేసులు తోషఖానా (బహుమతులు), అల్ ఖదీర్ ట్రస్టు అవినీతి కేసు నమోదయ్యాయి. ఇమ్రాన్‌కు ఇప్పటివరకు ఆరు కేసుల్లో తాత్కాలికంగా బెయిల్ మంజూరైంది.

వాతావరణ మార్పులకు చిన్నారులు బలవుతున్నారు : తల్లుల ఆవేదన

లండన్ : ప్రపంచవ్యాప్తంగా ఏర్పడుతున్న వాతావరణ మార్పుల వల్ల ఎంతోమంది చిన్నారులు బలవుతున్నారు. దీంతో ఆవేదనకు గురైన తల్లులు తమ చిన్నారులను కాపాడమని నిరసన బాట పట్టారు. ప్రపంచవ్యాప్తంగా మదర్స్‌డే జరుపుకోనున్న ముందురోజు మే 13వ తేదీ బ్రిటన్‌లో వందలాది మంది తల్లులు రోడ్డుపై బైఠాయించి.. తక్షణమే వాతావరణ మార్పుల నుండి పిలలను రక్షించేందుకు ప్రపంచ నేతలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనలు మదర్స్ రెబెలియన్ అనే సంస్థ ఆధ్వర్యంలో జరిగాయి. నిరసనకారులు లండన్‌లోని టేట్ మోడరన్ ఆర్ట్ గ్యాలరీ, మ్యూజియం ఆఫ్ లివర్‌పూల్, బార్న్‌స్టాపుల్ లైబ్రరీ వెలుపల నిరసనలు చేశారు. అలాగే బ్రైటన్‌లోని బ్లాక్ రాక్ బ్రాడ్‌వాక్ రోడ్డుపైనా, స్పానిష్ సిటీలోని విట్లీ బేలో, లేక్ జిల్లాలోని బార్బన్‌లో ఈ సంస్థ ఆధ్వర్యంలో గుంపులుగా ఏర్పడి తల్లులు రోడ్లపై నిరసనలు చేశారు. ఈ నిరసనల్లో 'సామాజికంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న పిల్లలందరికీ జీవించే హక్కు న్యాయమైంది' అంటూ తల్లులు నినాదాలు చేశారు. ఇక ఈ నిరసనలో పాల్గొన్న వైద్యురాలు, తల్లి అయిన మారిన్ మాట్లాడుతూ... 'వనరుల దోపిడీ వల్ల పర్యావరణం విధ్వంసం అవుతోంది. వేడి వాతావరణం నెలకొంటోంది. పర్యావరణంపై ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి. పర్యావరణాన్ని రక్షించదలచిన వారే.. రక్షించడం లేదు. ముఖ్యంగా దేశంలోని చిన్నారులను వీరు విస్మరిస్తున్నారు' అని ఆమె ఆవేదన చెందారు. ఈ సందర్భంగా మరో తల్లి ఫెంగ్ మాట్లాడుతూ... 'కొద్ది నెలల క్రితం మలేషియాలో వేడిగాలులు, వరదల సంభవించాయి. అప్పుడు అక్కడ ఉన్న మా బంధువుల పరిస్థితిని తలచుకుంటే నా గుండె బరువెక్కింది. వాతావరణ మార్పుల వల్ల కేవలం మా కుటుంబం మాత్రమే కాదు.. ఎంతోమంది బాధపడుతున్నారు' అని ఆమె అన్నారు.

పాలస్తీనియన్లకు, పాక్ కార్మిక లోకానికి సిఐటియు మద్దతు

- సంఘీభావంగా కార్యాచరణ చేపట్టాలని పిలుపు

న్యూఢిల్లీ : నబాకా 75వ దినోత్సవం సందర్భంగా పాలస్తీనియన్లకు సిఐటియు సంఘీభావాన్ని ప్రకటించింది. మరోవైపు పాకిస్తాన్‌లో కార్మికవర్గం చేస్తున్న పోరాటానికి మద్దతు తెలిపింది. ఈమేరకు విడివిడిగా ప్రకటనలు జారీ చేసింది.

పాలస్తీనియన్లకు సంఘీభావం

నబాకా 75వ దినోత్సవం సందర్భంగా, ఇజ్రాయిల్ ఆక్రమించుకున్న తమ భూభాగాల కోసం, వాటిపై హక్కు కోసం పాలస్తీనియన్లు జరుపుతున్న పోరాటానికి సిఐటియు సంఘీభావం ప్రకటించింది. 1948లో పాలస్తీనియన్లను వారి భూభాగాల నుంచి యూదులు బహిష్కరించడాన్ని ప్రస్తావిస్తూ అరబిక్‌లో నకాబా అని వాడతారు. అంటే విపత్తు అని అర్థం. మొత్తంగా 14లక్షలమంది పాలస్తీనియన్లలో దాదాపు 8లక్షలమంది నిర్వాసితులయ్యారు. ఈసారి నకాబా దినోత్సవాన్ని ఐక్యరాజ్య సమితి కూడా పాటించడం ఇదే మొదటిసారి. సామ్రాజ్యవాదులైన యూదులు పాలస్తీనియన్లపై ఆనాడు సాగించిన అమానవీయ చర్యలు ఈనాటికీ వివిధ రూపాల్లో కొనసాగుతునే వున్నాయని సిఐటియు విమర్శించింది. ప్రస్తుతం పాలస్తీనాపై ఇజ్రాయిల్ భీకరంగా దాడులు జరుపుతోంది. వందలాదిమంది పాలస్తీనియన్లను ఇజ్రాయిల్ మిలటరీ దారుణంగా చంపింది. ప్రస్తుత పరిస్థితుల్లో మరింత దూకుడుగా ఈ దాడులు సాగుతున్నాయి. ఈ తరుణంలో నకాబా 75వ వార్షికోత్సవం జరిగింది. ఇజ్రాయిల్ ఆక్రమణలకు తక్షణమే స్వస్తి చెప్పాలని, పాలస్తీనాకు విముక్తి కల్పించాలని సిఐటియు పునరుద్ఘాటించింది. పాలస్తీనా ప్రజలు, కార్మిక లోకానికి సంఘీభావాన్ని ప్రకటించింది. పాలస్తీనాకు సంఘీభావంగా కార్యాచరణను నిర్వహించాల్సిందిగా దేశ విదేశాల్లోని సభ్యులకు, అనుబంధ కార్మిక సంఘాలకు సిఐటియు విజ్ఞప్తి చేసింది.

పాకిస్తాన్ కార్మిక వర్గానికి మద్దతు

ప్రపంచ కార్మిక సంఘాల సమాఖ్య (డబ్ల్యుఎఫ్‌టియు)కు అనుబంధమైన ఎపిఎఫ్‌యుటియు నేతృత్వంలో పాకిస్తాన్ కార్మికులు దేశవ్యాప్తంగా సాగిస్తున్న పోరాటానికి సిఐటియు మద్దతు ప్రకటించింది. ద్రవ్యోల్బణ ప్రభావాన్ని తటస్థీకరించే రీతిలో కనీస వేతన హామీని సవరించాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. సామాజిక భద్రతా ప్రయోజనాలను నిర్వచించాలని, కార్మిక సంఘాల హక్కులకు రక్షణ కల్పించాలని కోరుతున్నారు. కనివినీ ఎరుగని రీతిలో ఆర్థిక సంక్షోభాన్ని ప్రస్తుతం పాక్ ఎదుర్కొంటోంది. పాక్ ప్రజలు అడ్డూ అదుపు లేకుండా పెరుగుతున్న ద్రవ్యోల్బణాన్ని, అధిక నిరుద్యోగం రేటు, ఉద్యోగాలు కోల్పోవడం, వాస్తవ వేతనాలు క్షీణించడం వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారు. వారి డిమాండ్లను సిఐటియు పూర్తిగా సమర్థిస్తోంది. పాక్ ప్రభుత్వం ధ్రువీకరించిన ఐఎల్‌వి నిబంధనలను తక్షణమే అమలు చేయాలని కోరుతోంది. కార్మిక సంఘ హక్కుల్లో జోక్యం చేసుకోవడాన్ని తక్షణమే ఆపాలని కోరుతోంది. పాక్ కార్మిక వర్గానికి సంఘీభావంగా కార్యాచరణ చేపట్టాల్సిందిగా తన సభ్యులకు పిలుపునిచ్చింది. ఈ మేరకు సిఐటియు జాతీయ కార్యదర్శి, అంతర్జాతీయ వ్యవహారాల విభాగం అధినేత స్వదేశ్ దేవ్ రాయ్ ప్రకటన జారీ చేశారు.

థాయిలాండ్‌లో ప్రతిపక్షాలకే పట్టం

- సైనిక అనుకూల పార్టీలకు షాక్
- ఆరు పార్టీలతో సంకీర్ణ ప్రభుత్వం: పిటా

బ్యాంకాక్ : ఆదివారం జరిగిన థాయిలాండ్ సార్వత్రిక ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీ మూవ్ ఫార్వర్డ్ విజయం సాధించింది. సైన్యం కనుసన్నల్లో నడిచిన అధికార పార్టీని థాయి ప్రజలు నిర్ద్వంద్వంగా తిరస్కరించారు. థాయి ఎన్నికల సంఘం ఫలితాలను ప్రకటించిన వెంటనే మూవ్ ఫార్వర్డ్ పార్టీ నేత పిటా లింజారోన్రట్ మాట్లాడుతూ, తాను ప్రధానిగా ఆరు ప్రతిపక్ష పార్టీల సంకీర్ణ కూటమి ప్రభుత్వం ఏర్పడబోతుందని సోమవారం ప్రకటించారు. ఫియు థాయి ఫ్యామిలీ పెద్ద అయిన షినవ్రతను ఆయన కలుసుకున్నారు. ఈ కూటమికి మొత్తం 309 మంది ఎంపీలు ఉన్నారు. పిటా నేతృత్వంలోని మూవ్ ఫార్వర్డ్ పార్టీకి 151 మంది ఎంపీలు, నియోజకవర్గాల నుంచి 112 మంది, పార్టీ జాబితా నుంచి 39 మంది ప్రతినిధులు ఎన్నికయ్యారు. దాదాపు దశాబ్ద కాలం సైనిక మద్దతుతో సాగిన పాలనను ప్రజలు తిరస్కరించారు. 2014లో కుట్రతో అధికారంలోకి వచ్చిన ప్రధాని ప్రయుత్ చాన్ ఓచా ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపారు. . ఫూ థాయి పార్టీకన్నా మూవ్ ఫార్వర్డ్ పార్టీ (ఎంఎఫ్‌పి) కి స్వల్ప ఆధిక్యత లభించింది. ఎంఎఫ్‌పి నేత పిటా లిమ్జారోన్‌రాత్ ప్రభుత్వ ఏర్పాటులో కీలక పాత్ర పోషించనున్నారు. 42ఏళ్ళ పిటా తన ప్రచారంతో యువతను బాగా ఆకర్షించారు. థాయి రాజకీయ చరిత్రను తిరగరాస్తామని ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చారు. అయితే ఈ ఎన్నికల్లో విజేత కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందనే హామీ ఏమీ లేదు. ఎందుకంటే 500 స్థానాలు కలిగిన ప్రతినిధుల సభ, 250 స్థానాలు కలిగిన సెనెట్ సంయుక్త సమావేశం జులైలో జరుగుతుంది. ఆ సమావేశంలో కొత్త ప్రధానిని ఎన్నుకుంటారు. అయితే ఈ ప్రక్రియ అంతా కూడా అప్రజాస్వామికంగానే వుంటుంది. ఎన్నికవడం కన్నా సెనెటర్లలో చాలామందిని మిలటరీ నియమించడమే ఇందుకు కారణం. ఆదివారం నాటి ఓటింగ్‌లో దాదాపు 75శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మూవ్ ఫార్వర్డ్ పార్టీకి 24శాతం ఓట్లు లభించాయి. ఫూ థాయి పార్టీకి ఒక శాతం తక్కువగా 23శాతం ఓట్లు లభించాయి.

50 శాతం ఓట్లు సాధనలో ఎర్డోగన్ విఫలం

28న రెండో రౌండ్ ఎన్నికలు

అంకారా : టర్కీ అధ్యక్ష ఎన్నికల్లో యాభై శాతం ఓట్లు ఎవరికీ లభించకపోవడంతో మొదటి రెండు స్థానాల్లో నిలిచిన అభ్యర్థులు ఈ నెల 28న జరిగే రెండో రౌండ్ ఎన్నికల్లో ముఖాముఖి తలపడనున్నారు. టర్కీ ఎన్నికల చీఫ్ అహ్మద్ యానర్ సోమవారం మీడియాతో మాట్లాడుతూ, స్పష్టమైన విజయం సాధించడానికి అవసరమైనంత మెజారిటీ ప్రస్తుత అధ్యక్షుడు ఎర్డోగన్‌కు రాకపోవడంతో రెండో రౌండ్ అవసరమైందని తెలిపింది. విదేశీ ఓట్లు లెక్కించనివి ఇంకా 35,874 వున్నాయని, వాటిని పరిగణనలోకి తీసుకున్నా విజయానికి అవసరమైన మెజారిటీ ఎవరికీ వచ్చే పరిస్థితి లేదని ఆయన అన్నారు. ప్రాథమిక ఫలితాల ప్రకారం, ఎర్డోగన్‌కు 49.51శాతం ఓట్లు వచ్చాయి. ఆయన ప్రధాన ప్రత్యర్థి కెమల్ కిలికడరొగ్లూకు 44.88శాతం ఓట్లు మాత్రమే లభించాయి. ఇక మూడవ అభ్యర్థి సినాన్ ఒగన్‌కు 5.17శాతం ఓట్లు వచ్చాయి. ప్రస్తుతం లెక్కించని ఓట్లన్నీ ఎర్డోగన్‌కే వచ్చినా కూడా ఆయన ఓట్ల శాతం 49.54శాతానికి పెరుగుతుందని యానర్ తెలిపారు. ఈ పరిస్థితుల్లో రెండో రౌండ్ నిర్వహించడం అనివార్యమైందన్నారు. ఇప్పటికి రెండు దశాబ్దాలకు పైగా సాగిన ఎర్డోగన్ పాలనలో జీవన వ్యయ సంక్షోభం పెరిగింది. ప్రభుత్వ పాలనలో అవకతవకల పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అయినప్పటికీ రెండో రౌండ్‌లో తన కూటమితో కలిసి ఎర్డోగన్ పార్లమెంట్‌పై పట్టు సాధించే స్థితిలోనే వున్నారు. టర్కీ ఫలితాల పట్ల పశ్చిమ దేశాలు, విదేశీ పెట్టుబడిదారులు ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నారు. సిరియాలో యుద్ధం, యూరప్‌లో వలసలు వెల్లువెత్తడం, ఉక్రెయిన్ ధాన్యాల ఎగుమతులు, నాటో విస్తరణ వంటి విషయాల్లో టర్కీ కీలక పాత్ర పోషించడమే ఇందుకు కారణం.

జి 7 సదస్సును నిరసిస్తూ జపనీయుల ర్యాలీ

హిరోషిమా : జి 7 దేశాల శిఖరాగ్ర సమావేశాన్ని నిరసిస్తూ వందలాదిమంది జపనీయులు సోమవారం ఇక్కడ హిరోషిమా పీస్ మెమోరియల్ పార్క్ వద్ద ప్రదర్శన నిర్వహించారు. "యుద్ధ సహచరులకు స్థానం లేదు, జి7 సమావేశం వద్దు" అని రాసివున్న ప్లకార్డులు వారు ప్రదర్శించారు. అణ్వాయుధాలను రూపుమాపాలని శాంతి సందేశాన్ని ఈ సమావేశం ద్వారా పంపనున్నట్లు జపాన్ ప్రభుత్వం చెబుతోంది, అదే సమయంలో దేశ భద్రత కోసం అణ్వాయుధాలపై ఆధారపడాలని కోరుతోంది. ఈ రెండు పరస్పర విరుద్ధాలని జపాన్ సివిక్ గ్రూపు పీస్ డిపో ప్రతినిధి ఇచిరో యువాసా వ్యాఖ్యానించారు. ర్యాలీ సందర్భంగా ఆయన ప్రసంగించారు. హిరోషిమా అణు బాంబు దాడిని ఇక ఎంతోకాలం రాజకీయాలకు ఉపయోగించుకోలేరని అన్నారు. ప్రపంచం యావత్ శాంతి మంత్రాన్ని పఠించక తప్పదని మరో పౌరుడు వ్యాఖ్యానించారు. యుద్ధ సమయంలో ఇతర దేశాలపై పాల్పడిన అత్యాచారాలకు జపాన్ క్షమాపణ చెప్పాలని కోరారు.

సిఎం కుర్చీ కోసం కుస్తీ

(మొదటి పేజీ తరువాయి)

డిసెంబర్ 17న, ఛత్తీస్‌ఘర్‌లో వచ్చే సంవత్సరం జనవరి 3న, మధ్యప్రదేశ్‌లో జనవరి 6న ఆయా శాసనసభల కాలపరిమితి ముగుస్తుంది. రాజస్థాన్ శాసనసభ కాలపరిమితి జనవరి 14న, తెలంగాణ శాసనసభ కాలపరిమితి జనవరి 16న ముగియనుంది. ఈ రాష్ట్రాల్లో జరిగే ఎన్నికలకు ఇంకా షెడ్యూల్ విడుదల కానప్పటికీ అన్ని రాష్ట్రాలలోనూ నవంబర్-డిసెంబర్ మధ్య కాలంలో పోలింగ్ జరుగుతుందని అంచనా. నరేంద్ర మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వాన్ని ఓడించి, లోక్‌సభ ఎన్నికల్లో సత్తా చాటాలని తహతహలాడుతున్న కాంగ్రెస్ పార్టీని మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో నెలకొన్న అంతర్గత కుమ్ములాటలు కలవరపెడుతున్నాయి. వీటిని అధిగమించి పార్టీ విజయ తీరాలకు చేరుతుందా అనేది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న.

మధ్యప్రదేశ్‌లో అధికార బిజెపి, ప్రతిపక్ష కాంగ్రెస్ మధ్య నువ్వా నేనా అనే రీతిలో పోరు జరిగే అవకాశం ఉంది. ఆ రాష్ట్ర శాసనసభలో 230 స్థానాలు ఉన్నాయి. కమల్‌నాథ్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పతనమైన నాలుగు సంవత్సరాల తర్వాత అక్కడ ఎన్నికలు జరుగుతున్నాయి. గత ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పటికీ కాంగ్రెస్ నేత జ్యోతిరాదిత్య సింధియా తిరుగుబాటు చేయడంతో సర్కారు పతనమైంది. శివరాజ్‌సింగ్ చౌహాన్ నాయకత్వాన బిజెపి ప్రభుత్వం ఏర్పడింది.

రెండు వందల స్థానాలున్న రాజస్థాన్‌లో అశోక్ గెహ్లాట్ నేతృత్వంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం స్థిరంగానే కొనసాగుతోంది. ముఖ్యమంత్రి గెహ్లాట్, మాజీ ఉప ముఖ్యమంత్రి సచిన్ పైలెట్ మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోంది. అంతర్గత కుమ్ములాటలు పార్టీ అధినాయకత్వాన్ని కలవరపెడుతున్నాయి. ఎప్పటికప్పుడు ఇద్దరు నేతల మధ్య సయోధ్య కుదురుస్తూ ప్రభుత్వాన్ని నెట్టుకొస్తున్నారు. గెహ్లాట్ ముఖ్యమంత్రి అయినప్పటి నుండి పైలెట్‌తో విభేదాలు కొనసాగుతూనే ఉన్నాయి. మధ్యప్రదేశ్‌లో మాదిరిగానే రాజస్థాన్‌లో కూడా బిజెపి, కాంగ్రెస్ మధ్య హోరాహోరీ పోరు సాగే అవకాశం ఉంది.

ఛత్తీస్‌గఢ్‌లో కూడా కాంగ్రెస్‌ను గ్రూపుల పోరు కలవరపెడుతూనే ఉంది. 2018 ఎన్నికల్లో భూపేష్ భాగల్ నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగా ఆయనకు, ఆరోగ్య మంత్రి టిఎస్ సింగ్ దేవ్‌కు మధ్య ఏ మాత్రం పొసగడం లేదు. 90 స్థానాలున్న శాసనసభలో కాంగ్రెస్ 68 సీట్లతో తిరుగులేని ఆధిపత్యం కనబరచినా పార్టీలో లుకలుకలు చీకాకు తెప్పిస్తున్నాయి. బిజెపి విషయానికి వస్తే సుదీర్ఘ కాలం పాటు రాష్ట్రానికి నేతృత్వం వహించిన రమణ్ సింగ్ పైనే ఆ పార్టీ ఆధారపడుతోంది. ఎన్నికలకు ముందు సీనియర్ గిరిజన నేత నందకుమార్ శాయ్ పార్టీకి గుడ్‌బై చెప్పడం ఆ పార్టీకి గట్టి ఎదురు దెబ్బగా భావించవచ్చు.

ఇక తెలంగాణలో అధికార బిఆర్ఎస్, ప్రతిపక్ష కాంగ్రెస్, బిజెపి మధ్య త్రిముఖ పోటీ నెలకొంది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా విస్తరించి, జాతీయ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించేందుకు టిఆర్ఎస్ ప్రయత్నిస్తోంది. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై సమరశంఖం పూరించిన టిఆర్ఎస్ అధినేత, తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ ఇప్పటికే పలువురు జాతీయ ప్రతిపక్ష నేతలతో సమాలోచనలు జరిపారు.

ఇక మిజోరంలో అధికారంలో ఉన్న మిజో నేషనల్ ఫ్రంట్ (ఎంఎన్ఎఫ్) కేంద్రంలో ఎన్‌డిఎలోనూ, రాష్ట్రంలో బిజెపి నేతృత్వంలోని ఎన్ఇడిఎలోనూ భాగస్వామిగా కొనసాగుతోంది. రాష్ట్రంలో మరోసారి అధికారాన్ని కైవసం చేసుకోవాలని ఆ పార్టీ ఉవ్విళ్లూరుతోంది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఎన్ఎఫ్ 26 స్థానాలు (మొత్తం స్థానాలు 40) గెలుచుకొని అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్‌కు కేవలం ఐదు సీట్లు మాత్రమే దక్కాయి. రాష్ట్రంలో బిజెపి మొదటిసారిగా ఖాతా తెరిచింది.

మణిపూర్ విభజనకు కేంద్రం వ్యతిరేకం

- సిఎం బీరెన్ సింగ్

ఇంఫాల్ : మణిపూర్‌ను జాతి ప్రాతిపదికన విభజించడాన్ని కేంద్ర ప్రభుత్వం తోసిపుచ్చిందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్.బీరెన్ సింగ్ తెలిపారు. సోమవారం ఇక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆదివారం కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో న్యూఢిల్లీలో భేటీ అయినట్లు చెప్పారు. రాష్ట్రంలో జరిగిన సంఘటనలపై అమిత్ షా విచారం వ్యక్తం చేసినట్లు తెలిపారు. అక్రమంగా ఆయుధాలు కలిగి ఉన్నందుకు సస్పెన్షన్ ఆఫ్ ఆపరేషన్స్ (ఎస్ఒఒ) ఒప్పందం ప్రకారం ఆందోళనకారులపై కఠిన చర్యలు తీసుకుంటామని సిఎం చెప్పారు. రాష్ట్ర ప్రాదేశిక సమగ్రతపై రాజీ పడబోమని స్పష్టం చేశారు. ఈ నెల 3 నుంచి కొన్ని రోజుల పాటు రాష్ట్రంలో గిరిజనేతరులైన మెయిటీలకు, గిరిజనులైన కుకిలకు మధ్య తీవ్రస్థాయిలో ఘర్షణలు చెలరేగిన సంగతి తెలిసిందే. ఈ ఘర్షణల్లో 70 మంది మరణించగా, వందలాదిమంది గాయపడ్డారు. సుమారు 1,700 ఇళ్లు ధ్వంసమయ్యాయి. కుకిలకు ప్రత్యేక అడ్మినిస్ట్రేటివ్ జోన్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ వచ్చింది. రాష్ట్రంలో ఉన్న కుకి-చిన్-జోమి ప్రాంతాలను మిజోరంలో విలీనం చేయాలని కూడా కొంతమంది డిమాండ్ చేస్తున్నారు. ఈ డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం తిరస్కరించిందని ముఖ్యమంత్రి తెలిపారు.

ఈ మీడియా సమావేశంలో మంత్రులు తొంగం బిశ్వజిత్, యుమ్నం ఖేమ్‌చంద్, గోవిందాస్ కొంతౌజం, సమ్ రంజన్ కూడా పాల్గొన్నారు. వీరు కూడా ముఖ్యమంత్రితో పాటు న్యూఢిల్లీ వెళ్లారు.

చట్టాలు సక్రమంగా ఉంటే న్యాయవ్యవస్థ అతిక్రమించే అవకాశం ఉండదు

అమిత్‌షా

న్యూఢిల్లీ : చట్టాలు సక్రమంగా ఉంటే న్యాయవ్యవస్థ వాటిని అతిక్రమించే అవకాశం ఉండదని కేంద్ర హోం మంత్రి అమిత్ షా వ్యాఖ్యానించారు. సాధ్యమైనంత వరకూ చట్టాలను సరళమైన, స్పష్టమైన పదాలతో రూపొందించాలని అన్నారు. 'వచ్చే 25 ఏళ్ల వరకూ కోర్టులు జోక్యం చేసుకునే అవసరం లేకుండా చట్టాన్ని తయారు చేస్తే అది ఒక ఉత్తమ చట్టం అవుతుంది' అని వ్యాఖ్యానించారు. చట్టాలను ఇంగ్లీష్‌లో రూపొందించబడినందున, చట్టాలను తయారు చేసే సమయంలో చాలాసార్లు మన శాసనకర్త ఉద్దేశం ఇంగ్లీష్ అనుమవాదంలో ప్రతిబింబించలేదని అన్నారు. పార్లమెంట్, రాష్ట్ర శాసనసభలు, వివిధ మంత్రిత్వ శాఖలు, చట్టబద్ధమైన సంస్థలు, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులకు సోమవారం శాసన ముసాయిదాపై శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమంలో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, కేంద్ర మంత్రులు ప్రహ్లాద్ జోషి, అర్జున్ రామ్ మేఘవాల్, కేంద్ర హోంశాఖ కార్యదర్శి అజయ్ కుమార్ భల్లా పాల్గొన్నారు. చట్టాల తయారీ ప్రజాస్వామ్యంలో కీలకమైన అంశమని, దాని గురించి అవగాహన లేకపోవడం చట్టాలను నిర్వీర్యం చేయడమే కాకుండా మొత్తం ప్రజాస్వామ్య వ్యవస్థను నిర్వీర్యం చేసిందని, ఇది న్యాయవ్యవస్థ పనితీరును కూడా ప్రభావితం చేసిందని అమిత్ షా చెప్పారు.

14కు పెరిగిన కల్తీ మద్యం మరణాలు

- మృతులకు రూ 10 లక్షల పరిహారం
- ఎస్‌పి, డిప్యూటీ ఎస్‌పిల సస్పెన్షన్

చెన్నై : తమిళనాడులోని విల్లుపురం, చెంగల్‌పట్టు జిల్లాల్లో 14 మంది కల్తీ మద్యం కారణంగా మరణించిన కేసును క్రైం బ్రాంచ్(సిబి)-సిఐడికి బదిలీ చేస్తున్నట్లు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ సోమవారం ప్రకటించారు. విల్లుపురం పోలీస్ సూపరింటెండెంట్ (ఎస్‌పి) ఎన్.శ్రీనాథ, పళని డిప్యూటీ ఎస్‌పి (పిఇడబ్ల్యు), చెంగల్‌పట్టు డిప్యూటీ ఎస్‌పి (పిఇడబ్ల్యు)లను సస్పెండ్ చేసినట్లు సిఎం ప్రకటించారు. చెంగల్‌పట్టు ఎస్‌పి ఎ.ప్రదీప్‌లను బదిలీ చేసినట్లు చెప్పారు. విల్లుపురం ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుల్ని సిఎం పరామర్శించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ రెండు సంఘటనల్లో భాగస్వామ్యం ఉన్న నిందితుల్ని అరెస్టు చేస్తామని చెప్పారు. కల్తీ మద్యం తయారీలో ఇండస్ట్రియల్ మిథనాల్‌ను ఉపయోగించినట్లు ప్రాథమిక విచారణలు సూచిస్తున్నాయని స్టాలిన్ తెలిపారు. కల్తీ మద్యాన్ని టెస్మాక్ సీసాల్లో ప్యాక్ చేసి విక్రయిస్తున్నారని చెప్పారు. ఈ రెండు సంఘటనల్లోనూ మరణించిన వారిపై ఆధారపడిన కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున, విల్లుపురం, పుదుచ్చేరి ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారికి రూ.50 వేల చొప్పున పరిహారాన్ని ప్రకటించారు. సోమవారం ఉదయం ముందుగా విల్లుపురంలోని సీనియర్ పోలీస్ అధికారులతో ముఖ్యమంత్రి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. కల్తీ మద్యం తయారీ, విక్రయాలను అరికట్టడానికి కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

విల్లుపురం జిల్లా , చెంగల్‌పట్టు జిల్లాల్లో సంభవించిన కల్తీ మద్యం మరణాల సంఖ్య సోమవారానికి 14కు చేరింది. వివిధ ఆసుపత్రుల్లో 51 మంది చికిత్స పొందుతున్నారు. విల్లుపురం జిల్లాలోని ఎక్కియర్కుప్పం మత్స్యకార గ్రామంలో తొమ్మిది మంది మరణించారు. 40 మందికి పైగా విల్లుపురంలోని ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. చెంగల్‌పట్టు జిల్లా పెరంకరనై గ్రామంలో కల్తీ మద్యం తాగి ఐదుగురు మరణించగా, ఏడుగురు చెంగల్‌పట్టు ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

రెజ్లర్లకు మద్దతు తెలుపుతున్న సత్యపాల్ మాలిక్

అంతర్జాతీయ స్థాయికి ఆందోళన

(మొదటి పేజీ తరువాయి)

మా ధర్నా ప్రాంగణం దాదాపు జైలుగా మారుతున్నట్లు భావిస్తున్నాం. అందువల్ల, మేము మరింతమంది ప్రజలకు చేరువ కావాలని కోరుకుంటున్నాం. ఇది మహిళా రెజ్లర్ల గురించి మాత్రమే కాదు. ఇది దేశంలోని ప్రతి ఒక్క కుమార్తె గురించి. ఈ రోజు, మేము కన్నాట్ ప్లేస్‌కి వెళ్లి, మేము ఎందుకు వీధుల్లో ఉన్నామో ప్రజలకు చెప్పాం. న్యాయం కోసం మా పోరాటంలో వారి మద్దతు కోరాలని నిర్ణయించుకున్నాం" అని వినేష్ అన్నారు. ఆదివారం రాత్రి తమ ఆందోళనను కించపరచడానికి కొన్ని శక్తులు ప్రయత్నించాయని విమర్శించారు. "కొందరు మా నిరసనను భంగపరిచేందుకు ప్రయత్నించారు. నిరసన ప్రదేశానికి పరుపులను తీసుకొస్తున్నప్పుడు ఇది జరిగింది" అని చెప్పారు. "మమ్మల్ని వెంబడిస్తున్నారు. కొందరు రికార్డింగ్ చేస్తారు. ఫోటోలను క్లిక్ చేశారు. మేము వారిని ఆపేయాలని అడిగినా వినరు. కొంతమంది గుర్తుతెలియని మహిళలు కూడా మాతోపాటు టెంట్‌లో నిద్రించడానికి ప్రయత్నించారు" అని వినేష్ పేర్కొన్నారు. తమకు చెడ్డపేరు తేవడానికి కుట్ర జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. "ఈ నెల 21ని (బ్రిజ్ భూషణ్‌పై చర్య కోసం) గడువుగా నిర్ణయించాం. ఎలాంటి నిర్ణయం తీసుకోకుంటే, ఆ తేదీ తరువాత మా ఆందోళనను ఉధృతం చేస్తాం' అని తెలిపారు.

డబ్ల్యుఎఫ్‌ఐ తాత్కాలిక ప్యానెల్ కు అన్ని పత్రాలను అందజేయండి : ఐఒఎ ఆదేశం

ఆర్థిక అంశాలతో సహా అధికారిక పత్రాలను తాత్కాలిక ప్యానెల్‌కు అందజేయాలని డబ్ల్యుఎఫ్‌ఐ సెక్రటరీ జనరల్‌కు ఈ నెల 12న రాసిన లేఖలో ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ (ఐఒఎ) కోరింది. అవుట్‌గోయింగ్ ఆఫీస్ బేరర్‌లకు ఫెడరేషన్ నిర్వహణలో ఎలాంటి పాత్ర ఉండదని స్పష్టం చేసింది. "ఇది (ప్రస్తుత డబ్ల్యుఎఫ్‌ఐ రద్దు) న్యాయం కోసం మా పోరాటంలో మొదటి అడుగు. మా పోరాటం సరైనదేనని స్పష్టం చేసింది. ఇది మాకు విజయం. మాకు న్యాయం జరిగే వరకు నిరసన కొనసాగిస్తాం" అని రెజ్లర్లు తెలిపారు. కొత్త డబ్ల్యుఎఫ్‌ఐ ఆఫీస్ బేరర్‌లను ఎన్నుకునే ప్రక్రియ 45 రోజుల వ్యవధిలో పూర్తవుతుందని, తిరిగి ఎన్నికైన సంస్థకే బాధ్యతలు అప్పగిస్తామని ఐఒఎ ముగ్గురు సభ్యుల తాత్కాలిక కమిటీ స్పష్టం చేసింది. "ఎన్నికలు జరిగిన తరువాత, పరిపాలనా అధికారాలు డబ్ల్యుఎఫ్‌ఐకి తిరిగి వెళ్తాయి. కొత్తగా ఎన్నికైన అధికారులు నిర్వహిస్తారు. ఇది తాత్కాలిక చర్య మాత్రమే. సమాఖ్య వ్యవహారాలను తాత్కాలికంగా నిర్వహించడం" అని ఒక అధికారి తెలిపారు.



నా నీడ

ఓ ఊరిలో రామ్ అనే అబ్బాయి ఉన్నాడు. పాఠశాలకు సెలవులు ఇవ్వటంతో హైదరాబాద్‌లో ఉన్న తాతయ్య వాళ్ల ఇంటికి వెళ్లాడు. అక్కడ ఇంటి పక్కనే ఉన్న గోపాల్‌తో పరిచయం ఏర్పడింది. కొద్ది రోజులకే మంచి స్నేహితులయ్యారు. వారి ఇంటికి సమీపంలో ఓ పార్కు ఉంది. ఓ రోజు అక్కడ ఆడుకునేందుకు వెళ్లారు. దారిలో రామ్‌కి ఓ చెట్టు కింద నీడ ఏడుస్తూ కనిపించింది. అది అచ్చం తనలాగే ఉంది.

రామ్ 'ఏయ్! నీడ, ఎందుకు ఏడుస్తున్నావు?' అని అడిగాడు.

'ఎందుకంటే... మీరందరూ కలర్ ఫుల్‌గా ఉన్నారు. మీ నీడలమైనా మేము ఎప్పుడూ నలుపు రంగులోనే ఉంటాం. అందుకే మమ్మల్ని ఎవరూ పట్టించుకోరు. మీ రంగుల ప్రపంచం చాలా బాగుంటుంది. మాకు అలా ఉండదు. మీలాగా మారాలంటే ఏం చేయాలి?' అని అడిగింది.

రామ్ 'ఓకే మై డియర్ షాడో, డోంట్ వర్రీ. నేను మీకు సొల్యూషన్ వెతుకుతాను. ఇప్పుడు నా స్నేహితుడు గోపాల్‌తో ఆడుకోవాలి' అని పార్కు వైపు పరుగుతీశాడు.

రామ్, గోపాల్‌ని కలిసి దారిలో జరిగింది చెప్పాడు. అప్పుడు గోపాల్ 'ఏంటి రామ్? నీ నీడ ఏడుస్తుందా? పద వెళ్లి చూద్దాం' అన్నాడు. ఇద్దరూ కలిసి చెట్టు దగ్గరకు వెళ్లారు. చెట్టు కింద కూర్చొని ఏడుస్తున్న రామ్ నీడను చూశాడు. గోపాల్ ఆశ్చర్యంగా నీడ దగ్గరకు వెళ్లగా.. ఇంతలో గోపాల్ భుజం మీద ఎవరో తడుతున్నట్లు అనిపించింది. వెంటనే వెనక్కు తిరిగి చూశాడు. గోపాల్‌కు తన నీడ కనిపించింది. భయంతో బిగ్గరగా కళ్లు మూసుకొని 'షాడో షాడో...' అని అరవడం మొదలుపెట్టాడు. అప్పుడు ఎవరో ముఖం మీద నీళ్లు చల్లడంతో కళ్లు తెరిచాడు రామ్. ఎదురుగా వాళ్ల అమ్మ కనిపించింది. ఎందుకు అరుస్తున్నావు? అని అడిగింది. రామ్ నిద్ర నుంచి తేరుకుని.. 'కల వచ్చింది మమ్మీ' అంటూ రామ్ సమాధానం ఇచ్చాడు.

- యార్లగడ్డ మౌర్య నాగ తేజ్,
5వ తరగతి, పోలీస్ పబ్లిక్ స్కూలు,
బెంగళూరు.

ఫ్యాషన్

- జి. పూజిత అంజన శ్రీ,
బొడ్డువానిపాలెం, కోరిశపాడు మండలం,
బాపట్ల జిల్లా.

చార్మినార్ భలే నచ్చింది



నేస్తాలు!

వేసవి సెలవుల్లో హైదరాబాదులో ఉన్న అక్క గారి ఇంటికి వెళ్లాను. అక్కడ హుస్సేన్ సాగర్ లేక్, చౌమ హల్లా ప్యాలెస్, సాలార్ జంగ్ మ్యూజియం, చార్మినార్‌లను చూశాను. చార్మినార్ ప్రాముఖ్యతను తెలుసుకున్నా. హైదరాబాద్‌లో అద్భుతమైన కట్టడం చార్మినార్. 1591లో అప్పటి నవాబ్ కులీ కుతుబ్ షా దీన్ని నిర్మించారు. చార్ మినార్ అంటే నాలుగు టవర్లని అర్థం వస్తుంది. చార్మినార్‌లో ఉండే ఒక్కో మినార్ అంటే ఒక్కో టవర్ సుమారు 50 మీటర్ల పొడవు ఉంటుంది. ఒక్కో మినార్‌లో వృత్తాకారంలో 150 వరకు మెట్లు ఉంటాయి. 1889లో చార్మినార్‌లోకి ఓ గడియారాన్ని చేర్చారు. చార్మినార్‌కు నైరుతి దిశలో రెండు వందల గజాల్లో మక్కా మసీదు ఉంది. దీనికి కేంద్ర వంపును నిర్మించడానికి ఇటుకలను మక్కా నుంచి తీసుకువచ్చారని చెబుతారు. చార్మినార్ సాయంత్రం సమయంలో మెరుస్తుంది. చార్మినార్ పైనుంచి హైదరాబాద్ అందమైన దృశ్యాలను చూడొచ్చు. కులీకుతుబ్ షా తన భార్య భాగమతి గౌరవార్థం ఈ చార్మినార్‌ను నిర్మించారని చరిత్ర చెబుతుంది.

1589లో చార్మినార్ నిర్మాణాన్ని ప్రారంభించారు. అప్పుడు దీనికి అయిన ఖర్చు రూ.9 లక్షలు. ఆ కాలంలో 2 లక్ష బంగారు నాణేలు. 30 అడుగుల పునాదితో ఈ మినార్‌లను నిర్మించారు. 1670లో మెరుపు వల్ల ఓ మినార్ కింద పడిపోయింది. మళ్లీ దాన్ని తిరిగి కట్టారు. గోల్కొండ నుంచి చార్మినార్ కింది వరకు ఓ రహస్య మార్గం కూడా ఉందని చెబుతారు. రాజు కుటుంబం తప్పించుకోవడానికే ఈ రహస్య మార్గం నిర్మించారని చెబుతారు. మీరు ఇంతవరకు చార్మినార్‌ను చూడకపోతే– హైదరాబాద్ వెళ్లినప్పుడు తప్పకుండా చూడండి.

- షేక్ వసీఖ్
9వ తరగతి,
యర్రగొండపాలెం,
ప్రకాశం జిల్లా.

బొమ్మరిల్లు



- పి.సంతోష్,
4వ తరగతి,
పెన్నలపాడు ప్రాథమిక పాఠశాల,
తొట్టంబేడు మండలం,
తిరుపతి జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

మీ కోసం



గోడలపై ఇంకు లేక పెన్నుతో గీసిన గీతలు పోవాలంటే.. నైల్‌పాలిష్ రిమూవర్‌ను కొంచెం దూదిపై వేసుకుని మరకలు ఉన్నచోట రుద్దాలి.

జీవన సౌరభం

గమ్యం స్థిరంగా ఉండాలి. మార్గం కచ్చితంగా నిర్ణయించుకోవాలి. ప్రయత్నం రాజీలేని ధోరణిలో సాగాలి. అప్పుడే విజయం మనదవుతుంది.

ఎండలు తీవ్రం .. జరభద్రం!

ఎండలు పెరిగిన క్రమంలో వడగాలికి వడదెబ్బ తగిలే ప్రమాదం ఉంది. అలసిపోయినట్లు అనిపించడం, కళ్లు తిరిగి కిందపడిపోవడం, మతి స్థిమితం కోల్పోవడం, వాంతులు వంటి సమస్యలు ముఖ్యంగా కనిపిస్తాయి. ఒక్కోసారి ప్రాణాలు కూడా కోల్పోయే ప్రమాదం ఉంది. ఈ పరిస్థితి వచ్చే వరకూ ఉండకుండా వెంటనే గమనించి కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే వడదెబ్బను ఎదుర్కోవచ్చు.

ఎండ బాగా తగిలినప్పుడు శరీర ఉష్ణోగ్రతను నియంత్రించే వ్యవస్థ బలహీనపడి వడదెబ్బకు గురవుతారు. చమట పోయదు. అప్పుడు ద్రవ పదార్థాలు ఎక్కువగా తాగుతూ శరీరాన్ని సమతులంగా ఉంచుకోవటం ద్వారా వడదెబ్బ నుంచి బయటపడొచ్చు. ఇంట్లో ఉన్నవారికి కూడా వడదెబ్బ తగులుతుంది. అందుకే తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

- ఎండ ఎక్కువగా ఉన్న సమయంలో బయటికి వెళ్లకూడదు. పగటిపూట 12 గంటల నుంచి 3 గంటల వరకు ఇంట్లోనే ఉండాలి. ఎండలో బయటకు వెళ్లవలసి వస్తే కొన్ని ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. బయలుదేరే ముందు ఒక గ్లాసు నిమ్మరసం, చల్లని పాలు, మజ్జిగ లేదా లస్సీని తీసుకోవాలి. – తల, చెవులను పూర్తి తెల్లని మెత్తని క్లాత్‌తో కప్పుకోవాలి. లేదా గొడుగు తప్పనిసరిగా వేసుకోవాలి.
- ఒక వాటర్ బాటిల్ తప్పనిసరిగా పెట్టుకోండి. ఈ నీళ్లలో కాస్త సాల్ట్, కొన్ని చుక్కల నిమ్మరసం కలిపితే మంచిది. ఏసీ నుంచి డైరెక్ట్‌గా ఎండలోకి వెళ్లవద్దు. అలాగే ఎండలో తిరిగివచ్చి డైరెక్ట్‌గా ఎసి గదికి వెళ్లవద్దు. కొంచెం సమయం తీసుకున్న తర్వాత వెళ్లాలి. తద్వారా శరీర ఉష్ణోగ్రత అదుపులో ఉంటుంది.
- వడదెబ్బ తగిలిన తం మళ్లీ ఎండలోకి వెళ్లకూడదు. విశ్రాంతి తీసుకోవాలి. వడదెబ్బ తగిలిన వ్యక్తిని చల్లని ప్రదేశంలోకి తీసుకెళ్లాలి. శరీరాన్ని ఐస్ లేదా నీటితో తుడవాలి. వెంటనే వైద్యుడి వద్దకు వెళ్లాలి. రోజుకు ఐదారు లీటర్లకు తగ్గకుండా నీరు తాగాలి.
- సమయానికి తగిన ఆహారం తీసుకోవాలి. అందులో త్వరగా జీర్ణం అయ్యే ఆకుకూరలు, పప్పు కూరలు ఉండాలి. నీరు శాతం అధికంగా ఉండే సొరకాయ, దోసకాయ, పొట్లకాయ వంటి కూరగాయలు తీసుకోవాలి. నూనె బాగా తగ్గించాలి.
- వదులైన కాటన్ దుస్తులు ధరించాలి. వేడి తగ్గుతుందని కూల్‌డ్రింక్స్ తాగకూడదు. వాటికి బదులు కొబ్బరి బోండాం, మజ్జిగ తాగండి. వడదెబ్బ వల్ల కళ్లు పొడిబారే అవకాశం ఉంది. కాబట్టి బయటకు వెళ్లేప్పుడు తప్పకుండా సన్‌గ్లాసెస్ పెట్టుకోవాలి.
- ఓఆర్ఎస్, గ్లూకోజ్ నీళ్లు కొంచెం కొంచెంగా తీసుకోవాలి. కీరదోస, పుచ్చకాయ ముక్కల్ని ఎక్కువగా తినాలి. దీనివల్ల శరీరానికి నీటితోపాటు పోషకాలు కూడా అందుతాయి. మలబద్ధక సమస్య కూడా తగ్గుతుంది. ఈ కాలంలో సలాడ్స్, తాజా కాయగూరలు, ఫ్రూట్ జ్యూస్‌లు తీసుకోవటం వల్ల మంచి ఫలితం ఉంటుంది.

ఎండకు మెడ నల్లగా మారుతుందా..

వేసవిలో మెడ రంగు మారిపోవడం చూస్తుంటాం. దీనికి అనేక కారణాలు ఉన్నాయి. ముఖ్యంగా మెడను సరిగ్గా శుభ్రం చేయకపోవడం వల్ల, శరీరంలో ఐరన్ తగ్గడం వల్ల మెడ నల్లగా మారుతుంది. స్థూలకాయం పెరగడం, ఇన్సులిన్ రెసిస్టెన్స్, జన్యుపరమైన కారణాలు, పీసీఓడీ సమస్య, పెర్ఫ్యూమ్ ఎక్కువగా వాడడం వల్ల అలర్జీలు, డయాబెటిస్, హైపో థైరాయిడిజం వల్ల కూడా మెడ నల్లబడుతూ ఉంటుంది. వేసవిలో వచ్చే ఈ సమస్యను ఇలా నివారించుకోవచ్చు.

- వేసవిలో మెడ నలుపును పోగొట్టుకోవాలంటే మెడపై స్కార్ఫ్‌తో కప్పుకోవాలి.
- ఒక గిన్నెలో టూత్‌పేస్ట్ తీసుకొని దానికి కొన్ని చుక్కల నిమ్మరసం వేసి బాగా కలపాలి. ఇప్పుడు ఈ పేస్ట్‌ని మెడలోని నల్లటి భాగంలో బాగా రాయాలి. 10 నిమిషాల పాటు అప్లై చేసుకుని, ఆపై శుభ్రమైన నీటితో మెడను కడగాలి. వారానికి రెండు సార్లు ఇలా అప్లై చేయడం వల్ల మెడ ముదురు రంగు పోతుంది.
- ఒక చెంచా శనగపిండిని తీసుకుని, దానికి చిటికెడు పసుపు వేసి, ఒక చెంచా పెరుగు వేసి బాగా కలిపి పేస్ట్‌లా చేసుకోవాలి. ఈ పేస్ట్‌ను మెడపై అప్లై చేసి 20 నిమిషాల పాటు అలాగే ఉంచాలి. 20 నిమిషాల తర్వాత, టవల్ లేదా మెత్తటి వస్త్రంతో మెడను శుభ్రంగా తుడవాలి. ఈ పేస్ట్‌ని వారానికి రెండు సార్లు అప్లై చేయడం వల్ల చర్మం రంగు మెరుగవుతుంది.
- యాంటీఆక్సిడెంట్ లక్షణాలతో కూడిన కలబంద జెల్‌ను మెడకు పట్టించి కొంతసేపు మసాజ్ చేయాలి. ఈ జెల్‌ను రాత్రి పూట రాసుకుంటే మంచిది. రాత్రంతా మెడపై జెల్ వదిలి ఉదయం కడగాలి.

ఆ లెటర్ ఫ్రేమ్ కట్టించి పెట్టుకున్నాను..

'ఉప్పెన' సినిమాతో తెలుగు ఇండస్ట్రీకి పరిచయమైన కృతిశెట్టి తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత విశేషాలు, సినిమా సంగతులను ముచ్చటించారు. 'ఇంట్లోవాళ్లు నన్ను ముద్దుగా 'బుంగి' అని పిలుస్తుంటారు. 'బంగార్రాజు'లో నేను పోషించిన పాత్రంటే మా నాన్నకు ఎంతో ఇష్టం. శివకార్తికేయన్, రామ్‌చరణ్ అంటే ఇష్టం. ఆలియా భట్ నాకు స్ఫూర్తి. ఆమె స్టోరీ సెలెక్షన్ బాగా నచ్చుతుంది. ఆరో తరగతిలో ఉన్నప్పుడే యాడ్స్‌లో నటించే అవకాశం వచ్చింది. చదువుకుంటూనే ప్రకటనలు చేసేదాన్ని. అప్పుడే హృతిక్‌రోషన్ 'సూపర్ 30'లో నటించే అవకాశం వచ్చింది. సోషల్ మీడియాలో నా ఫొటోలను చూసి, ఆడిషన్ చేసి 'ఉప్పెన'లో ఎంపిక చేశారు. 'శ్యామ్ సింగరాయ్'లో సిగరెట్ తాగే సీన్ కోసం మూడు రోజులు సిగరెట్ తాగడం ప్రాక్టీస్ చేసి ఆ సీన్‌లో నటించా. మా అమ్మ ఫ్యాషన్ డిజైనర్. షూటింగ్స్‌కు నాతో పాటు వస్తుంటుంది. ఇద్దరం కలిసే కథలు వింటుంటాం. పార్టీలు నాకు అస్సలు నచ్చవు. షూటింగ్ మధ్యలో బ్రేక్ దొరికితే.. అమ్మ, నేను ముంబైలో వాలిపోతాం. 'జయం'లోని 'రాను రానంటూనే సిన్నదో' పాట నేను స్కూల్‌లో ఉన్నప్పుడు మొదటిసారి విన్నా. చాలా బాగా నచ్చింది. ఆ పాట రీమిక్స్‌లో స్టెప్పులు వేసే అవకాశం రావడం ఆనందంగా అనిపించింది. యాక్షన్ పాత్రలో నటించాలనేది నా కల. అందుకే మార్షల్ ఆర్ట్స్ నేర్చుకుంటున్నా. 'ఉప్పెన' చూసి చిరంజీవి గారు నాకొక గిఫ్ట్, లెటర్ పంపించారు. ఆ లెటర్‌లో 'యూ ఆర్ ఏ బోర్న్ స్టార్' అని రాసుంది. అది చూసి నేను కాస్త భావోద్వేగానికి గురయ్యాను. ఆ లెటర్‌ను ఫ్రేమ్ కట్టించి ఇంట్లో పెట్టుకున్నా.' అని వివరించారు.

దుబాయ్‌లో నంది అవార్డుల ప్రదానం

ఏపి, తెలంగాణా రాష్ట్రాల ప్రభుత్వ సహాయ సహకారంతో 'తెలంగాణ ఫిలిం ఛాంబర్స్ ఆఫ్ కామర్స్' ఆధ్వర్యంలో టీఎఫ్‌సీసీ నంది అవార్డుల సౌత్ ఇండియా 2023 వేడుకలు దుబాయ్‌లో జరుగుతున్నట్లు సభ్యులు తెలిపారు. 13 మంది జ్యూరీ సభ్యుల సమక్షంలో ఆగస్టు 12 న దుబాయ్‌లోని వరల్డ్ ట్రేడ్ సెంటర్‌లో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ విషయాన్ని టిఎఫ్‌సీసీ ఛైర్మెన్ ప్రతాని రామకృష్ణ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...2021– 22లో విడుదలైన చిత్రాల వాళ్ళు అవార్డుల పరిశీలనకు టీఎఫ్‌సీసీ వెబ్ సైట్‌లో అప్లయ్ చేసుకోవాలన్నారు. దీనికి జూన్ 15 వరకూ గడువు ఉందని, ప్రముఖులతో ఏర్పాటు అయిన కమిటీ మెంబర్స్ చిత్రాలను చూసి అర్హులు అనుకున్న వారికి అవార్డ్స్ ప్రకటిస్తామన్నారు. దుబాయ్ ప్రిన్స్ చేతుల మీదుగా నంది అవార్డులు ఇవ్వనున్నామ న్నారు. ఈ నంది అవార్డ్స్ వేడుకకు ప్రముకులు వస్తున్నట్లు తెలిపారు. రెగ్యులర్ సినిమా విభాగా లకు అవార్డులను అందించడంతో పాటు ఎన్టీఆర్, ఎయన్నార్, కృష్ణ, కృష్ణంరాజు, అల్లు రామ లింగయ్య, దాసరి నారాయణరావు, కాంతారావు స్మారక అవార్డులను ఈ వేదికపై ప్రదానం చేయబోతున్నారు. అలానే టీవీ యాంకర్లు, మేల్ అండ్ ఫిమేల్ న్యూస్ అండ్ ఎంటర్టైన్మెంట్ ప్రెజెంటర్స్ కు, ఫిల్మ్ జర్నలిస్టులకు కూడా అవార్డులు అందచేయబోతున్నట్టు కమిటీ సభ్యులు తెలిపారు

'రాపో' టీజర్ విడుదల

రామ్ పోతినేని, బోయపాటి శ్రీను కాంబినేషనల్లో మొదటిసారిగా వస్తున్న యాక్షన్ డ్రామా 'రాపో'. సోమవారం రామ్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ ఫస్ట్ థండర్ పేరిట ఓ వీడియోను విడుదల చేశారు. రామ్ పోతినేని చెప్పిన మాస్ డైలాగ్‌తో ఈ వీడియో మొదలైంది. రామ్ రగ్డ్ లుక్‌లో కనిపించారు. శ్రీలీల, సాయి మంజ్రేకర్ కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాస చిట్టూరి నిర్మిస్తున్నారు. థమన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా అక్టోబర్ 20, 2023న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదలకి సిద్ధం అవుతోంది.

జ్యోతిక బిజీ బిజీ..

జ్యోతిక సెకండ్ ఇన్నింగ్స్‌లో చాలా బిజీగా మారిపోయారు. తమిళం, మలయాళంతో పాటు హిందీ సినిమాలు కూడా వరుసగా చేస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం జ్యోతిక ఒక హిందీ సినిమా చేస్తున్నారు. అజయ్ దేవగన్, మాధవన్‌లతో ఆమె స్క్రీన్ స్పేస్ పంచుకుంటున్నారని తెలుస్తోంది. వికాస్ బెహల్ దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతోంది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ఈ సినిమా షూటింగ్ ముంబై, ముస్సోరి, లండన్‌లో ఉంటుంది అని మేకర్స్ ప్రకటించారు. ఈ సినిమాలో అజయ్ దేవగన్ నటించటంతో పాటు, నిర్మాణంలో కూడా భాగస్వామ్యమయ్యారని సమాచారం.

శుభ్‌మన్ సెంచరీ

సన్‌రైజర్స్‌పై 34 పరుగుల తేడాతో గుజరాత్ గెలుపు భువనేశ్వర్‌కు ఐదు వికెట్లు

అహ్మదాబాద్: గుజరాత్ జట్టు సన్‌రైజర్స్‌పైన గెలిచి పాయింట్ల పట్టికలో తన అగ్రస్థానాన్ని మరింత పటిష్టం చేసుకుంది. తొలుత గుజరాత్ టైటాన్స్ ఓపెనర్ శుభ్‌మన్ గిల్ సెంచరీకి తోడు సాయి సుదర్శన్(47) మెరవడంతో ఆ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 188పరుగుల భారీ స్కోర్‌ను నమోదు చేసింది. ఛేదనలో సన్‌రైజర్స్ జట్టు 9వికెట్ల నష్టానికి 154పరుగులే చేసింది. దీంతో డిఫెండింగ్ ఛాంపియన్ గుజరాత్ జట్టు 34పరుగుల తేడాతో పట్టికలో 18పాయింట్ల నిలిచింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్‌కు శుభారంభం దక్కలేదు. సెంచరీ హీరో శుభ్ మాన్ గిల్ (101), సాయి సుదర్శన్ (47) సన్ రైజర్స్ బౌలింగ్‌లో వీరవిహారం చేశారు. అద్భుతంగా ఆడిన గిల్ 58 బంతులు ఎదుర్కొని 13 ఫోర్లు, ఓ సిక్సర్ కొట్టాడు. 14 ఓవర్లు ముగిసేసరికి గుజరాత్ జట్టు వికెట్ నష్టానికి 147 పరుగులు చేసింది. అక్కడ్నించి సన్ రైజర్స్ బౌలర్లు రెచ్చిపోయారు. వరుసబెట్టి వికెట్లు తీస్తూ గుజరాత్ టైటాన్స్‌కు కళ్లెం వేశారు. సన్ రైజర్స్ బౌలర్ల ధాటికి గుజరాత్ చివరి 6 ఓవర్లలో 41 పరుగులు చేసి ఏకంగా 8 వికెట్లు చేజార్చుకుంది. చివరి ఓవర్లో నాలుగు వికెట్లు పతనం కాగా, అందులో మూడు భువనేశ్వర్ ఖాతాలో పడ్డాయి. మొత్తమ్మీద భువనేశ్వర్ కుమార్ ఈ ఇన్నింగ్స్‌లో 5వికెట్లు తీయడం విశేషం. గుజరాత్ ఇన్నింగ్స్‌లో కెప్టెన్ హార్దిక్ పాండ్యా (8), డేవిడ్ మిల్లర్ (7), రాహుల్ తెవాటియా (3) నిరాశపరిచారు. ఆఖరి ఓవర్లో రషీద్ ఖాన్, నూర్ అహ్మద్, మహ్మద్ షమీ డకౌట్ అయ్యారు. జాన్సెన్, ఫజల్ హక్ ఫరూఖీ, నటరాజన్ ఒక్కో వికెట్ తీశారు. ఛేదనలో సన్‌రైజర్స్ జట్టు 59పరుగులకే 7వికెట్లు కోల్పోయి పరాజయాన్ని ఖాయం చేసుకుంది. ఆ తర్వాత క్లాసెన్(64) అర్ధసెంచరీకి తోడు భువనేశ్వర్ కుమార్ (27) కలిసి 8వ వికెట్‌కు 68పరుగులు జతచేశారు. వీరిద్దరి నిష్క్రమణతో సన్‌రైజర్స్ ఓటమి పరిపూర్ణమైంది. షమీ, మోహిత్ శర్మకు నాలుగేసి వికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ శుభ్‌మన్ గిల్‌కు లభించింది.

స్కోర్‌బోర్డు..

గుజరాత్ టైటాన్స్ ఇన్నింగ్స్: సాహా (సి)అభిషేక్ శర్మ (బి)భువనేశ్వర్ 0, శుభ్‌మన్ (సి)సమద్ (బి)భువనేశ్వర్ 101, సుదర్శన్ (సి)నటరాజన్ (బి)జెన్సన్ 47, హార్దిక్ (సి)త్రిపాఠి (బి)భువనేశ్వర్ 8, మిల్లర్ (సి)మార్‌క్రమ్ (బి)నటరాజన్ 7, తెవాటియా (సి)జెన్సన్ (బి)ఫరూఖీ 3, శనక (నాటౌట్) 9, రషీద్ ఖాన్ (సి)క్లాసెన్ (బి)భువనేశ్వర్ 0, నూర్ అహ్మద్ (రనౌట్) క్లాసెన్/భువనేశ్వర్ 0, షమీ (సి)జెన్సన్ (బి)భువనేశ్వర్ 0, మోహిత్ శర్మ (నాటౌట్) 0, అదనం 13. (20 ఓవర్లలో 9వికెట్ల నష్టానికి) 188పరుగులు. **వికెట్ల పతనం:** 1/0, 2/147, 3/156, 4/169, 5/175, 6/186, 7/186, 8/186, 9/187

బౌలింగ్: భువనేశ్వర్ 4-0-30-5, జెన్సన్ 4-0-39-1, ఫరూఖీ 3-0-31-1, నటరాజన్ 4-0-34-1, మార్‌క్రమ్ 1-0-13-0, మార్కండే 3-0-27-0, అభిషేక్ శర్మ 1-0-13-0.

సన్‌రైజర్స్ హైదరాబాద్ ఇన్నింగ్స్: అన్మోల్‌ప్రీత్ సింగ్ (సి)రషీద్ (బి)షమీ 5, అభిషేక్ శర్మ (సి)సాహా (బి)యశ్ దయాల్ 4, మార్‌క్రమ్ (సి)శనక (బి)షమీ 10, త్రిపాఠి (సి)తెవాటియా (బి)షమీ 1, క్లాసెన్ (సి)మిల్లర్ (బి)షమీ 64, సన్వీర్ సింగ్ (సి)సాయి సుదర్శన్ (బి)మోహిత్ శర్మ 7, అబ్దుల్ సమద్ (సి)శివమ్ మావి (బి)మోహిత్ శర్మ 4, జాన్సెన్ (సి)హార్దిక్ (బి)మోహిత్ శర్మ 3, భువనేశ్వర్ కుమార్ (సి)రషీద్ ఖాన్ (బి)మోహిత్ శర్మ 27, మార్కండే (నాటౌట్) 18, ఫరూఖీ (నాటౌట్) 1, (20ఓవర్లలో 9వికెట్ల నష్టానికి) 154పరుగులు. **వికెట్ల పతనం:** 1/6, 2/11, 3/12, 4/29, 5/45, 6/49, 7/59, 8/127, 9/147

బౌలింగ్:షమీ 4-0-20-4, యశ్ దయాల్ 4-0-31-1, రషీద్ ఖాన్ 4-0-28-0, మోహిత్ శర్మ 4-0-24-4, నూర్ అహ్మద్ 2.5-0-35-0, తెవాటియా 1.1-0-7-0

సుదీర్మన్ కప్ నుంచి భారత్ ఔట్..

మలేషియా చేతిలోనూ ఓటమే!

చైనా: సుదీర్మన్ కప్‌లో భారత్ పోరాటం ముగిసింది. మలేషియాతో సోమవారం జరిగిన పోటీలో భారత్ 0–5తో ఓటమిపాలైంది. గ్రూప్–సి రెండో లీగ్ తొలి మ్యాచ్ మిక్స్‌డ్ డబుల్స్‌లో ధృవ్ కపిల–అశ్విని పొన్నప్ప జోడీ 16–21, 17–21తో హో–లీ షెవోన్ చేతిలో, కిదాంబి శ్రీకాంత్ 16–21, 11–21తో లీ–జి–జియావో వరుససెట్లలో ఓడాడు. ఇక మహిళల సింగిల్స్‌లో పివి సింధు తొలి గేమ్‌ను గెలిచినా.. ఆ తర్వాతి రెండు గేమ్‌లలో 10–21, 20–22తో ఓటమిపాలైంది. ఇక పురుషుల డబుల్స్‌లో సాత్విక్–సాయిరాజ్–చిరాగ్ శెట్టి జోడీ 18–21, 19–21తో, మహిళల డబుల్స్‌లో గాయత్రీ–త్రీసా జోడీ 15–21, 13–21తో ఓటమిపాల య్యారు. దీంతో ఈ గ్రూప్‌లో భారత్ నామమాత్రపు మ్యాచ్‌లో 17న ఆస్ట్రేలియాతో తలపడనుంది. ఈ గ్రూప్ నుంచి చైనీస్ తైపీ, మలేషియా జట్లు క్వార్టర్‌ఫైనల్‌కు చేరాయి.

డబ్ల్యుటిసి ఫైనల్‌నుంచి ఐసిసి క్రొత్త రూల్స్

దుబాయ్: అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసిసి) క్రొత్త రూల్స్‌తో ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్(డబ్ల్యుటిసి) ఫైనల్ మ్యాచ్ జరగ నుంది. సాఫ్ట్ సిగ్నల్ స్క్రాప్, హై రిస్క్ పొజిషన్లలో హెల్మెట్ తప్పనిసరితోపాటు ఫ్రీ హిట్‌లో బంతి ఆఫ్ స్టంప్‌లకు తగిలితే పరుగులు తీసుకొనే వెసు లుబాటును ఐసిసి కల్పించింది. ఈ మార్పులన్నీ జూన్ 1, 2023 నుంచి అమల్లో రాను న్నాయి. ఓ ఆటగాడు అధికంగా గాయపడే అవకాశమున్న బ్యాటర్లు ఫాస్ట్ బౌలర్లను ఎదుర్కొనే క్రమం, వికెట్ కీపర్లు స్టంప్‌ల వరకు నిలబడి ఉన్నప్పుడు, ఫీల్డర్లు దగ్గరగా ఉన్నప్పుడు వికెట్ ముందు బ్యాటర్‌కు హెల్మెట్ తప్పనిసరి చేసింది. ఇక ఫ్రీ హిట్‌లో బాల్ స్టంప్‌లను తాకినప్పుడు స్కోర్ చేయబడిన ఏ పరు గులైనా ఇతర పరుగులుగా పరిగణించబడతాయి.

ఐపిఎల్‌లో నేడు..

లక్నో × ముంబయి
(వేదిక: లక్నో; రా.7.30గం॥లకు)

పాయింట్ల పట్టిక

ఫ్రాంచైజీ	మ్యా	గె	ఓ	ర	పా	నె.ర.
గుజరాత్	13	9	4	0	18	+0.83
చెన్నై	13	7	5	1	15	+0.38
ముంబయి	12	7	5	0	14	-0.11
లక్నో	12	6	5	1	13	+0.30
బెంగళూరు	12	6	6	0	12	-0.16
రాజస్తాన్	13	6	7	0	12	+0.14
కోల్‌కతా	13	6	7	0	12	-0.25
పంజాబ్	12	6	6	0	12	-0.26
హైదరాబాద్	12	4	8	0	8	-0.57
ఢిల్లీ	12	4	8	0	8	-0.68

మ్యా:మ్యాచ్‌లు; గె:గెలుపు; ఓ:ఓటమి; పా:పాయింట్లు; నె.ర: నెట్‌రన్‌రేట్

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68